RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

# ఉదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి : 12 || సంచిక : 161 || ఆదిలాబాద్ || శుక్రవారం,నవంబర్ 15, 2024 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12

## బాలల దినోత్సవం..

**విద్యార్థులకు పెన్నుల పంపిణీ**

హుజూరాబాద్, నవంబర్ 14(ఎ.ఎం.ఎస్): గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు గురువారం హుజురాబాద్ పట్టణ కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న 170 మంది బాల బాలికలకు ప్రతి విద్యార్థికి 340 పెన్నులను ట్రస్టు నిర్వాహకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. రాధిక ,ఉపాధ్యాయులు సుమతి, మొగిలి, సంపత్ కుమార్, సంపత్, రాజశ్రీ, ఝూన్సీ ప్రసన్న, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద పిచ్చి మొక్కలు, చెట్లు తొలగింపు

ఆసిఫాబాద్, నవంబర్ 14(ఎ.ఎం.ఎస్): నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద చెట్లు పెరిగి ప్రమాదకరంగా మారాయి. దీంతో వార్డు కౌన్సిలర్ పూదరి కుమార్ గురువారం చెట్ల తొలగింపునకు శ్రీకారం చుట్టారు. మున్సిపల్ సిబ్బందితో ట్రాన్స్‌ఫార్మర్ల పరిసరాల్లో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు,
చెట్లను తొలగించి శుభ్రం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వార్డులో సమస్యల పరిష్కారానికి ఎప్పటికపుడు కృషి చేస్తున్నట్లు తెలిపారు.



జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన బ్రిటిష్ హైకమిషనర్



తన నివాసంలో నెహ్రూ చిత్రపటానికి నివాళులు అర్పించిన సిఎం రేవంత్ రెడ్డి తన నివాసంలో నెహ్రూ చిత్రపటానికి నివాళులు అర్పించిన సిఎం రేవంత్ రెడ్డిహైదరాబాద్ నవంబర్ 14 : భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో నెహ్రూ చిత్రపటానికి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నెహ్రూ చిత్రపటానికి నివాళులు అర్పించిన మధు యాష్కీ గౌడ్, రోహిన్ రెడ్డి.

# గాంధీ భవన్ లో

- నెహ్రూ జయంతి వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- సంక్షేమ పథకాలు పెంచేందుకే సమగ్ర కుటుంబ సర్వే
- ప్రభుత్వాన్ని కూల్చడం పైనే బీఆర్ఎస్ దృష్టి
- ప్రజలకు మంచి చేయడమే ప్రభుత్వ వైఫల్యమా?

హైదరాబాద్ : తొలి ప్రధాని నెహ్రూ నిర్ణయాలతోనే భారతదేశ ప్రపంచ స్థాయిలో నిలిచిందని



డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఆయన గాంధీభవన్లో చాచా నెహ్రూ జయంతి వేడుకల్లో పాల్గొన్న సందర్భంగా మీడియాతో మాట్లాడారు.
నెహ్రూ గురించి తెలియని కుహనా మేధావులు కొందరు అక్కడక్కడ తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. భారతదేశ చరిత్ర, స్వాతంత్ర సంగ్రామం గురించి తెలుసుకుంటే నెహ్రూ గారి పాత్ర ఏంటో అర్థం అవుతుంది అన్నారు. ఉన్నత కుటుంబంలో పుట్టిన నెహ్రూ దశాబ్ద కాలం పైబడి ఈ దేశం కోసం జైల్లో మగ్గిన మహానుభావుడని కీర్తించారు. నెహ్రూ ఈ దేశపు తొలి ప్రధాని కావడం మన అందరి అదృష్టం అన్నారు. ఈ దేశంలో అనేక సైన్స్ అండ్ టెక్నాలజీ సెంటర్లు పెద్ద ఎత్తున నెలకొల్పడంతోనే ఈ దేశం అభివృద్ధి జరుగుతుంది అన్నారు. చంద్రమండలం, మార్స్ పైకి రకరకాల సాటిలైట్స్ పంపి సమాచార వ్యవస్థలో పోటీకి కారణం నాటి నెహ్రూ నిర్ణయాలే అని అన్నారు. విద్యా విధానం, వ్యవసాయం, పారిశ్రామిక రంగాలు ప్రభుత్వ రంగంలోనే ఉండాలన్న ఆయన నిర్ణయం, ఆలోచనల ఫలితంగానే మన దేశం నేడు బతుకుతుంది అన్నారు. సైంటిఫిక్ అవగాహన లేని మూఢవిశ్వాసాలతో బతికే మోడీ వంటి వారు మొదట ప్రధానిగా ఉంటే ఈ దేశం మూఢవిశ్వాసాలతో ఎక్కడో వెనుకబడి ఉండేది అన్నారు. నెహ్రూ వేసిన పునాదుల ఫలాలు నేడు మనమందరం అనుభవిస్తున్నాం అన్నారు. కేటీఆర్ గురించి మాట్లాడాలంటే చాలా మాట్లాడవచ్చు, ప్రభుత్వ వైఫల్యం ఏంటో కేటీఆర్ చెప్పాలి అన్నారు. నిరుద్యగులకు ఉద్యోగాలు ఇవ్వడమే ప్రభుత్వ వైఫల్యమా?ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పెట్టడం ప్రభుత్వ వైఫల్యమా?రైతు రుణమాఫీ చేయడం ప్రభుత్వ వైఫల్యమా?ప్రజలకు మంచి చేయడం ప్రభుత్వ వైఫల్యమా? అని ప్రశ్నించారు. మీరు అధికారం కొల్పొయినప్పుడల్లా అమాయక ప్రజలను రెచ్చగొడుతున్నారు,ఫార్మా క్లస్టర్స్ విస్తరించే పనిని వ్యతిరేకించడం బుద్ధి తక్కువ పని అన్నారు. మేం కక్షపూరిత రాజకీయాలకు వ్యతిరేకం అన్నారు.బీఆర్ఎస్ ప్రతిపక్షంగా తన పాత్ర పోషించిందా?ఉన్న ప్రభుత్వాన్ని కూల్చడంపైనే బీఆర్ఎస్ దృష్టి పెట్టింది అన్నారు.స్కీములు పెరగాడానికేసమగ్ర కుటుంబ సర్వే చేస్తున్నాం, కుల గణన చేస్తామని మాట ఇచ్చాం, ఇచ్చిన మాటను ఆచరించి చూపిస్తున్నాం అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కుల గణన ఎంతగానో ఉపయోగపడుతుంది,దేశానికి తెలంగాణ రోల్ మోడల్ కాబోతుంది, అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకొనే ప్రశ్నలు తయారు చేశాం, కుల గణన ఒక విప్లవాత్మక నిర్ణయం అన్నారు.

## బాలల దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి

# స్పీచ్ హైలైటింగ్ పాయింట్స్...






హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం మొదటి ఏడాది ఉత్సవాలను ఇక్కడ బాలల దినోత్సవంతో ప్రారంభించుకోవడం సంతోషం.ఎడ్యుకేషన్ రెవల్యూషన్ తీసుకొచ్చి అందరికి విద్యను అందుబాటులోకి తెచ్చిన ఘనత జవహర్ లాల్ నెహ్రూ గారిది.ఉచిత నిర్బంధ విద్య ద్వారా పేదలకు విద్యను అందించేందుకు సోనియాగాంధీ, మన్మోహన్ సింగ్ ఎంతో కృషి చేశారు.తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ లో 7శాతం పైగా విద్యా శాఖకు కేటాయించింది.20వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాం35 వేల మంది ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి చేశాం...డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ నియామకాలు చేపట్టి విద్యకు ఈ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని నిరూపించాం.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందించాలని నిర్ణయం తీసుకున్నాం.పాఠశాలల్లో అటెండర్స్, స్వీపర్స్, పారిశుద్ధ్య నిర్వణకు ప్రతీ ఏటా రూ.150 కోట్లు కేటాయించాంగతంలో వీసీలను నియమించకపోవడంతో యూనివర్సిటీలు నిర్వీర్యమయ్యే పరిస్థితి.అందుకే ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే యూనివర్సిటీలకు వీసీలను నియమించాం..త్వరలోనే యూనివర్సిటీల్లో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయబోతున్నాం.విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం దేశంలోనే మొట్టమొదటిసారి విద్యా కమిషన్ నియమించుకున్నాం.26,854 ప్రభుత్వ పాఠశాలల్లో 26 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.11వేల పై చిలుకు ఉన్న ప్రయివేట్ పాఠశాలల్లో 36 లక్షల విద్యార్థులు చదువుతున్నారు..ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్టను పునరుద్ధరించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్ళండి.. విద్యార్థుల సమస్యలు తెలుసుకోండి.వారంలో రెండు రోజులు ప్రభుత్వ పాఠశాలల ను పర్యవేక్షించాలని ఇప్పటికే కలెక్టర్స్ ను ఆదేశించాం.హస్టల్స్ లో కలుషిత ఆహారం సరఫరా చేసే వారిని కఠినంగా శిక్షిస్తాం.నాసిరకం సరుకులు సరఫరా చేస్తే ఊచలు లెక్కబెట్టాల్సిందే..ప్రభుత్వ హాస్టల్స్ లో కాస్మోటిక్, డైట్ చార్జీలు పెంచి ఘనత మన ప్రభుత్వానిది.విద్యార్థులారా.. మీరే ఈ తెలంగాణకు పునాదులు..ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే మాలాంటి వారు ఈ వేదికపై ఉన్నాం..విద్యకు ప్రాధాన్యతనిస్తేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుంది.తెలంగాణ గురుకులాల్లో సన్నబియ్యంతో మంచి ఆహారం అందించాలని సన్న వడ్లు పండించే రైతులకు రూ.500 బోనస్ అందిస్తున్నాం.మీరు దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించే ప్రజా ప్రతినిధులు, డాక్టర్స్, లాయర్స్, ఇంజనీర్స్, ఉన్నతాధికారులుగా ఎదగాలి.కుక్క పిల్ల చనిపోతే డాక్టర్ ను జైల్లో వేసిన పరిస్థితి ఆనాటి ముఖ్యమంత్రిది.మాసాయిపేట విద్యార్థులు చనిపోతే కన్నీరు కూడా కార్చలేదు ఆనాటి ముఖ్యమంత్రి..కానీ ఈ ముఖ్యమంత్రి మీతో నడిచి మీతో చేయి కలుపుతున్నాడు..ఇవాళ మీతో కలిసి బాలల దినోత్సవం నిర్వహించుకుంటున్నాడు.దీనికి కారణం ప్రభుత్వం మారింది.. రాష్ట్రంలో మార్పు వచ్చింది..తెలంగాణ సమాజం వ్యసనాల వైపు వేగంగా పరుగెత్తుతోంది.చదువుకునే విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ కు బానిసలు అవుతున్న పరిస్థితి.వ్యసనాలకు బానిసలం కామని విద్యార్థులంతా నాకు మాట ఇవ్వండి..సమాజంలో ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానాలకు చేరతామని చెప్పండి.వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకుంటున్నాం.చదువుతో పాటు క్రీడల్లో రాణించండి..మట్టిలో మణిక్యాలని వెలికితీసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థుల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ అందుబాటులోకి తీసుకురాబోతున్నాం.మీ అభ్యున్నతికి కోసం ప్రభుత్వం పని చేస్తుంది..ఈ ప్రయత్నంలో ఎన్ని అడ్డంకులు వచ్చినా... ముళ్ల కంచెను తొలగించి బంగారు బాట వేసే బాధ్యత నేను తీసుకుంటా..ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు 25ఏళ్ల వయసు నిబంధన ఉంది...21ఏళ్లకు ఎమ్మెల్యేగా పోటీ చేసే హక్కు కోసం అసెంబ్లీలో రెజల్యూషన్ మూవ్ చేయాలని శ్రీధర్ బాబు గారికి విజ్ఞప్తి చేస్తున్నా...దీనివల్ల రాజకీయాల్లో యువతరానికి అవకాశాలు పెరుగుతాయి.మీ కళ్ళల్లో కాంతిని మాకు సంపూర్ణ విశ్వాసం, సంతోషాన్ని కలిగించింది.కులగణన సర్వేపై సీఎం కీలక వ్యాఖ్యలుకులగణన సర్వే కోసం అధికారులు ఇంటింటికి వస్తున్నారు.విద్యార్థులంతా మీ తల్లిదండ్రులకు చెప్పండి... కులగణనకు సహకరించి విజయవంతం చేయండి.జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అందాలంటే కులగణన సర్వే జరగాలి..సామాజిక న్యాయం జరగాలంటే కులగణన సర్వే జరగాలి.కొంతమంది కుట్ర పూరితంగా కులగణన సర్వేపై అబద్ధపు ప్రచారం చేస్తున్నారు....ఈ కుట్రలను తిప్పికొట్టాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉంది.ఇది ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని తొలగొంచడానికి కాదు...కులగణన సర్వే మెగా హెల్త్ చెకప్ లాంటిది..కులగన సర్వేకు అడ్డు వస్తే వారిని ద్రోహులుగా భావించండి..

## పోర్టు ఆధారిత పరిశ్రమలతో అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్

### - ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

అమరావతి నవంబర్ 14 : పోర్టు ఆధారిత పరిశ్రమలు తీసుకువచ్చి ఏపీని అభివృద్ధి పథంలో నిలుపుతామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. గడచిన ఐదేళ్లలో 227 ఎంఓయూలు జరిగినా పైసా పెట్టుబడి రాష్ట్రానికి రాలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పన్నులు, కరెంటు ఛార్జీలు పెంచటం వల్ల పరిశ్రమలు, ఎవరూ మనుగడ సాధించలేని పరిస్థితి ఉందని



సీఎం చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు.పరిశ్రమలకు ప్రోత్సాహకాలు ఇవ్వకుండా అప్పులు పెట్టారని విమర్శలు చేశారు. 1995 కంటే ముందు లైసెన్స్ రాజ్ కారణంగా పెట్టుబడులు రాలేదని గుర్తుచేశారు. ఆ తర్వాత ఆర్థిక సంస్కరణల కారణంగా ఏపీలోనూ ఐటీని ప్రోత్సహించగలిగామని ఉద్ఘాటించారు. ప్రతీ నలుగురు ఐటీ నిపుణుల్లో ఒకరు తెలుగువారే ఉన్నారంటే అప్పటి విధానపరమైన నిర్ణయమేనని సీఎం చంద్రబాబు తెలిపారు.

**యువతకు 20 లక్షల ఉద్యోగాలు..**

“2047కి భారత్ నెంబర్‌వన్ దేశంగా తయారైతే ఏపీ కూడా దేశంలోనే నెంబర్ వన్‌గా ఉండాలనేలా ఈ పాలసీలు తీసుకొచ్చాం. యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే మా ప్రాధాన్యత. ఈజ్ ఆఫ్ డూయింగ్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా విధానం మార్చుకున్నాం. ఉత్పత్తి వ్యయం తగ్గించటం, బ్రాండ్ ఇలా అన్ని అంశాల్లోనూ దృష్టి పెట్టాం. ప్రతీ కుటుంబంలోనూ ఒక పారిశ్రామిక వేత్త అనే నినాదాన్ని సాధ్యం చేసి చూపుతాం. పెట్టుబడి ప్రాజెక్టులు అనుకున్న సమయానికే మొదలయ్యేలా ఓ ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేస్తాం. రియల్ టైమ్‌లోనే అనుమతుల జారీ, సెల్ఫ్ సర్టిఫికేషన్ అంశాన్ని కూడా తీసుకురావాలని భావిస్తున్నాం. సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమలను కూడా పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలన్నది మా లక్ష్యం” అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

**ఏపీ గ్లోబల్ డెస్టినేషన్‌గా..**

“ఉత్పత్తిలో ఏపీని గ్లోబల్ డెస్టినేషన్‌గా మార్చాలన్నది మా ప్రభుత్వ విధానం. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీ అన్ని రాష్ట్రాల విధానాలను అధ్యయనం చేసి రూపొందించాం. ఏ విధానమైనా 2024-29 వరకూ అమల్లో ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. మొత్తంగా 30 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రావాలన్నది మా లక్ష్యం. 20 లక్షల మంది ఉపాధి పొందేలా ఈ విధానాలు రూపొందించాం. రూ. 83 వేల కోట్ల మేర విదేశీ పెట్టుబడులు రావాలన్నది మా ప్రభుత్వ ఉద్దేశం. అలాగే 175 నియోజకవర్గాల్లో ప్రతీ చోటా పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ప్రణాళిక చేశాం. గతంలో ప్రతీ రెవెన్యూ డివిజన్ లోనూ ఓ ఇంజనీరింగ్ కళాశాలను పెట్టి ఇంజనీర్లను తయారు చేశాం. ఏ విధానమైనా యువతకు ఉపాధి కల్పించటమే ప్రధాన ఉద్దేశం.ఎంతవేగంగా అనుమతులు ఇస్తామన్నదే ప్రాతిపదికన ఈ పాలసీలు రూపొందాయి” అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## సీఐఎస్ఎఫ్ లో తొలి మహిళా బెటాలియన్

హైదరాబాద్ : మహిళలకు సాధికారితను కల్పించడంతోపాటు దేశ భద్రతలో వారి పాత్రను పెంచాలన్న ధ్యేయంతో హోం మంత్రిత్వ శాఖ (ఎమ్ హెచ్ఏ) ఒక ముఖ్య నిర్ణయాన్ని తీసుకుంది. కేంద్రీయ పారిశ్రామిక భద్రత దళం (సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్- 'సీఐఎస్ఎఫ్')లో అందరూ మహిళలే ఉండే ఒక బెటాలియన్ ను ఏర్పాటు చేయడానికి హోం శాఖ ఆమోదం తెలిపింది.కేంద్రీయ సాయుధ పోలీసు దళంలో చేరి దేశానికి సేవ చేయాలని కోరుకొనే మహిళలకు సీఐఎస్ఎఫ్ ఒక అభిమానపాత్రమైన ఎంపికగా ఉంటూ వచ్చింది. ప్రస్తుతం సీఐఎస్ఎఫ్ లో మహిళల పాత్ర 7 శాతానికి పైనే ఉంది. ఇప్పుడు మహిళా బెటాలియన్ ను కూడా ఏర్పాటు చేయాలన్న నిర్ణయం సీఐఎస్ఎఫ్ లో చేరి మాతృదేశానికి సేవ చేయాలని ఉవ్విళ్లూరుతున్న మన దేశ యువతులు మరింత మందికి ప్రోత్సాహాన్ని అందించనుంది. ఈ నిర్ణయం సీఐఎస్ఎఫ్ లో మహిళలకో కొత్త గుర్తింపును ఇవ్వనుంది.కొత్త బెటాలియన్ కు సత్వరం నియామకాలు జరపడం, ఆ సేనాదళానికి అవసరమైన శిక్షణను ఇవ్వడం, బెటాలియన్ కు ప్రధాన కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి అనువైన చోటును ఎంపిక చేయడం వంటి సన్నాహాలను సీఐఎస్ఎఫ్ ప్రధాన కేంద్రం ఇప్పటికే మొదలుపెట్టింది. కమెండోలుగా ఉంటూ వీఐపీల భద్రతకు సంబంధించిన విధుల నిర్వహణకు, అంతేకాకుండా విమానాశ్రయాలలోనూ, ఢిల్లీ మెట్రో రైల్ కు సంబంధించి.. ఇలా బహుముఖ భూమికలను నిర్వర్తించడానికి సమర్థత కలిగిన ఒక విశిష్ట బెటాలియన్ ను ఏర్పాటు చేయడానికంటూ ప్రత్యేకంగా ఓ శిక్షణ ప్రణాళికను రూపొందిస్తున్నారు.
సీఐఎస్ఎఫ్ 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేంద్ర హోం మంత్రి శ్రీ అమిత్ షా ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా సీఐఎస్ఎఫ్ లో అందరూ మహిళలే సభ్యులుగా ఉండే సేనాదళాలను ఏర్పాటు చేసే ప్రతిపాదనకు కార్యరూపాన్ని ఇవ్వడం మొదలుపెట్టారు.



## ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా రఘురామకృష్ణరాజు ఏకగ్రీవం

అమరావతి నవంబర్ 14 : ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా రఘురామకృష్ణరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత నాలుగురోజులుగా జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కూటమి ప్రభుత్వం డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్, విప్‌ల పేర్లను ప్రకటించింది.ఈ సందర్భంగా నిన్న డిప్యూటీ స్పీకర్ పదవికి రఘురామకృష్ణరాజు నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ పేరును మంత్రి నారా లోకేష్ , డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ , విప్ విష్ణుకుమార్‌రాజు ప్రతిపాదించారు.ఒకే ఒక నామినేషన్ రావడంతో డిప్యూటీ స్పీకర్‌గా రఘురామకృష్ణరాజు ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు స్పీకర్ అయ్యన్నపాత్రుడు గురువారం శాసనసభలో ప్రకటించారు.
ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉండి నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు.గత వైసీపీ హయాంలో నరసాపురం లోక్‌సభ స్థానం నుంచి వైసీపీ పోటీగా గెలిచారు. అప్పటి సీఎం జగన్ విధానాలు నచ్చక పార్టీలోనే ఉంటూ పార్టీకి, పార్టీ అధ్యక్షుడికి వ్యతిరేకంగా దాదాపు మూడు సంవత్సరాల పాటు బాహటంగా విమర్శలు చేశారు. దీంతో ఆగ్రహించిన వైసీపీ సర్కార్ రఘురామకృష్ణరాజుపై రాజద్రోహం కేసుపెట్టింది.

# సంపాదకీయం

## ట్రంప్ గెలుపుపై ఇంత ఆక్రోశమా?

అమెరికా అధ్యక్ష పీఠంపై కూర్చునే వ్యక్తి ఆలోచనలతో ప్రపంచ రాజకీయ దిశ మారుతుందని చాలామంది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. అందుకు కారణాలు లేకపోలేదు. ఈ పరిస్థితుల్లో అమెరికా రాజకీయాలను శాసించే అధ్యక్షుడు సమర్ధుడు, స్థిర చిత్తుడు దృఢ చిత్తుడు కావలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ అవసరాన్ని అమెరికాలోని దేశభక్తి కలిగిన ఓటర్లు గుర్తించారు. అందుకే ట్రంప్‌ను భారీ మెజార్టీతో గెలిపించారు. అయితే, మీడియా హౌస్‌లు, పేపర్లు, ఛానళ్లు ఇంటర్నెట్ సైట్లు మొత్తంగా ప్రజా తీర్పు డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్‌కు అనుకూలంగా ఉందని ఊదరగొట్టాయి. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే వాటి నిజస్వరూపం బట్టబయలైంది. కమలా హారిస్ భారతీయ సంతతికి చెందిన మహిళ అని, ఈ ఎన్నికలలో ట్రంప్ గెలిస్తే-భారతీయ వలసదారులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటారని, హెచ్‌వన్‌బి వీసాల జారీలో నిబంధనలు కఠిన తరమవుతాయని డెమొక్రటిక్ పార్టీ చేతుల్లోని లెఫ్ట్ మీడియా చేసిన ప్రచారాన్ని భారతీ య అమెరికన్ ఓటర్లు విశ్వసించలేదని ఈ ఎన్ని కల ఫలితాలు తెలియజేస్తున్నాయి. కమలా హారిస్ తల్లి శ్యామలా గోపాలన్ భారతీయ సంతతికి చెందినప్పటికీ, ఆమెకు గానీ, ఆమె కూతురు కమలా హారిస్‌కు గానీ భారతీయ సంస్కృతీ, సాంప్రదాయాల పట్ల, భారతీయ జీవన విలువల పట్ల సదాభిప్రాయం లేదనే విషయం తెలిసిందే. భారతీయ అమెరికన్లకు కశ్మీర్‌కి ప్రత్యేక ప్రతిపత్తిని ఇచ్చే 370 ఆర్టికల్ రద్దు విషయంలో మోడీ ప్రభుత్వంపై భారతదేశ భద్రతకు వ్యతిరేకంగా జో బైడెన్, కమల హారిస్ ద్వారా నడపబడే డెమొక్రటిక్ పార్టీ ప్రభుత్వం నోరు పారేసుకోవడం, బంగ్లాదేశ్ లోని హిందువులపై జరిగిన మారణకాండను డెమొక్రటిక్ పార్టీ అధ్యక్ష ఎన్నికల అభ్యర్థిగా కమలా హారిస్ ఖండించకపోవడం, అదే సమ యంలో భారతీయులు తనకు అత్యంత ఆప్తులని, బాంగ్లాదేశ్‌లో హిందువులపైన జరిపిన దాడులను తాను ఖండిస్తున్నట్లు ట్రంప్ చెప్పిన మాటలను భారతీయ అమెరికన్ ఓటర్లు బాగా నమ్మారు. ఇక ట్రంప్ గెలుపును జీర్ణించుకోలేని భారతదేశంలోని లెఫ్ట్ మీడియా, మోడీ వ్యతిరేక మీడియా, విదేశీ ఎన్జీవోల ఆర్థిక సహకారం అందుతున్న సంస్థలు తప్పుడు వ్యాఖ్యలతో వ్యాసాలు రాయడంలో తలమునకలై ఉన్నాయి. అమెరికా ఓటర్ల నిర్ణయం అమాయకమని, అనాగరికమని, అమెరికా దేశ ప్రజాస్వామ్యం గజిబిజిగా ఉందని వాపోవడంలో దాగి ఉన్న మర్మం ఏమిటి అని దేశ హితాన్ని కోరే భారతీయ మేధావులు ప్రశ్నిస్తున్నారు. సహజంగా ఏ దేశ ఓటర్లైనా ఆ దేశ భద్రతను, ఆర్థిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని, తగిన పార్టీని, తగిన అభ్యర్థిని ఎన్నికల్లో ఎన్నుకుంటారు. అమెరికన్ ఓటర్ల నిర్ణయం ఆ దేశ భద్రతకు అనుకూలంగా ఉంది. ఈ విషయంలో భారతదేశంలోని మీడియా ప్రతినిధులు ఆక్రోశం, ఆందోళన ఎందుకు వ్యక్తం చేస్తున్నట్లు? భారతదేశంలో మే నెలలో లోక్‌సభకు జరిగిన ఎన్నికలను, నవంబర్ 5వ తేదీన జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికలను పోలు స్తూ, ఇండియాలో మోడీని గెలిపించిన ఓటర్లూ, అమెరికాలో ట్రంప్‌ను గెలిపించిన ఓటర్లూ ఒకే కోవకు చెందిన అనాగరికులని దుర్వ్యాఖ్యలు చేయడంలో బిజీగా ఉన్న వారి మానసిక స్థితి ఏ స్థాయిలో ఉందో స్పష్టమవుతోంది.

అమెరికన్ ఓటర్ల నిర్ణయాన్ని అట్లా ఉంచితే, మూడవసారి మోడీ ప్రభుత్వాన్ని అధికారంలో కూర్చోబెట్టడంలో ఈ దేశ హితాన్ని కోరే ఓటర్లు ఎంతో నిబద్ధతను, నిజాయితీని, హేతు బద్ధతన ప్రదర్శించారు. మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వస్తే, రాజ్యాంగాన్ని రద్దు చేస్తుం దని, ఎస్సీ, ఎస్టీలకు ఇవ్వబడుతున్న రిజర్వేషన్లు ఎత్తివేస్తుందని, నిమ్నవర్గాలపై దాడులు పెరుగుతాయని ఇలా అనేక తప్పుడు ప్రచారాలు కాంగ్రెస్ పార్టీ నాయకులూ, దాని మిత్రపక్షాల నాయకులు చేసినప్పటికీ కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ఇండియా కూటమికి అధికారం అందని ద్రాక్ష పండులా మిగిలిపోయింది. పైగా ఇండియా కూటమి అనేక ఉచిత పథకాల హామీలను ఓటర్ల ముందు ఉంచింది. పైగా కుల విభజన చేసి, కులాల వారిగా రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఊదరగొట్టింది. అయినప్పటికీ ఆ కూటమిని భారతీయ ఓటర్లు తృణీకరించారు. వాస్తవంగా హిందుత్వమే జాతీయ విధానంగా ఎన్నికల బరిలోకి దిగిన బీజేపీకి వ్యతిరేకంగా ముస్లింలు, క్రైస్తవులు, కుల పిచ్చి ముదిరిన హిందువులు సంఘటితమవుతారు. ఈ ఎన్నికల్లో అదే జరిగింది. కాబట్టి ఇండియా కూటమికి 230 సీట్లు వచ్చాయి. కుల పరంగా విడిపోయిన హిం దూ సమాజం ఓటర్లను నమ్ముకుని, మూడవసారి బీజేపీకి 240 సీట్లు సాధించి, మిత్రపక్షాల సహా యంతో అధికారంలోకి రావడం ఆషామాషీ విషయం కాదు. ఆ పార్టీకి పోలైన ఓట్ల శాతాన్ని పరిశీలిస్తే, 2019కీ 2024కు 0.6 శాతం ఓట్లు మాత్రమే వ్యత్యాసం ఉంది. ఈ వ్యత్యాసంతోనే 63 లోక్‌సభ సీట్లను కోల్పోయింది. ఒకప్పుడు దేశాన్ని తిరుగులేని అధికారంతో పాలించిన కాంగ్రెస్ పార్టీ ఉత్తరాది రాష్ట్రాల్లో, ఆంధ్ర, ఒరిస్సా రాష్ట్రాలలో తుడిచిపెట్టుకుపోయిందనే విష యాన్ని మోడీ వ్యతిరేక మీడియా దాచిపెట్టడం మీడియా పక్షపాతానికి ప్రబల నిదర్శనం. ఇక చివరగా శత్రువు మిత్రుడు శత్రువు అనే చాణుక్య నీతిని మనదేశంలోని మోడీ వ్యతిరేకులు బాగా వంట పట్టించుకుని, ట్రంప్ గెలుపుపై అవాకులు చవాకులు పేలడం, అమెరికా ఓటర్ల నిర్ణయాన్ని తప్పు పట్టడం సంస్కార హీనతగా, బుద్ధిహీనతగా పరిగణించబడుతుంది.

# సంపదలోనూ... బీసీలది వెనకబాటేనా!

భారతదేశంలో వెనుకబడిన కులాలు పేదరికంలో ఉన్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో పేదరికం చాలా తీవ్రంగా ఉంది. అనాదిగా వెనుకబడిన కులాలకు చెందిన ప్రజలకు స్థిరమైన జీవనాధారాలు లేకపోవడం, భూస్వామ్య వ్యవస్థ, వ్యవసాయ కార్మికులుగా పనిచేయడం, చిన్న చిన్న పనులు చేసుకుని రోజువారీ జీవితాలు గడపడం వంటివి మాత్రమే ఉపాధిగా ఉంటూ వస్తోంది. మొదటి నుంచి కూడా ఆర్థికంగా సామాజికంగా విద్యాపరంగా రాజకీయ పరంగా ఎదిగిన ఉన్నత వర్గాల వ్యక్తులకూ, అణగారిన వర్గాలకూ మధ్య ఉన్న ఆర్థిక అసమానతలను రూపమాపడమే లక్ష్యంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నాయకత్వంలో రాజ్యాంగ రూపకల్పన చేయటం జరిగింది. కానీ రాజ్యాంగ రూపకల్పనతో సామాజిక అసమానతలు కొద్దిగా తగ్గినా.. ఆర్థిక ఆసమానత్వం మాత్రం అలానే ఉంది. మొత్తం సంపదలో కులాలవారీగా పరిశీలిస్తే.. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 88.4 శాతం సంపద ఉన్నత కులాల దగ్గర ఉన్నట్టు కొన్ని సామాజిక ఆర్థిక సంస్థలు చేస్తున్న ప్రాథమిక నివేదికలు తెలుపుతున్నాయి. బీసీల దగ్గర కేవలం 9శాతం సంపద మాత్రమే ఉండటం బాధాకరం. ఇప్పటికే అన్ని రంగాల్లో వెనుకబడుతున్న బీసీలు సంపద విష యంలో కూడా మరింత వెనుకబడి ఉన్నారు. అందుకే తమకు సరియైన న్యాయం జరగాలం టే జనాభా ప్రాతిపదికన అన్ని రంగాలలో బీసీ రిజర్వేషన్లు పెంచాలని, రాజ్యాధికార దిశగా అడుగులు వేయడానికి సన్నద్ధం అవుతున్నారు. మన దేశం ఆకలి, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ఆరోగ్య వైపరీత్యాలు వంటి బహుళ సంక్షోభాలతో బాధపడుతుండగా, దేశంలోని బిలియనీర్లు మాత్రం ఆర్థికంగా సామాజికంగా బాగా అభివృద్ధి చెందుతున్నారు. భారతీయుల అసమానతలపై 2023 ఆక్స్‌ఫామ్ నివేదికను పరిశీలిస్తే ఎవరికైనా ఆశ్చర్యం కలిగించక మానదు. భారతదేశ జాతీయ సంపదలో 1 శాతం మంది జనాభా వద్దనే 42.5 శాతం సంపద కలిగి ఉండటం ఆశ్చర్యకరం. ప్రపంచంలోనే అత్యధికంగా 228.9 మిలియన్ల పేదలు మన దేశంలోనే ఉండటం కూడా అవమానకరం. దేశంలో కరోనా మొదలైనప్పటి నుంచి భారతదేశంలోని బిలియనీర్ల సంపద రోజుకు 121 శాతం లేదా రూ. 3,608 కోట్లు పెరుగుతూనే ఉంది. దేశంలోని 100 మంది అతి సంపన్నుల మొత్తం సంపద రూ.54.12 లక్షల కోట్లకు చేరుకుంది, అంటే ఇది మొత్తం ఒక ఏడాదిన్నర కేంద్ర బడ్జెట్‌కు సమానమన్నమట. ఎన్నో ఏళ్లుగా ఆర్థికంగా బలంగా ఉన్న ఉన్నత వర్గాల సంపద అటూ దేశంలోను, ఇటూ రాష్ట్రంలోనూ అనూహ్యంగా రోజురోజుకు పెరుగుతూనే ఉంది. రాష్ట్రంలో దాదాపుగా 10 శాతం ఉన్న ఓసీల వద్ద సుమారు 89 శాతం సంపద ఉండటం విశేషం. రాష్ట్రంలో 60 శాతం పైగా జనాభా గల బీసీల వద్ద కేవలం 9 శాతం మాత్రమే ఉండటం ఆశ్చర్యకరం. 2013లో 17.8 శాతం సంపదను కలిగి ఉన్న బీసీలు 2022 సంవత్సరం వచ్చే నాటికి 9 శాతం సంపదను మాత్రమే కలిగి ఉండటం ఆలోచించదగ్గ విషయం. ఇందుకు ప్రధాన కారణం బీసీలు కేవలం శ్రామిక వర్గాలుగానే జీవనం కొనసాగించడం, ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వాలు ఏ మాత్రం సహకరించకపోవడం సరికదా ఉచితాల మాయలో భ్రమలో బీసీలను ఓటు బ్యాంక్ యంత్రాలుగానే చూడ టం, సామాజికంగా, ఆర్థికంగా, ఉద్యోగ అవకాశాలు కనీస స్థాయిలో కల్పించలేకపోవడం. అందుకే బీసీలు ఆర్థిక సమానత్వానికి కనుచూ పు మేరలో కానరావడం లేదు. బీసీలు రాజ్యాంగ పరమైన లక్ష్యానికి అనుగుణంగా ఎలాంటి ప్రతిఫలాలను కూడా అందిపుచ్చుకోలేకపోతున్నారు. బీసీల సంపద పెరగకపోగా మరింతగా తగ్గుతూ వస్తుంది. ఈ నేపథ్యంలో రిజర్వేషన్లు, రాజ్యాధికార అంశాలపై బీసీల ఆవేదనలో అర్థం ఉందనే విషయాన్ని సబ్బండ వర్గాలు ముఖ్యంగా పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సైతం పదేపదే చెప్పడాన్ని అధికార పక్ష నేతలు అర్థం చేసుకోలేకపోవడం ఎంత మాత్రం మంచిది కాదు.తెలంగాణ సంపదలో బీసీలతో పాటు ఎస్సీ, ఎస్టీలకు కూడా జనాభాకు అనుకూలమైన ఆర్థిక భాగస్వామ్యం లేదు. గణాంకాల ప్రకారం 2013లో 1.8 శాతం సంపదను, 2020లో 4.1 సంపదను కలిగి 2022 వచ్చేసరికి మళ్లీ 2.6 శాతానికి దిగజారిపోయారు. బీసీలతో పోల్చుకుంటే వారి స్థాయిలో ఎస్సీలు బీసీలంతగా ఆర్థికంగా వెనుకబడి లేకపోయినప్పటికీ, జనాభా స్థాయి పరంగా వారికి తగిన ఆర్థిక ప్రాధాన్యత లభించడం లేదు. ఇక సంపద జాబితాలో ప్రామాణికంగా తీసుకునే స్థాయిలో ఎస్టీ కులాలు లేకపోవడం మరింత విచారకరం. సంపదలో బీసీలతోపాటు వెనుకబడిన ఎస్సీలు, ఎస్టీలు, సామాజిక, ఉద్యోగ, రాజకీయ పరంగా అవకాశాలు పొందుతున్నప్పటికీ ఆర్థికంగా మాత్రం అనుకున్న స్థాయిలో ఎందుకు ఎదగలేక పోతున్నారో ప్రభుత్వ పెద్దలు గ్రహించాలి. స్వాతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలు గడిచినప్పటికీ, బడ్జెట్ పత్రాలలో భారీ కేటాయింపుల గారడీ ఉన్నప్పటికీ, కింది స్థాయిలో ఆర్థిక సమానత్వం అలాగే ఉండిపోవడాన్ని ప్రభుత్వ పెద్దలు గ్రహించలేక పోవడం గమనార్హం. తెలంగాణ రాష్ట్ర సాధనలో వెనుకబడిన కులాల ఎంత కీలకమో అందరికీ తెలుసు. 90 శాతానికి పైగా బీసీ కులాల బిడ్డలే పోరాడి ప్రాణాలు కోల్పోయారు. కానీ పోరాడి తెచ్చు కున్న తెలంగాణలోనూ నేటికీ వాళ్ల కులాల సామాజిక ఆర్థిక పరిస్థితిలో ఏ మాత్రం మార్పులు రాలేకపోయాయి. తెలంగాణ రాక ముందు 2013లో బీసీల సంపద 17.8 శాతం వరకు ఉండేది. తెలంగాణ వచ్చిన 2014లో 20 శాతం సంపదతో బీసీల వాటా కొంత పెరిగినట్టు అనిపించినా.. ఆ తర్వాత ఆ పెరుగుదల శాతం ఎక్కువ కాలం నిలువలేదు. మళ్లీ 2022 నుంచి బీసీల సంపద ప్రతి ఏటా తగ్గడం మొదలైంది. మొత్తంగా చూస్తే దాదాపు బీసీల సంపద భాగస్వామ్యం 9 శాతం వద్దనే నిలిచిపోయింది. బీసీలు ఈ స్థాయిలో దిగజారిపోతున్నా ఓసీల సంపద మాత్రం గణనీయంగా పెరుగుతోంది. 2013లో 80.3 శాతంగా ఉండగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక 78.1కి పడిపోయి, తిరిగి 2022 ఏడాది వచ్చే సరికల్లా 88.4 శాతం భారీ సంపదను కలిగి ఉన్నారు. సుమారు పదేళ్ల కాలంలో ఓసీలు దాదాపు 10 శాతం సంపదను వృద్ధి చేసు కుంటే.. ముఖ్యంగా బీసీలు మాత్రం దాదాపుగా 8 నుంచి 9 శాతం సంపదను కోల్పోవడం బాధాకరం.

# శివకేశవులకు ప్రీతికరం కార్తీక పౌర్ణమి

కార్తీకమాసం అన్ని మాసములలో అత్యంత పవిత్రమైనదిగా భావించ బడుతున్నది. 'న కార్తీక సమో మాసః' అని అత్రి మహాముని వచనము. కార్తీక మాసంతో సమానమైన మాసం లేదని అర్థం. చంద్రుడు పౌర్ణిమ రోజున కృత్తికా నక్షత్రములో సంచరించే మాసం కార్తీక మాసం". ఇందు కార్తీక పౌర్ణమి శివరాత్రితో సమానమై నదిగా భావించ బడుతుంది. దీనిని "త్రిపుర పూర్ణిమ, రాస పూర్ణిమ, దేవ దీపావళి" అని కూడా అంటారు. ఈ దినాన్ని మనువులలో పద్నాలుగవ వాడైన భౌత్యుని పేరున భౌత్య మన్వంతరాది, ఇంద్ర సావర్ణిక మన్వంతర మని కూడా అంటారు. ఈనాడు కైలాస నాథుడు త్రిపురాసురుడిని సంహరించాడు.




శంకరుని కీర్తిని నారదుని వల్ల విన్న త్రిపురాసురుడు శివుడంటే అసూయ చెంది కైలాస పర్వతం మీదకు దండెత్తి వెళ్ళి, శంకరుడిని యుద్ధానికి రమ్మంటాడు. మూడు రోజుల తీవ్ర యుద్ధానంతరం పరమ శివుడు, త్రిపురాసురుడిని సంహరించాడు. దేవతలు అభయంకరుడైన శంకరుడిని స్తోత్రం చేశారు. వెయ్యేళ్ళ అసుర పాలన అంతరించిన శుభ సందర్భాన శివుడు తాండవం చేశా డని పురాణాధారం. ఈ దినాన దీపం వెలిగిస్తే తెలిసీ తెలియక చేసిన పాపాలన్ని హరించుకు పోతాయని విశ్వాసం. రోజంతా ఉప వాసం ఉండి, రోజుకొక వత్తి చొప్పున 365 వత్తులను కూడిన దీపాన్ని వెలిగిస్తారు. కొందరు దీపాలను నదిలో లేదా చెరువులో వదులుతారు. ఇళ్ళల్లో తులసి కోట వద్ద దీపాలను వెలిగిస్తారు. కార్తీక పౌర్ణమి నాటి శివాలయంలో దీపారాధన, ముక్కోటి దేవతల పూజ, సకల పుణ్య నదుల స్నాన ఫలం దక్కి ఇహ పరలోక సుఖ సౌఖ్యాలు, ముక్తి లభించ గలవని నమ్మకం. ఈ రోజున కేదాశ్వర వ్రతాన్ని ఆచరిస్తారు. మర్రి చెట్టు ఊడలను తోరణాలుగా, మర్రి పళ్ళను బూరెలుగా, ఆకులను విస్తర్లుగా పెట్టి, పూజలు చేయడం ప్రాచీన కాలం నుండి సంప్రదాయంగా వస్తున్నది. ఇలా చేయడం వల్ల భార్యాభర్తల మధ్య అనుబంధం పెరుగుతుందని నమ్మకం. జైనులకు, పంజాబీలకు ఇది విశిష్టదినం. గంగా మహోత్సవం కూడా ఈ రోజునే నిర్వహిస్తారు. తెలుగు వారు కార్తీక పూర్ణిమ వ్రతంలో చలిమిడి చేస్తారు. అరవవారు వేపుడు

బియ్యం, అటుకులు చేస్తారు. బలి చక్రవర్తికి ఒళ్ళంతా మంటలు పుడితే, కార్తీక పౌర్ణమి నాడు శివారాధన చేస్తే, మంటలు తగ్గినట్లు, మహిషాసురుడితో యుద్ధం చేసిన సమయాన శివలింగాన్ని బద్దలు కొట్టిన పాప నివృతికై పార్వతీదేవి కూడా శివారాధన చేసినట్లు పురాణ కథనాలు. నాలుగు మాసాలు బుద్ధుడు ఉత్తమ లోకంలో తల్లి వద్ద ఉండి తిరిగి భూలోకానికి ఈదినమే దిగి వచ్చే క్రమంలో బౌద్ధులు దీపమాలికలు వెలిగించి మత స్థాపకునికి స్వాగతోపచారాలు చేస్తారు. బర్మాలో ప్రతి చోటు దీపాలతో నిండి ఉంటుంది. "నందన సంవత్సరమున, పొందుగ కార్తీక శుద్ధ పున్నమ నాడున్, వింధ్యాద్రి సేతుబంధన, సందున నొక వీరు డేలు సరుగన వేమా" అని క్రీ.శ.1532లోదిగా పరిశోధకులు నిర్ణయించిన వేమన పద్యంలో కార్తీక పున్నమి ప్రస్తావన ఉంది. కార్తీక శుద్ధ పూర్ణిమ రోజున కృత్తికా దీపోత్సవమును ఆచ రించడం, ఉసిరి చెట్టుకు ప్రదక్షిణలు గావించి, కార్తీక దామోదరుని పూజ, దీపారాధన గావించుట అత్యంత పుణ్యప్రదం.

రామ కిష్టయ్య సంగన భట్ల...

# గురు నానక్ బోధనలు సర్వజనీనాలు



సిక్కుల తొలి పవిత్ర గురువు గురు నానక్ 555వ జయంతిని 15 నవంబర్ 2024న ప్రపంచవ్యాప్తంగా సిక్కు మతస్థులు, ఇతర అభిమానులు పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతోంది. గురు నానక్ జయంతిని "గురుపూరబ్ లేదా ప్రకాశ్ ఉత్సవ్" పేరుతో కూడా నిర్వహిస్తారు. హిందూ క్యాలెండర్ ప్రకారం ప్రతి ఏట కార్తీక పూర్ణిమ పవిత్ర గడియల్లో గురు నానక్ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. పది మంది సిక్కు గురువుల జాబితాలో తొలి వారైన గురు నానక్ ఒక ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, రచయిత, ప్రవచనకర్త, తత్వవేత్త. ఆయన సిక్కు మత స్థాపకులుగా సమానత్వం, సాంఘిక దురాచారాలను ఎండగట్టడం, దేవుడు ఒక్కడే అని బోధించడం, కులమతరహిత మానవ సమాజం, కరుణ, దయ, శాంతియుత సహజీవనం, నిస్వార్థ సేవానిరతి, ఐక్యత, మానవీయత లాంటి సద్గుణాలను ప్రభోధిస్తూ తన ఏడు దశాబ్దాల జీవితాన్ని మానవీయ విలువల బోధనలతో అంకితం చేశారు. 555వ గురు నానక్ జయంతి ఉత్సవాలు: గురు నానక్ జయంతి పుణ్యగడియల్లో భక్తకోటి పలు ఆధ్యాత్మిక, సామాజిక చైతన్య సేవా కార్యక్రమాలను భారీ స్థాయిలో నిర్వహిస్తారు. జయంతి వేడుకల్లో భాగంగా 48 గంటల పాటు నిర్విరామంగా గురు గ్రంథ్ సాహెబ్ మత గ్రంథ 'అఖండ పఠనం', నగర కీర్తన, భక్తి గీతాలాపనలు, సామూహిక భోజనాలు, గురుద్వారలో ప్రార్థనలు, సామాజిక సేవా కార్యక్రమాలు లాంటి పలు వేడుకలను పరమ భక్తితో నిర్వహిస్తారు. గురు నానక్ దేవ్ జీ బోధనలు: గురు నానక్ అమూల్య బోధనల్లో భగవంతుడు ఒక్కడే (ఏక్ ఓంకార్) అంటూనే నీతి నిజాయితీ, నైతికత, దాన గుణం, భగన్నామస్మరణం, మానవాళి ఐక్యత లాంటి అన్ని కాలాలకు ఆమోదయోగ్యమైన అమూల్య ప్రవచన బోధనలు చేశారు. మనకు ఉన్న దానిని ఇతరులతో పంచుకోవడం, నైతిక విలువలకు కట్టుబడి సంపాదించడం, అందరి క్షేమాన్ని కోరడం, సత్యాన్నే నిర్భయంగా మాట్లాడడం, మూఢ నమ్మకాలను వదిలి భక్తి నిండిన మనసులతో ప్రార్థనలు చేయడం, ప్రేమ, దయ, కరుణ, వినమ్రతను పాటించడం మన కనీస కర్తవ్యం అంటూ బోధనలు చేశారు.

గురు నానక్ జీవిత చరిత్రలో ముఖ్యాంశాలు: నేటి పాకిస్తాన్‌లోని లాహౌర్ సమీప "రాయ్ భోయ్ ది తల్వండీ" అనే గ్రామంలో 15 ఏప్రిల్ 1469న జన్మించిన గురు నానక్ జన్మించారు. 1487లో మాతా సులక్ష్నిని వివాహమాడి ఇద్దరు పిల్లలకు జన్మనిచ్చారు. చిన్నతనం నుంచే ఆధ్యాత్మిక అంశాల పట్ల ఆసక్తి చూపుతూ సామాజిక అసమానతలు, కులమత విభేధాలను వ్యతిరేకించారు. తన 16వ ఏట పలు మత గ్రంధాలను అవపోసన పట్టి సంస్కృతం, పార్సీ, హిందీ భాషల్లో ప్రావీణ్యం పొందారు. తన 30వ ఏటనే ఆధ్యాత్మిక మేల్కొలుపును పొంది సమానత్వం, కరుణ, భక్తి భావనలను నాటి ప్రజానీకానికి బోధించారు. తన 70వ ఏట 22 సెప్టెంబర్ 1539 రోజున కన్ను మూసిన గురు నానక్ పార్థివ దేహం కనిపంచలేదని మత గ్రంధాలు పేర్కొంటున్నాయి.

నేటి డిజిటల్ యుగంలో కూడా గురు నానక్ బోధనలు పౌర సమాజాన్ని ప్రభావితం చేయడం, ఆయున చూపిన దారిలో మానవీయ విలువకు కట్టుబడి మన జీవితాలను సుసంపన్నం చేసుకోవడం, ఆధ్యాత్మిక చింతనతో జీవితాన్ని పరిపూర్ణంగా జీవించడం, ప్రపంచ శాంతికి ప్రతి ఒక్కరం దోహదపడుతూ గురు నానక్ దేవ్ జన్మదినం రోజున మరోసారి ప్రతినబూనుదాం, వారి ప్రవచనాలను తూచాతప్పకుండా పాటిద్దాం.

# గోరా జీవిత సర్వస్వం హేతువాదానికే అంకితం

హేతువాదం అనే తాత్విక విధానాన్ని విశ్వసించి అనుసరించే వారిని హేతువాదులు అంటారు. హేతువు అంటే కారణం అని అర్థం. ఏదైనా ఒక విషయాన్ని గుడ్డిగా విశ్వసించకుండా దానికి కారణాలను అన్వేషించడం లేదా ఆరా తీయడాన్ని హేతువాదం అంటారు. జ్ఞానానికి లేదా ఋజువుకు "హేతువు" లేదా "కారణం" అనేది మాత్రమే నమ్మదగిన ఆధారం అని భావించే తాత్విక ధోరణిని హేతువాదం అంటారు. హేతువాదానికి శాస్త్రీయ దృక్పథం పునాది. మానవుడే కొలమానం, మనిషి అన్నిటికీ మూలం అనే మూల సూత్రాలతో హేతువాదం ఆవిర్భవించింది. గోరా'గా ప్రసిద్ధులైన గోపరాజు రామచంద్రరావు నాస్తికుడిగా, హేతువాదిగా, గాంధేయవాదిగా తెలుగు వారందరికీ సుపరిచితులు. ఆయన దృష్టిలో ఆస్తికత, హేతు వాదం రెండు భిన్న ధ్రువాలు. నేటి సమాజంలో అగ్ర, నిమ్న జాతులనే వర్ణ బేధాలు, అంధ విశ్వాసాలు పెరగటానికి ఆస్తికతే కారణం అని ఆయన గట్టి నమ్మకం. మానవులందరూ ఒకటే అన్న భావం పెరగాలంటే , అది ఒక్క నాస్తికవాదం వల్లనే సాధ్యమని విశ్వసించి, నాస్తికభావాల ప్రచారం కోసం తన జీవితమంతా వెచ్చించారు గోరా. పెళ్ళికి ముందే సెక్స్ పై అవగాహనలు, కుటుంబ నియంత్రణ, వీటితో పాటు అప్పటి తెలుగు సమాజంలో ఎన్నో విప్లవా త్మక మార్పులను తెచ్చిపెట్టిన ఘనత గోరాదే. గోరా ప్రస్తుత ఒరిస్సా రాష్ట్రంలో ఉన్న ఛత్రపూర్ అనే కుగ్రామంలో, 1902, నవంబరు 15 న ఉన్నత కుల హిందూ కుటుంబంలో వెంకట సుబ్బారావు, రాజ్యలక్ష్మి దంపతులకు జన్మించారు. పర్లాకిమిడిలో ప్రాథమిక విద్యాభాసం పూర్తిచేసిన తర్వాత 1913లో పిఠాపురం రాజా కళాశాల ఉన్నత పాఠశాలలో చదివారు. 1920లో పిఠాపురం రాజా అనుబంధ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తిచేసిన గోరా, అప్పుడే ప్రారంభమౌతున్న సహాయ నిరాకరణోద్యమంలో కాలూనారు. 1922లో మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో వృక్షశాస్త్రంలో బి.ఏ చేశారు. రామచంద్రరావు వృక్ష శాస్త్రంలో డిగ్రీ చదివి, మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో అదే శాస్త్రంలో మాస్టర్ డిగ్రీలో ఉత్తీర్ణుడయ్యారు. 1922 లో సరస్వతిని ఆమె 10 ఏళ్ళ ప్రాయంలోనే వివాహం చేసుకున్నారు. మధురలోని మిషన్ కళాశాలలో అధ్యాపకుడిగా చేరాడు. కోయంబత్తూరు వ్యవసాయ కళాశాలలో ప్రత్తి పరిశోధనా సహాయకుడిగా, తర్వాత కొలంబోలోని ఒక కళా శాలలో జీవశాస్త్ర అధ్యాపకునిగా, 1928లో కాకినాడ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేశారు. తాను నడిచే మార్గం తండ్రికి ఇష్టం లేకపోవడంతో 1928 లో భార్య, పిల్లలతో ఇంటిని వదిలేసి వచ్చారు. స్వతంత్ర భావాలుగల గోరా ఎక్కడా ఉద్యోగంలో నిలువలేక పోయారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా లాంటి ఉద్యమాలలో పాల్గొని బ్రిటిష్ ప్రభుత్వపు జైళ్లలో కఠిన శిక్షలు అనుభవించారు. గోరా అనేక రచనలను చేశారు. సంఘం, ఆర్థిక సమత అనే పత్రికలను నడిపారు. వర్ణవ్యవస్థ, అంటరానితనం మీద తన యుద్ధాన్ని ప్రకటించిన గోరా 1940 లోఆయన భార్యతో కలసి నాస్తిక కేంద్రాన్ని, కృష్ణా జిల్లాలోని ఒక గ్రామంలో ప్రారంభించారు. దేశ స్వాతంత్ర్యం సందర్భంగా, 1947 లో, కేంద్రాన్ని విజయవాడకు తరలించారు. 1944లో మహాత్మా గాంధీ కోరిక మేరకు అఖిల భారత కాంగ్రెస్ ఆర్గనైజర్‌గా అలహాబాద్, ఢిల్లీలలో పనిచేశారు. స్వాతంత్ర్య సమరయోధుని గానేకాక, సాంఘిక, ఆర్థిక సమానత్వ సాధనకు, మూఢ నమ్మకాల నిర్మూలనకు, ప్రజల్లో శాస్త్రీయ దృష్టిని పెంపొందించ డానికి, వయోజన విద్యా వ్యాప్తికి, కుల, మత తత్వాల నిర్మూలనకు అనితర కృషి గోరా సల్పారు. గాంధీతో నాస్తికత్వంపై చర్చలు జరిపి, అస్పృశ్యతా నిర్మూలన కోసం కృషి చేసారు. దళితుల దేవాలయ ప్రవేశాన్ని, సమష్టి భోజనాలను, వివాహాలను విస్తృతంగా ఆయన నిర్వహించారు. ఆయనకు తొమ్మిది మంది సంతానం. సంతానానికి ఆయన సందిర్భోచితంగా పేర్లు పెట్టారు. ఉప్పు సత్యాగ్రహం కాలంలో పుట్టినందున లవణం, భారతీయులు చట్టసభలలో నిలిచి గెలిచిన కాలంలో పుట్టినందున విజయం, రెండవ ప్రపంచ యుద్ధకాలంలో పుట్టినందున ఒక కుమారునికి సమరం, మరొక కుమారునికి నియంత. తొమ్మిదవ సంతానానికి నౌవ్ గా పేర్లు పెట్టారు. హిందీ భాషలో నౌవ్ అంటే తొమ్మిది అని అర్థం. కుమార్తెలు మనోరమ, మైత్రి, విద్య. గోరా 25 ఏళ్ళ వయసు వరకు ఆస్తికుడే. తరువాత నాస్తిక సిద్ధాంతాలతో జీవితాంతం కృషి సల్పిన గోరా జీవితమే ఒక ఆదర్శం. ఆయన తన భార్యకి గర్భం వచ్చిన ప్రతిసారీ గ్రహణ సమయంలో గర్భవతిగా ఉన్న ఆమెను బయటకి తీసుకొని వెళ్లి తిప్పేవారు. గ్రహణం సమయంలో గర్భిణులు బయట తిరిగినంత మాత్రాన పుట్టబోయే పిల్లలకు గ్రహణం మొర్రి రాదు, అని నిరూపించటానికి.గోరా తన సంతానం అందరికీ, వారివారి అభీష్టం మేరకు, వర్ణాంతర వివాహాలు 'నాస్తిక పద్ధతిలో' జరిపించారు.

# అట్టహాసంగా ముగిసిన జోనల్ స్థాయి క్రీడా పోటీలు



లక్షెట్టిపేట్, నవంబర్ 14:( వుదయం ప్రతినిధి ):- స్థానికతెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో నందు కాళేశ్వరం జోనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్య అతిథులుగా పెద్దపెల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ..విద్యార్థులందరికీ చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని గెలుపే లక్ష్యంగా కష్టపడి ఆడినప్పుడే గెలుపు సాధ్యమౌంతుందని అన్నారు. క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ క్రీడలు వారం రోజులపాటు పెద్ద ఎత్తున నిర్వహించిన కళాశాల సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. కళాశాలలో ఉన్న ఇబ్బందులను ఎంపీ నిధులతో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎంపీ తన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఇలాంటి క్రీడా పోటీలను నిర్వహించడం వల్ల క్రీడాకారులను ప్రోత్సహించినట్లు ఉంటుందని క్రీడల వల్ల జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మన ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చే అవకాశం ఉందన్నవిషయాన్ని ప్రతి క్రీడాకారుడు గమనించాలని సూచించారు. యువత క్రీడలలో రాణించేందుకు తాను ఎప్పుడు సహకరిస్తూనే ఉంటానని చదువుతోపాటు క్రీడలలోయువత రాణించాలన్నారు. అంతకుముందు కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ..ఏ పని చేసిన కష్టపడి చేస్తే విజయం తప్పకుండా వరిస్తుందని అన్నారు.క్రీడాకారులు గెలుపు ఓటమిలను సహజంగా తీసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి క్రీడా స్ఫూర్తితో ఆడి విజయం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రమా కల్యాణి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం

**నవంబర్ 14వ తేదీ పిల్లల దినోత్సవం సందర్భంగా బాల్యాన్ని బంధించేస్తున్నాం ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్ బాల్యాన్ని బంధించేస్తున్నామని**



హైదరాబాద్,నవంబర్14(వుదయం ప్రతినిధి): ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్ ఆవేదన వ్యక్తంచేశారు.నవంబర్ 14వ తేదీ పిల్లల దినోత్సవం సందర్భంగా డా.హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జవహర్ నగర్ స్లం ఏరియాలో పిల్లలకు పోషకాహారం, నోట్ పుస్తకాలను, అంబిక ,సి. హెచ్. సుభాషిణి,జి.కృష్ణ వేణి , శోభా రాణి,డా.హిప్నో పద్మా కమలాకర్ పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ బాల్యాన్ని బంధించడం వల్ల మానసిక సమస్యలు వస్తాయన్నారు.బాల్యం అంటే జీవితంలోనే అమూల్యమైన, ఆనందంగా గడిచే ఒక అద్భుతమైన దశన్నారు. బాల్యంలో ఉన్నప్పుడు పిల్లలు ప్రపంచాన్ని తెలుసుకోవటంలో ఆసక్తి చూపిస్తారని తెలిపారు. కొత్త విషయాలను నేర్చుకుంటారన్నారు. ఆ క్షణాల అమాయకత్వం, ఆ క్షణాల ఆటలు, ముద్దుల మాటలు అన్నీ పిల్లలకు ఒక స్వచ్ఛమైన అనుభూతిని కలిగిస్తాయని చెప్పారు.బాల్యంలో పిల్లలకు ఉన్న ఆ స్వేచ్ఛ, ఆనందం, భయపడకుండా ఉండే తత్వం పెద్దయ్యాక మరిచి పోతారు న్నారు.

ఈ దశలో వారు ఏదైనా నిర్భయంగా ప్రశ్నిస్తారన్నారు. నేర్చుకోవటానికి ఉత్సాహంతో ఉండి, కొత్త విషయాలను తెలుసుకొవాలనే ఆసక్తి ఉంటుందన్నారు. ఇది పిల్లల వ్యక్తిత్వానికి, ఆలోచనల పరిపక్వతకు పునాది వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలు ఆట పాటలతో సందడి చేశారు.


# శారదా విద్యాలయంలో ఘనంగా బాలల దినోత్సవం...

## నెహ్రూ కి ఘన నివాళులర్పించిన ప్రిన్సిపాల్.



పరకాల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణంలోని శారదా విద్యాలయంలో బాలల దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మ దినమును పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. విద్యార్థులే ఉపాధ్యాయులై తమ ప్రతిభా పాటవాలతో ఉపాధ్యాయులుగా తరగతులను నిర్వహించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొని మన సంస్కృతి సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను ప్రతి బింబించే విధముగా పలు రకాల ప్రదర్శనలతో అలరించారు. ఈ కార్యక్రమాలో భాగంగా చిన్నారులు ప్రత్యేక వస్త్రధారణతో సభాస్థలం కళకళ లాడింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మార్క సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలు, ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అభ్యసించాలని, విద్య ఒక్కటే మనల్ని సమాజంలో ఉన్నత స్థానంలో నిలబెట్టగలదని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు సుజని, నిరోష, రజీని, రజిత, నాగరాజు, అజోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 15న రామాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



నాగర్ కర్నూల్ నవంబర్ 14(వుదయం ప్రతినిధి)పట్టణంలోని రాంనగర్ కాలనీ గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈ నెల15న శుక్రవారం నాడు ఉదయం 11 గంటలకు సాముహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తున్నట్లు రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. వ్రతాలలో పాల్గొన్న భక్తుల అందరి పేరిట సంకల్పం చెప్పానున్నట్లుతెలిపారు. వేదమూర్తులైన బ్రాహ్మణులచే వేదమంత్రో చరణల మధ్య వ్రతాలు నిర్వహిస్తారని, అనంతరం పాల్గొన్న భక్తులందరికీ తీర్థ ప్రసాదాల వితరణ,రామాలయ అన్న ప్రసాద కమిటీ వారిచే భక్తులందరికీ మధ్యాహ్నం ఒంటిగంటకు అన్న ప్రసాద వసతి ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈప్రాంత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపా కటాక్షలు పొందాలని కోరారు.

# ఘనంగా కార్తీక దీపారాధన, తులసి పూజలు..







నాగర్ కర్నూల్ నవంబర్ 14(వుదయం ప్రతినిధి)పట్టణంలోని రాఘవేంద్ర కాలనీ రోడ్ నెంబర్2 లో కాలనీ మహిళలచే సంయుక్తంగా కార్తిక దీపారాధన,తులసి పూజలు ప్రతిరోజు నిర్వహిస్తున్నట్లు కాలనీ వాసులు మంగనూరు జనార్ధన్ రెడ్డి,సుజాత దంపతులు తెలిపారు. కార్తీక మాసంలో దీపారాధన తులసి పూజలు ఎంతో పుణ్య ఫలితం వస్తుందన్నారు. అనంతరం కుంకుమ,బొట్టు,ఫలంతో ఒకరికొకరు ఇచ్చి పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి సన్నిధిలో 32 రోజు అన్నదాన కార్యక్రమం



అనంతగిరి, వుదయం (నవంబర్ 14)తెలంగాణా శబరిమల గా పేరు గాంచిన అనంతగిరి శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి సన్నిధిలో 32,వ రోజుదాతలుగా అనంతగిరి వాస్తవ్యులు శ్రీ జాస్మిన్, జరీనా - మరియు లినారపరాజు రామారావు గారి జ్ఞాపకార్థం కొండపల్లి శ్రీవాత్సవ్ (అమెరికా) మరియు అనంతగిరి వాస్తవ్యులు లిజగ్గాని శ్రీనులి గారు వ్యవహారించి నారు,కార్యక్రమం లో చైర్మన్ కొండపల్లి వాసు, పందిరి వీరయ్య, యరసాని కుమార్, యరసాని రవి,ఈదుల యాదగిరి ,గాదం శ్రీను,రాందాస్, కతిమాల మధు , తదితరులు,మరియు ఈరోజు సుమారుగా220 మందికీ పైగా అయ్యప్ప లు పాల్గొన్నారు...

# సరిహద్దు ప్రాంతంలో ప్రభాత్ పెరి అనవయితీగా..



కామారెడ్డి మద్నూర్.. ,నవంబర్14(వుదయం ప్రతినిధి): మహారాష్ట్ర సరిహద్దు మద్నూర్ గ్రామంలో మహారాష్ట్ర, కర్ణాటక తెలంగాణ లో కూడా ఇంత పెద్ద ఎత్తున ఎక్కడ లేని విదంగా ఇక్కడ ప్రభాత్ పేరి ప్రతి సంవత్సరం కార్తీక మాసం కు ప్రారంభం కు ముందు ఉన్న పౌర్ణిమతో ప్రారంబిస్తారు దాదాపు 40 రోజుల పాటు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. కార్తీక మాస ను ఎంతో పవిత్ర మాసంగా భావించి ఈ మాసం లో సూర్యోదయం కు ముందే స్నాన%శీ%, నది స్నానాలు పాదయాత్ర లు ఆలయాల్లో దిపోత్సవం చేస్తుంటారు అయితే ఇక్కడ మూడు రాష్ట్రాల సరిహద్దు గా ఉన్న కామారెడ్డి జిల్లా మద్నూర్ లో కొందరు భక్తులు ఉదయం 4 గంటలకే నిద్ర లేచి స్నానాలు చేసి భక్తి తో 4.30 నుండి మద్నూర్ బాలాజీ ఆలయం నుండి ప్రభాత్ పేరిగా గ్రామంలో ఉన్న అన్ని ఆలయాల ప్రదర్శన,మంగళహారతులు చేస్తూ బజానాలతో మారుమ్రోగిస్తారు.గల్లీగల్లీలో వాడ వాడ లోఈ ప్రభాత్ పేరి వెళ్ళినప్పుడు వారి వారి ఇండ్ల ముందు జంగమయ్యాలుగా ఉన్న గురువులకు పాద పూజ చేసి హారతులతో స్వగతిస్తారు. వారికి మంగళహారతులు చేస్తూ గ్రామస్థులు భక్తి ని చాటు కుంటారు. చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు మహిళ మణులు కూడా పెద్ద సంఖ్యలో హాజరవడం విశేషం. వీరే కాకుండా గ్రామంలో వివిధ రకాల వ్యాపారవేత్తలు ఉదయాన్నే లేచి భజనలు చేస్తూ రావడం జరుగుతుంది.

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన



శాయంపేట 14 (వుదయం ప్రతినిధి) శాయంపేట మండలంలోని మాందారి పేట గ్రామానికి చెందిన చందనాల సుధాకర్ అనారోగ్యంతో మృతిచెందగా అతని కుమారుడైన చందనాల బుచ్చిబాబుతో చదువుకున్న మిత్రులు ఎస్ ఎస్ సి 2000 -2001 బ్యాచ్ చెందిన మిత్రులు అతని కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కోట కిషన్, గోరంట్ల శ్రావణ్, కార్తీక్ ,బుచ్చిబాబు, రాజు, రంగుమోహన్, బాసాని రమేష్, సునీల్, రాజేందర్ ,పులి చేరు నరేందర్, తిరుపతి పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం

**చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి**

**న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి యం.సాయి కుమార్**




సంగెం ,నవంబర్14(వుదయం ప్రతినిధి): బాలల దినోత్సవం సందర్భంగా ఆటో నగర్ లోని బాలుర పరిశీలక గృహము లో నిర్వహించిన కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం. సాయికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా చిన్నారులతో కేక్ కట్ చేపించి,అందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలిసీ, తెలియని వయసులో చేసిన తప్పులు తిరిగి పునరావృతం చేయకుండా, చట్ట వ్యతిరేక పనులకు స్వస్తి చెప్పి, క్రమశిక్షణతో కూడుకున్న జీవనాన్ని కొనసాగించాలని తెలిపారు. మంచి మిత్రులతో సహవాసం చేయాలని, చెడు స్నేహం చేయరాదన్నారు. ఇకనైనా చట్టవ్యతిరేకమైన పనులను మానివేసి, సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకునేలా వ్యవహరించాలని సూచించారు. తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చేలా నడుచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా బాలుర పరిశీలక గృహంలో పరిసర ప్రాంతాలను, రిజిస్టర్ లను, ఆహార సరుకులను, రోజువారి ఆహార నియమావళిని, ఔషధాలను, సి.సి.కెమెరాలను తనిఖీ చేయడం జరిగింది. ఎల్లప్పుడూ పరిసరాలను, గదులను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి అని సిబ్బందికి సూచించారు. బాలురకు అందిస్తున్న వసతులు, ఆహార పదార్థాల నాణ్యత ను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి సహాయ సహకారాలకైననూ బాలురు ఎవరైననూ న్యాయ సేవాధికార సంస్థలను సంప్రదించి, తగిన సహాయం పొందవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్. సురేష్, హోమ్ సూపరింటెండెంట్ వి. శ్రీదేవి, జువైనల్ బోర్డు మెంబర్లు యం. సుభాష్, డా.గోపికా రాణి, హోమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద పాఠశాలలో చిల్డ్రన్స్ డే






జన్నారం,నవంబర్ 14(వుదయం విలేఖరి) వివేకానంద పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవం సందర్బంగా గురువారం రోజున స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు.విద్యార్థులు ఉపాధ్యాయులు వలే బోధన చేశారు.బోధనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమానికి ఇందనపల్లి రేంజ్ అధికారి కారం శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సతీశ్ గౌడ్,సెక్షన్ అధికారి రవి,బీట్ అధికారి ముజీబొద్దీన్,ఇంచార్జీ తిరుపతి గౌడ్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గోన్నారు.

# జాతీయ బాలల దినోత్సవం



ధర్మసాగర్ ,నవంబర్14(వుదయం ప్రతినిధి): జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్ లో ఆద్యంతం విజ్ఞాన వినోద మేళవింపులతో బాలల దినోత్సవ వేడుకలు . జాతీయ బాలల దినోత్సవం పురస్కరించుకొని 14 నవంబర్ న మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 'మన పిల్లలకు సంతోషకరమైన బాల్యాన్ని ఇచ్చే భరోసా' అనే వినూతన కార్యక్రమాలు నిర్వహించారు .బాలల్లోని అంతర్గత శక్తులను వెలికి తీసేలా విజ్ఞాన ,వినోద మేలవింపులతో మానసి కోలాస క్రీడలు ,కవిత ,పద్మజా, కిరణ్ మై ,రామకృష్ణ, ప్రసన్నలతో కూడిన ఉపాధ్యాయ బృందం నిర్వహించారు .ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో విద్యార్థులు నెహ్రూ ప్రథమ ప్రధానమంత్రిగా దేశాన్ని వివిధ రంగాలలో ముందుకు నడపడంలో తీసుకున్న చర్యలు సేవలను కొనియాడారు.

మరో వినూతన కార్యక్రమం విద్యార్థులే విలేకరులుగా మారి పాఠశాలలో నిర్వహించే విద్యాకార్యక్రమాలు ,మధ్యాహ్న భోజనం, వివిధ విద్యాసంబంధ క్లబ్ల కార్యక్రమాల గూర్చి ఉపాధ్యాయులతో ముఖాముఖి లో భాగంగా ఉపాధ్యాయులను ప్రశ్నలు సంధించి విద్యార్థుల ప్రశ్నలకు ఉపాధ్యాయులు ఓపికగా సమాధానాలు ఇచ్చి విద్యార్థులను ఉత్సాహపరిచారు .ముగింపు సమావేశంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు ధర్మ ప్రకాష్ మాట్లాడుతూ నెహ్రూ తోనే భారత్లో అత్యున్నత విద్య సంస్థలైన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ,ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ ,నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లాంటి సంస్థల ఏర్పాటుకు బీజాలు పడ్డాయి అన్నారు .విద్యార్థులు అంది వచ్చే ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని దేశంలో ఇలాంటి ప్రతిష్టాత్మక సంస్థలలో అత్యున్నత చదువులు చదివి భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామి దేశంగా నిలుపుటలో తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని అన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపులో జాప్యం వద్దు

- సమస్యను తక్షణం పరిష్కరించాలి
- ఇండ్ల జాగలిచ్చి మాట నిలుపుకోవాలి
- సీఎం రేవంత్ కు గ్రేటర్ జర్నలిస్టుల సొసైటీ విజ్ఞప్తి.

హైదరాబాద్,నవంబర్14(వుదయం ప్రతినిధి): జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే విషయంలో జాప్యం చేయడం తగదని, ఈ సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో–ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ కార్యవర్గ సమావేశం విజ్ఞప్తి చేసింది. ఇళ్ల స్థలాల విషయంలో గత ప్రభుత్వం నమ్మబలికి జర్నలిస్టులకు అన్యాయం చేసిందని, ఈ ప్రభుత్వం కూడా మోసం చేయవద్దని సమావేశం కోరింది. గురువారం హైదరాబాద్ లోని సొసైటీ కార్యాలయంలో సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య, ప్రభుత్వ విధానం, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ మాట్లాడుతూ, జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ స్థలం విషయంలో సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలను గత ప్రభుత్వం అమలు చేయలేదని,కాగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేసిందని, అందుకు తాము ముఖ్యమంత్రికి,రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. అయితే ఇటీవల జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యపై ముఖ్యమంత్రి మాట్లాడిన తీరు యావత్ జర్నలిస్టులను నిరాశకు గురి చేసిందని, తాము రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని ఒక సందర్భంలో సీఎం అనడం సరైంది కాదని అన్నారు. గత ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ, కాంగ్రెస్ మేనిఫెస్టో మేరకు అర్హులైన జర్నలిస్టులందరికి వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అన్నారు. సుప్రీం ఆదేశాలను అమలు చేసి జర్నలిస్టులకు ఫస్ట్ టర్మ్ ఇండ్ల స్థలాలిచ్చామని చేతులు దులుపుకోవడం సరైంది కాదని, ఎన్నో ఏళ్లుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్టులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. గత పదిహేనేళ్లుగా తమ సొసైటీ ఇళ్ల స్థలాల కోసం పోరాడుతుందని, ఎంతో మంది సీనియర్ జర్నలిస్టులు ఉన్న సొసైటీని ప్రభుత్వం విస్మరించడం సరైంది కాదని వారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో సానుకూలంగా స్పందించి తమ సొసైటీకి స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు ప్రభుత్వం మాదే, మేం చెప్పిందే చేస్తుందనే ప్రచారంతో ఒక జర్నలిస్టు యూనియన్ తమ సొసైటీని బద్నాం చేస్తుందని, తమ సొసైటీ పరిగణలో లేదంటూ ప్రచారం చేస్తుందని వారు ధ్వజమెత్తారు. అన్ని సొసైటీలను కలుపుకొని, జర్నలిస్టులందరి పక్షాన ఉండాల్సిన మీడియా అకాడమీ ఛైర్మన్ కూడా ఒక యూనియన్ ద్వారా వ్యవహారం నడిపిస్తూ, తమ సొసైటీని పక్కన పెడుతున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని తాము ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళామని చెప్పారు. ఈ సమావేశంలో సొసైటీ ఉపాధ్యక్షులు పిల్లి రాంచందర్, కోశాధికారి తన్నీరు శ్రీనివాస్, డైరెక్టర్లు పట్లోళ్ళ భాస్కర్ రెడ్డి, బి.రామారావు, కార్యవర్గ సభ్యులు యర్రమిల్లి రామారావు,గజ్జల వీరేశం, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం

కరీంనగర్ టౌన్ నవంబర్ 14 (వుదయం) కళల ద్వారా విద్యార్థులు ఒత్తిడిని జయంచవచ్చని మరియు విజయాన్ని సులువుగా నమోదు చేయవచ్చని స్థానిక మల్యాలలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసినటువంటి అల్ఫోర్స్ బాలల సందడి కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంబానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి జవహర్లాల్ నెహ్రు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు బాలల దినోత్సవం ఒక గొప్ప పండుగ అని మరియు ఆనందంగా ఆహాళాదకరంగా గడిపేటువంటి రోజు అని తెలిపారు. జవహర్లాల్ నెహ్రూ గారు భారతదేశ ప్రప్రథమ ప్రధానమంత్రిగా యనలేని సేవలందించారని మరియు విద్యార్థుల శ్రేయస్సుకై ప్రత్యేక ప్రణాళికలను రుపొందించడంలో వారికి ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు వచ్చిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెహ్రూ గారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు కృషి చేసి వారికి గొప్ప నివాళ్ళి అర్పించాలని కోరారు. చిన్నారులు దేవుళ్ళతో సమానమని, వారిని చూడగానే ఎంతో ఆనందం కలుగుతుందని తద్వారా ఒత్తిడి నుండి మరియు వివిధ పనులలో నిమగ్నం అవడం వలన కలిగేటువంటి ఆయాసాన్ని కూడా చిన్నారుల చిరునవ్వుతో అధిగమించవచ్చని చెప్పారు. భారతదేశానికి జవహర్ లాల్ నెహ్రూ చాలా విశిష్ట సేవలనందించారని ప్రత్యేకంగా విద్యావిదానంలో పలు మార్పులను యుద్ధప్రాతిపదికాన అమలుపర్చి మరియు రాజ్యాంగంలో పొందుపర్చి పలు విప్లవాలకు మరియు మార్పులకు దిక్యూచి అయిన వారు చాలా గర్వించదగ్గ వ్యక్తి అని చెప్పారు. విద్యార్థుల జీవితాలలో చదువు కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను తగిన ప్రాధాన్యత నివ్వాలని చెప్పారు. విద్యార్థుల యొక్క వ్యవహార శైలిని మార్చాల్సిన అవసరం చాలా ఉందని ప్రతి ఒక్కరు నెహ్రూ గారు తెలుపబడిన నియమ నిబందనలను తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. వేడుకలలో బాగంగా విద్యార్థులు ప్రదర్శించి నటువంటి హమారా చాచ హమారా చాచ నెహ్రూ చాచ, పిల్లలం దేవుళ్ళం చల్లని వారే,





గున్నమామిడి కొమ్మమీద పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి మరియు ప్రదర్శించిన నృత్యాలు ఆలోచింపచేశాయి. ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించి నటువంటి పలు ప్రతిభాపాటవ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానంచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బాల సదన్ భవన నిర్మాణం కు భూమీ పూజ చేసిన ఎమ్మెల్యే





కరీంనగర్ టౌన్ నవంబర్ 14 (వుదయం) కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పోరేషన్ అభివృద్ధి లో భాగంగా గురువారం రోజు 42 వ డివిజన్ నెహ్రూ చౌరస్తా సమీపంలో గల బాల సదన్ భవనం ఆవరణలో నూతన భవన నిర్మాణంకు నగరపాలక సంస్థ కు చెందిన 2 కోట్ల స్మార్ట్ సిటీ నిధులతో శ్రీకారం చుట్టారు. నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, కమీషనర్ చాహత్ బాజ్ పాయ్, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణీ హరిశంకర్, పాలకవర్గ సభ్యులతో కలిసి భూమీ పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం జీం1 భవన నిర్మాణం డిజైన్ మ్యాప్ ను పరిశీలించి పలు సలహాలు సూచనలు చేశారు. నూతన భవన నిర్మాణం ను అన్ని రకాల సౌకర్యాలతో వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులు కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అనంతరం బాలల దినోత్సవం సంధర్భంగా బాల సదన్ భవన్ కు వచ్చిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ యాదగిరి సునీల్ రావు, కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ లకు చిన్నారులు గులాబీ పూలను అందించి స్వాగతం పలికారు. బాల సదన్ చిన్నారులకు ఎమ్మెల్యే, మేయర్, కమీషనర్ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జీం1 నూతన బాల సదన్ భవనం నిర్మాణం గ్రౌండ్ ఫ్లోర్ లో 2 అతిపెద్ద పడక గదులు, జ్యూడియల్ రూం, రీ క్రీయేషన్ రూం, కిచెన్, టాయిలెట్ బ్లాక్స్, లైబ్రరీ, ఆఫీస్ రూం, రెసిడెన్స్ చార్జ్ రూం, డైనింగ్ హాల్, స్టోర్ రూం, ఫస్ట్ ఫ్లోర్ లో సిక్ రూం, పడక గదులు, టైలెట్స్ తదితర అన్ని రకాల సౌకర్యాలతో నూతన భవన నిర్మాణం చేయనున్నారు. ఈ సంధర్భంగా కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ బాలల దినోత్సవం సంధర్భంగా ప్రతి చిన్నారికి శుభాకాంక్షలు తెలిపారు. జవహర్ లాల్ పుట్టిన రోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటారని జవహర్ లాల్ నెహ్రూకి పిల్లలు అంటే అమితమైన ప్రేమ అన్నారు. ఆనాడే నెహ్రూ నేటి బాలలే రేపటి పౌరులని చెప్పారని అన్నారు. అలాంటి పిల్లలను దైవ సమానులుగా బావించాలన్నారు. బాల సదన్ స్థలం మేము పుట్టి పెరిగిన స్థలం అని గుర్తు చేశారు. బాల సదన్ స్థలం లో గతంలో నిర్మాణం చేసిన భవనం శిథిలావస్థకు చేరిందని తెలిపారు. బాలల భవిష్యత్తు, వారి రక్షణే మా ధ్యేయం కాబట్టి గతంలోనే మేము మంత్రిగా పని చేసిన సమయంలోని నూతన బాల సదన్ భవనం కు శ్రీకారం చుట్టామని తెలిపారు. స్మార్ట్ సిటీ కార్పోరేషన్ లిమిటెడ్ లో నూతన భవనం కోసం 2 కోట్ల రూపాయలు కేటాయించి టెండర్లు పిలిచామన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో భవన నిర్మాణం పనులు కొంత ఆలస్యం జరిగాయని స్పష్టం చేశారు. బాలల దినోత్సవం సంధర్భంగా బాల సదన్ నూతన బవనానికి భూమీ పూజ చేయడం చాలా సంతోషం అని తెలిపారు. బాలల కోసం అధునాతన మైన భవనం కట్టాలని గతంలోనే పాలకవర్గం తో కలిసి నిర్ణయం తీస్కున్నామని తెలిపారు. 2 కోట్లతో జీం1 నూతన భవనం నిర్మాణం చేసేందుకు పనులు ప్రారంభం చేశామన్నారు. నూతన భవనం లో బాలలకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం కలగకుండా అన్ని రకాల వసతులతో చక్కటి భవనాన్ని నిర్మాణం చేసి అందిస్తామని తెలిపారు. నూతన భవనం నిర్మాణం లో మంచి అహ్లద వాతావరణం ఉండేలా బాల సదన్ భవనం కట్టడం జరుగుతుందని తెలిపారు. భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అదికారులు కాంట్రాక్టర్ ను ఆదేశించామని తెలిపారు. బాలల ముఖంలో ఆనందం ఉండాలన్నదే మా ఆలోచన కాబట్టి అదే విధంగా భవన నిర్మాణం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణీ హరిశంకర్, స్థానిక కార్పోరేటర్ మేచినేణి వనజ అశోక్ రావు, కార్పోరేటర్లు ఐలేందర్ యాదవ్, బోనాల శ్రీకాంత్, వాల రమణ రావు, కోల మాలతి సంపత్, ఈఈ సుబ్రహ్మణ్యం, డీఈ వెంకటేశ్వర్లు, పిఎంసీ అధికారులు, శిశు సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల దినోత్సవం వేల విద్యార్థులకు ఎంపీడీవో చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం.



పరకాల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి): భారత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్లంపల్లి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రమాదేవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన బాలల దినోత్సవం కార్యక్రమానికి ఎంపీడీవో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ప్రత్యేక లక్ష్యం కలిగి ఉండాలని దాన్ని సాధించడానికి నిరంతరం ఇష్టంతో ఎంత కష్టమైనా సరే కృషి చేయాలని అప్పుడే వారికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అన్నారు. అలాగే స్వీప్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులకు 18 సంవత్సరాలు దాటి ఓటర్ల జాబితా లో పేరు లేకుంటే వెంటనే ఓటరుగా నమోదు చేసుకోవాలని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆటల పోటీలు మరియు ,రంగోలి పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు, అలాగే మండల విద్యాధికారి ఎన్.రమా దేవి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి పాఠశాలకు కావలసిన వసతులను అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా సమకూర్చడం జరుగుతుందని. ప్రతి విద్యార్థికి ప్రభుత్వం నుండి రెండు జతల బట్టలు ,మధ్యాహ్న భోజనం రాగి జావా పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు అందివ్వడం జరుగుతుందని వీటిని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చదివించాలని ,ప్రైవేట్ పాఠశాలలకు పంపి డబ్బులు వృధా చేసుకోవద్దని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు నవీన్, బాబు,కళ్యాణి రాజారాం జయ అనిత మరియు అమ్మ ఆదర్శ కమిటీ ఛైర్పర్సన్ సంధ్య మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేందర్ సింగ్ ఠాగూర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రాంతీయ పశువైద్యశాల పశు ఔషధ బ్యాంక్ ప్రారంభం




కోదాడ టౌన్ నవంబర్ 14( వుదయం)కోదాడ పరిసర ప్రాంతాలు విలువైన పాడి పశువులకు ప్రసిద్ధి అయినప్పటికీ ఎక్కువ శాతం సన్న చిన్నకారు పశుపోషకులు ఆర్థిక భారంతో తమ పాడి గేదెలకు సరియైన పోషక విలువలతో కూడిన మేతను అందించలేని పరిస్థితి ఉందని, అత్యంత ఖరీదైన మందులను పశుపోషకులకు చేయూతగా అందించడానికి కోదాడ ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య వినూత్నంగా దాతల సహకారంతో ఏర్పాటుచేసిన పశు ఔషధ బ్యాంక్ ఆలోచన దాని అమలు ఎంతో ప్రశంసనీయమని జిల్లా అధికారి డాక్టర్ దాచేపల్లి శ్రీనివాస్ అన్నారు. ఈ. పశు ఔషధ బ్యాంక్ నిర్వహణకు తొలి విరాళంగా డా వై వెంకటరమణారెడ్డి (యూఎస్ఏ లో పశువైద్యులు) తనకు విద్య , జీవితాన్నిచ్చిన మాతృనేలలోని పశు పోషకులకు తనవంతు సహాయంగా చేయూతనివ్వాలని 50 వేల రూపాయలు అందించగా అట్టి యాబదివేల రూపాయలను రివాల్వింగ్ ఫండ్ గా ఏర్పాటు చేసి కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలలో జీవిత కాలం పశు పోషకులకు ఖనిజ లవణ మిశ్రమం అందించి, పశు ఆరోగ్యం , పాల దిగుబడి మరియు సకాలంలో తిరిగి చూలు కట్టడానికి , శ్రీ పై వి నర్సింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం , హైదరాబాద్ వారు ప్రత్యేకంగా తయారు చేసిన ఖనిజలవణమిశ్రమాన్ని నిరంతరం పంపిణీకి పశు ఔషధ బ్యాంక్లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాపుగల్లు గ్రామవాసి ముత్తవరపు పూర్ణచందర్ రావు కాల్సియం టానిక్ సుమారు 50000 వేల రూపాయల విలువగల 500 లీటర్లు కాల్సియం పశుపోషకులకోసం ఉచితంగా అందజేశారని అన్నారు. ఈ కార్యక్తమములో చిలుకూరు కోదాడ మండల పశువైద్యాధికారులు డా కె వీరారెడ్డి డా మధు మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రాజపేట అంగన్వాడి కేంద్రం 1లో బాలల దినోత్సవ వేడుకలు..

యాదాద్రి భువనగిరి/రాజాపేట, నవంబర్ 14 వుదయం ప్రతినిధి: రాజాపేట మండల కేంద్రంలోని రాజాపేట అంగన్వాడీ కేంద్రం – 1 లో గురువారం బాలల దినోత్సవం సందర్భంగా అంగన్వాడి టీచర్ రాపాక భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నపిల్లల్ని చాచా నెహ్రూ వేషధారణలతో తయారుచేసి బాలల దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు తల్లులు పాల్గొన్నారు



# చదువుతో పాటు క్రీడా రంగాల్లో రాణించాలి.

## కష్టపడి చదివి ఉన్నత స్థానాల్లో నిలవాలి...

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

నిర్మల్, నవంబర్ 14 (వుదయం ప్రతినిధి) చదువుతోపాటు విద్యార్థులు క్రీడా రంగాల్లోనూ రాణించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం ముధోల్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ 2024–25, క్రీడా పోటీల ముగింపు ఉత్సవాలలో ఆమె పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ,బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం క్రీడాకారుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. నవంబర్ 14, బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి విద్యార్థి క్రికెట్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, హాకీ వంటి తనకు ఇష్టమైన ఆటలు ఆడాలని, క్రీడలు శారీరకంగా, మానసికంగా ఎదిగేందుకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలలో క్రీడలను ప్రోత్సహించేందుకు అధిక ప్రాధాన్యతనిస్తుందని,అవసరమైన అన్ని వసతులను కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని అన్నారు. భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకుని అందుకు కష్టపడి చదవాలని తల్లిదండ్రులకు, కళాశాలకు గుర్తింపు తీసుకురావాలని కోరారు. అనంతరం జోనల్ స్థాయి క్రీడా పోటీలలో



గెలుపొందిన విజేతలకు బహుమతులను కలెక్టర్ బహుమతులను అందజేశారు. అనంతరం కలెక్టర్, అధికారులను కళాశాల ఉద్యోగులు, సిబ్బంది శాలువాలతో సత్కరించారు. అంతకుముందు దేశభక్తి గీతాల పై విద్యార్థులు చేరిన ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సిఎచ్ నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ అనందరావు పటేల్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, తహసీల్దార్ శ్రీకాంత్, అధికారులు, పిఈటి లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీఎస్ఐ రైడల్ స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవం



లక్షెట్టిపేట నవంబర్ 14:( వుదయం ప్రతినిధి ):- పట్టణంలోని సి ఎస్ ఐ రైడల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం రోజున బాలల దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎస్. డేవిడ్ పాల్ మాట్లాడుతూ. బాలల దినోత్సవం గురించి, జవహర్ లాల్ నెహ్రూ ప్రాముఖ్యతను గురించి వివరించడం జరిగింది.. జవహర్ లాల్ నెహ్రూ కు చిన్న పిల్లలు అంటే ఎంతో ఇష్టమని, చిన్నపిల్లలను పూల వనంలోని ఫ్లవర్స్ తో పోల్చడం జరిగింది. నెహ్రూ ను పిల్లలందరూ ఎంతో ఇష్టంగా తనపై ఉన్న ప్రేమతో చాచా నెహ్రూ అని పిలిచేవారు. పిల్లల పై ప్రత్యేకమైన ప్రేమతో ఉన్నందున ఆయన జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరం నవంబర్ 14 రోజున బాలల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు అందరూ ఎంతో ఉత్సాహంతో చేసిన సాంస్కృతి నృత్యాలు, వివిధ రకాల వేషధారణలు ఎంతగానో అలరించాయి.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వేదవాణీ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



గద్వాల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని వేదవాని పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఓమేష్ ఆధ్వర్యంలో గురువారం బాలల దినోత్సవం, జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఓమేష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువు అంటే కేవలం పుస్తకాలు చదవడమే కాదని, ఆటలు, పాటలు, చిత్ర లేఖనం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు కూడా విద్యలో భాగమేనని అన్నారు. విద్యార్థులు మొబైల్ ఫోన్‌కు దూరంగా ఉండి పుస్తకానికి దగ్గర అవ్వాలని కోరారు. ఈ వేడుకలకు పాఠశాలలో ఉన్న పలువురు విద్యార్థులు దేశ నాయకులు జవహర్లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, ఝాన్సీరాణి, భారతమాత, తదితర వేషధారణలతో విద్యార్థుల ఆకర్షణీయంగా అలంకరించి విద్యార్థులకు క్రీడ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వరి, పుష్ప, పద్మ, ఉమా, సావిత్రి, వెంకటేశ్వరి, ప్రశాంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ సహకార వారోత్సవాల సందర్భంగా జెండా ఆవిష్కరణ

**- సింగిల్ విండో అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి**

అలంపూర్ నవంబర్ 14 (వుదయం ప్రతినిధి): 71వ జాతీయ సహకార వారోత్సవాల సందర్భంగా అయిజ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో చైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో సహకార జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ సహకార రంగం ద్వారానే రైతుల సమస్యలకు చక్కటి పరిష్కారం లభిస్తుందని, దీన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఒక సహకార మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి అన్ని రకాలుగా రైతుల కోసం ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అలాగే నాబార్డ్ ద్వారా రైతులకు వివిధ పథకాల ద్వారా నేరుగా లబ్ధి చేకూరే విధంగా పలు పథకాలను ప్రవేశపెట్టి రైతులకు దగ్గరయ్యే కార్యాచరణకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మల్లేష్, సిబ్బంది జీవన్, భీమార్జున్ రెడ్డి, శ్రీనివాస్, ఆంజనేయులు, విజయ్, రాజు, భక్త ప్రహ్లాద్, కళావతి, తదితరులు పాల్గొన్నారు.



# నల్ల బ్యాడ్జిలతో ఉపాధ్యాయుల నిరసన



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 14(వుదయం ప్రతినిధి): మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయునికి ఉపాధ్యాయులు గురువారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలు వ్యక్తం చేశారు ఈ సందర్భంగా జేఏసీ నాయకుడు బొమ్మన తిరుపతిరెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో ఫార్మాకంపని భూసేకరణ కార్యక్రమం లో భాగంగా అక్కడికి వెళ్లిన జిల్లా కలెక్టర్ మరియు రెవెన్యూ సిబ్బంది పై కర్రలు, రాళ్ళతో దాడి చేసిన ఘటనకు నిరసనగా నేడు స్కూల్ సముదాయంలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జిల తో నిరసనలు వ్యక్తపరిచినట్లు తెలిపారు.

ఉద్యోగులపై ఇలాంటి దాడులను అందరూ ఖండిచాలని, భౌతిక దాడులు చేసినవారిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించేవరకు ఈలాంటి దురదృష్టమైన సంఘటనలు పునరావృతం కాకుండా ఉద్యోగ వర్గాలందరు పోరాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సుమారు 40మందిఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సాయిపటేల్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ కుటుంబ సభ్యుల సమక్షంలో..

(వుదయంప్రతినిది)కామారెడ్డి మద్నూర్ సాయిపటేల్ జన్మదినం సందర్భంగా మండల కేంద్రాలతో పాటు తమ సొంత జుక్కల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువ నాయకులు పార్టీ కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో హనుమాన్లు స్వామి రామ్ పటేల్ రమేష్ సంతోష్ మేస్త్రి అమూల్ శిందే బాలు ఉన్నారు..



# మృతిని భౌతిక దేహానికి పూలమాల వేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి నవంబర్ 14 (వుదయం ప్రతినిధి):మండలం పెర్కవేడు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులుబితాజా మాజీ వార్డ్ నెంబర్ కంచర్ల రవీంద్ర చారి గుండె పోటుతో మరణించగా వారి పార్థివా దేహానికి రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబల్లి దయాకర్ రావు నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,బిసి సెల్ అధ్యక్షుడు చెవ్వ కాశి నాథం,మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు జాజు నాయక్, కాజా మాజీ సర్పంచ్ చిన్నాల తారశ్రీ రాజబాబు ,మాజీఎంపీటీసీ బండి అనుషరాజబాబు, భాష బోయిన సుధాకర్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు హాజరైన

**- ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి**
**- ఎమ్మెల్యే విజయుడు**



అలంపూర్ నవంబర్ 14 (వుదయం ప్రతినిధి): అలంపూర్ నియోజకవర్గం లో ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, అలంపూర్ శాసనసభ్యుడు గురువారం రాజోలి మండలం పచ్చర్ల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ రమణ కుమారుడు శివకృష్ణ, రిషిక ల వివాహ వేడుకకు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నందు హాజరై నూతన వధూవరులకు తలంబ్రాలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వావిలాల రంగ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు తోడ్పడాలి



అనంతగిరి (వుదయం నవంబర్ 14): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారతకు తోడ్పడాలని రాష్ట్ర మహిళా సమైఖ్య అధ్యక్షురాలు సృజన పేర్కొన్నారు. గురువారం అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామంలో ఏర్పాటుచేసిన మహిళా సమాఖ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆమే మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం మహిళా సాధికారత కోసం పాటుపడతామని బేటీపడావో- బేటీ బచావో అనే నినాదాలతో పెద్ద పెద్ద పోస్టర్లు పెట్టారని, కానీ ఆచరణలో అమలు కావడం లేదన్నారు. ఈనెల 23,24 తేదీలలో హైదరాబాదులో నిర్మాణ కౌన్సిల్ ఉన్నందున మండల వ్యాప్తంగా నిర్మాణ కమిటీలు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి దేవరం మల్లీశ్వరి, జిల్లా కార్యవర్గ సభ్యులు బద్ధం కృష్ణారెడ్డి, కార్యదర్శి వీరబాబు మహిళలు పాల్గొన్నారు.

# సజ్జా త్రివేదిని సన్మానించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



కోదాడ టౌన్ నవంబర్ 14(వుదయం ): కోదాడ బాయ్స్ హై స్కూల్ లో నిర్వహించిన బాలల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు దాహం తీర్చుట కొరకు తన సొంత ఖర్చులతో తల్లిదండ్రులు సజ్జ సరోజినీ,సూర్యనారాయణ జ్ఞాపకార్థం 10 లక్షల రూపాయల వ్యయంతో ఆర్వో వాటర్ ప్లాంట్ ను నిర్మించిన సజ్జా త్రివేదిని కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇట్లాంటి సేవా కార్యక్రమాలు చేయడం చాలా అభినందనీయమని అన్నారు. గర్ల్స్ హై స్కూల్, తమ్మరబండ పాలెం లో రామాలయం గుడిలో, హుజూర్నగర్ రోడ్ లో సరోజినీ ఏజెన్సీ షాప్ దగ్గర, 50 లక్షల విలువగల ఆరో ప్లాంట్ నిర్మించామని చెప్పారు త్రివేది తెలిపారు. ఈ కార్యక్రమంలో పి సీ సీ డెలిగేట్ చింతకుంట్లా లక్ష్మీనారాయణ రెడ్డి, ఎంఈఓ సలీం షరీఫ్, కీసర సంతోష్ రెడ్డి, కందుల కోటేశ్వరరావు, మరియు విద్యార్థి విద్యార్థులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్**



గద్వాల నవంబర్ 14 (వుదయం ప్రతినిధి): నేటి పిల్లలను భావి భారత భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని బాల సదనంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ బాలల దినోత్సవం కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవితో కలిసి జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత తొలి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా బాలల దినోత్సవాన్ని జరుపుకోవడం విశేషమని అన్నారు. అన్ని సామాజిక వర్గాల పిల్లలందరికీ సమాన విద్య అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని అన్నారు. పిల్లల అభ్యాసం, వారి సమగ్ర అభివృద్ధికి బాల సధన్ మంచి గుణాత్మక విద్యతో పాటు, వివిధ కార్యక్రమాలు అందిస్తోందని తెలిపారు. పిల్లలకు పౌష్టికాహారం, వ్యక్తిగత శ్రద్ధ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంచుతూ, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. "ఇవాళ్టి పిల్లలు రేపటి పౌరులు" అని పేర్కొంటూ, పిల్లలు బాగా చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకొని జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ చిల్డ్రన్స్ హోమ్ మీకు భద్రతగా, సురక్షితంగా ఉంటుందని అన్నారు. మీరు ఎప్పుడూ ధైర్యంగా ఉండాలి, మీ అభివృద్ధికి మేము ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని అన్నారు. పిల్లలు సంతోషంగా ఉండి, బాగా చదివి, జీవితంలో విజయవంతులు అవ్వాలని అన్నారు.

బాల సదనాన్ని తరచుగా సందర్శిస్తూ ఉంటారని, ఇక్కడ పిల్లలందరికీ విద్యతో పాటు మంచి భోజనం పౌష్టిక ఆహారంతొ పాటు వ్యక్తిగత ప్రత్యేక శ్రద్ధలు అందించడం జరుగుతుందన్నారు. బాలసదనంలో ఉన్న పిల్లలందరూ అదృష్టవంతులని తెలిపారు. అనంతరం బాలల దినోత్సవ వారోత్సవాలలో భాగంగా ఈనెల 8 నుండి 14 వ తేదీ వరకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన పిల్లలకు జిల్లా కలెక్టర్, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మెమెంటోలు, స్కూల్ బ్యాగ్స్ అందజేశారు. పిల్లలందరితో కలిసి కేక్ కట్ చేసి ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమలో శిశు సంక్షేమ శాఖ అదికారి సుధారాణి, సి. డబ్ల్యూ. సి. చైర్మన్ సహదేవులు, సభ్యురాలు శైలజ, కోఆర్డినేటర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

**- రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది**
**- వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెంకటయ్య**



వర్ధన్నపేట నవంబర్ 14(వుదయం ప్రతినిధి ): ఇంద్ర క్రాంతి పథకం ఆధ్వర్యంలో ల్యాబర్తి గ్రామంలో చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ సన్న వడ్లకు మార్కెట్ ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తున్నట్లు దీనికోసం 25వేలకోట్ల నిధులను రాష్ట్రప్రభుత్వం సమకూర్చుందన్నారు. ఎలాంటి నిబంధనలు లేకుండా రైతులు ఎన్ని క్వింటాలు పండించిన 500బోనస్ఇవ్వడంజరుగుతుంది.రెండు రకాల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దొడ్డు రకం, సన్న రకం వడ్లను వేరు వేరుగాకొనుగోలు చేస్తున్నారు.కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి ఆదికాలకు పని సూచనలు చేశారు.ధాన్యం అమ్మిన రైతులకు రెండు, మూడు రోజులలో డబ్బులు జమ చేసేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న, మండల నాయకులు తుల్లా రవి, మాజీ ఎంపిటిసి నిరంజన్, భాస్కర్ ఎర్ర నారాయణ దేవేందర్ రావు బిక్షపతి రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర గ్రంథాలయ అభివృద్ధికి కృషి

**- ఈనెల 20 వరకు గ్రంథాలయ వార్షికోత్సవ వేడుకలు**
**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నల్లగొండ నవంబర్ 14(వుదయం ప్రతినిధి): నల్గొండ కేంద్ర లైబ్రరీ అభివృద్ధికి జిల్లా కలెక్టర్ గా తనవంతు సహకారం అందిస్తానని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి అన్నారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయంలో ఈనెల 14 నుండి 20 వరకు జరగనున్న జిల్లా గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి ప్రారంభించారు. అనంతరం పోటి పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ముఖ్యంగా ఈనెల 17, 18 తేదీలలో జరగనున్న గ్రూప్-3 పరీక్షలకు హాజరుకానున్న అభ్యర్థులు జాగ్రత్తగా పరీక్షలు రాసి ఉద్యోగాలు పొందాలని అన్నారు. నిర్దేశించిన సమయం కంటే ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, గ్రూప్-3 పరీక్షలను దృష్టిలో ఉంచుకొని అభ్యర్థుల కోసం బస్సుల సంఖ్యను పెంచుతున్నట్లు ఆమె తెలిపారు. అభ్యర్థులు ఓ ఎం ఆర్ షీట్లు జాగ్రత్తగా నింపాలని, ముందే మాదిరి పరీక్ష రాయాలని, అలాగే ఓఎంఆర్ సీట్ లో వృత్తాలను 75 శాతానికి పైగా నలుపుగా చేయాలని, అన్ని ప్రశ్నలకు జవాబులు రాయాలని, ఒకటికి రెండుసార్లు ఆలోచించి జవాబులు పెట్టాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి చీటీలు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకువెళ్లకూడదని అన్నారు. పరీక్షా సమయం వృథా చేసుకోకుండా పరీక్ష పైన దృష్టి సారించి మంచి మార్కులు పొంది ఉద్యోగం పొందాల్సిందిగా ఆమె సూచించారు. అనంతరం మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ వినోద్ రెడ్డి ,గ్రంథాలయ సెక్రటరీ బాలమ్మలు కేంద్ర గ్రంథాలయ అభివృద్ధికి సహకారం అందించాలని కోరగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయాన్ని అభివృద్ధి చేసే విషయంలో తన వంతు సహాయం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇంచార్జ్ జే .శ్రీనివాస్, లైబ్రేరియన్ నాగయ్య ,తదితరులు ఉన్నారు.

# డి అర్ సి సి నిర్మాణ పనులను పరిశీలించిన మేయర్...



కుత్బుల్లాపూర్, నవంబర్ 14,(వుదయం ప్రతినిధి ), నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, కమిషనర్ సాబెర్ అలి, అధికారులతో కలిసి నిజాంపేట్ డంప్ యార్డ్ వద్ద నిర్మిస్తున్న డి.ఆర్.సీ.సి (డ్రై రిసోర్స్ కలెక్షన్ సెంటర్) కేంద్రం నిర్మాణ పనులను పర్యవేక్షించి త్వరలోనే నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ సత్యనారాయణ, ఏ.ఈ ప్రవీణ్ కుమార్, డి.ఈ లు నళిని, దాసయ్య, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సుకృత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లిఖార్జున్, సాంబశివ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై రైతుల ధర్నా

### నెలరోజులు గడుస్తున్న కదలని ధాన్యం రైతుల ఆగ్రహం



నిర్మల్, నవంబర్ 14 (వుదయం ప్రతినిధి) నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామానికి చెందిన వందలాది రైతులు నెలరోజులు గడుస్తున్న వరి ధాన్యం కొనుగోలు చేయడం లేదంటూ అర్లీ ఎక్స్ రోడ్ వద్ద గురువారం రాస్తారోకో చేపట్టారు. రాస్తారోకో చేపట్టడంతో వాహనాలకు రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. ఈ సందర్భంగా రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నెలరోజులు గడుస్తున్న ధాన్యం తూకం వేయడం లేదని ఆరు లారీల వరకు ధాన్యం తూకం వేసి పంపడంతో ధాన్యంలో తాళ్లు తప్ప ఉందని రైస్ మిల్లర్లు ఏదో సాకు చెప్తున్నారని అదనంగా ఏడు కిలోలు ధాన్యం ఇచ్చినా కూడా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా వరి ధాన్యం కొనుగోలు చేయాలని అప్పటివరకు కుల గణన సర్వే నిలిపివేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు.

# వన దుర్గామాతను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి



పాపన్నపేట, ,నవంబర్14(వుదయం ప్రతినిధి): పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల శ్రీ వనదుర్గా భవాని మాతను గురువారం మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, టబిఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి లు దర్శించుకున్నారు.

ఆలయ అర్చకులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోములు, విష్ణువర్ధన్ రెడ్డి, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాలాగౌడ్, బద్రి మల్లేశం, జగన్ తదితరులు ఉన్నారు.

# వేములవాడ కు కార్తీక మాసం ప్రత్యేక బస్సులు






నిర్మల్, నవంబర్ 14 (వుదయం ప్రతినిధి )కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శుక్ర,శని,ఆది,సోమవారాలు ఈ నెల 15 తేదీ నుండి 18, తేదీ వరకు వేములవాడ కు ప్రత్యేక బస్సు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ప్రతిమా రెడ్డి తెలిపారు. ఉదయం 7 గంటలకు బయలుదేరి వేములవాడ కు ఉదయం 10:15 కు చేరుకుంటుందని,తిరిగి మధ్యాహ్నం 1 గంటకు వేములవాడ నుండి బయలుదేరి సాయంత్రం 4:15 కు నిర్మల్ చేరుకుంటుందని డిపో మేనేజర్ తెలిపారు..

పెద్దలకు 260/-,పిల్లలకు 140/- రూపాయల చార్జి ఉంటుందని నిర్మల్ పట్టణ పరిసర ప్రజలు, శివ భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ ప్రతిమ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

# పులాజి బాబా ధ్యాన కేంద్రంలో తులసి పూజ

కాసిపేట నవంబర్ 14 (వుదయం విలేకరి) కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని కాసిపేట మండలం గట్రాపల్లి గ్రామపంచాయతీ పరిధి ఇప్పలాగుడ గ్రామంలో గాల శ్రీశ్రీశ్రీ పరమహంస సద్గురు పులాజీ బాబా ధ్యాన కేంద్రంలో గురువారం తులసి మొక్కకు ప్రత్యేక పూజలు నిర్వహించారు హిందూ మతంలో తులసి మొక్కకు ఎంతో ప్రాధాన్యత ఉంది. తులసిని లక్ష్మీదేవి స్వరూపంగా భావిస్తారు. అందుకే ప్రతి ఇంట్లోనూ ఉదయం, సాయంత్రం ఇళ్లలో తులసిని పూజిస్తారు. అయితే తులసి వివాహం వంటి ప్రత్యేకమైన రోజున తులసిని పూజించడం వల్ల మీ వైవాహిక జీవితంలో ఎదురయ్యే అడ్డంకులన్నీ తొలగిపోతాయి అని భావిస్తారు. పద్మ పురాణం ప్రకారం కార్తీక మాసంలో వచ్చే ద్వాదశి రోజున తులసి వివాహం జరపాలి అన్న నేపథ్యంలో గురువారం తులసి వివాహ కార్యక్రమాన్ని



నిర్వహించారు. హిందూ మతంలో తులసి వివాహానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. తులసి కళ్యాణం చేయడం వల్ల కన్యాదానం చేసినంత ఫలితాలొస్తాయని నమ్ముతారు. . పురాణాల ప్రకారం, తులసి ఉన్న వారి ఇంట్లో ఎలాంటి ఇబ్బందులు, కష్టాలు ఉండవని చాలా మంది నమ్ముతారు. తులసి మొక్క ఆరాధన నేరుగా శ్రీ క్రిష్ణ భగవానుడిని ప్రతిబింబిస్తుంది. తులసి పూజ చేసిన వారికి శ్రీ విష్ణుమూర్తి అనుగ్రహం కూడా లభిస్తుంది. ప్రతిఏటా పులాజీ బాబా భక్తులు ధ్యాన కేంద్రంలో తులసి ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి వారు చేసిన నైవేద్యాలు సమర్పించి సామూహిక భోజనం చేసి భక్తిశ్రద్ధలతో దర్శించుకుంటారు ధ్యాన కేంద్రం అధ్యక్షులు పెంద్రం రాజు ఆధ్వర్యంలో పెంద్రం మురళీ మహారాజ్ చే తులసి పూజ జరగగా భక్త జనులు పాల్గొని దర్శించారు

# ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కోపరేటివ్ అధికారి

లక్షెట్టిపేట, నవంబర్ 14: ( వుదయం ప్రతినిధి ):జిల్లా కోఆపరేటివ్ అధికారి, మండల ప్రత్యేక అధికారి, ఆకస్మిక పర్యటనలో భాగంగా గురువారం పట్టణంలోని ఆశ్రమ పాఠశాల నందు తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కోపరేటివ్ అధికారి సంజీవరెడ్డి మాట్లాడుతూ..పాఠశాలల్లో భోజన సదుపాయాలు, డైనింగ్ హాల్ నిర్వహణ, శానిటేషన్ నిర్వహణ, పిల్లలకు ఇచ్చే ప్రాథమిక ఆరోగ్య కిట్స్ గడువు తేదీ ముగిసిన విషయంలో, స్టాక్ రిజిస్టర్ పరిశీలన, అలాగే తగు అదేశాలు, సూచనలు పాఠశాల సిబ్బందికి ఆదేశించడమైనది. విద్యార్థుల ఆరోగ్యం గురించి ఎఎన్ఎం సిబ్బందికి తగు సూచనలు జారి చేశారు. అలాగే గ్రామ పంచాయతీలలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా వెంకట్రావుపెట గ్రామ పంచాయతి నీ తనిఖీ చేశారు. ఇట్టి పర్యటనలో ఎన్యుమరేటర్, పంచాయతీ కార్యదర్శి వంశీకృష్ణ ని సర్వే



వివరాలు అన్ని సక్రమంగా నమోదు చేస్తున్నారా? అని సర్వే ఫారం లను స్పష్టంగా తనిఖీ చేశారు. ఒక ఎన్యుమరేటర్ రోజు 20 కుటుంబాలు తప్పనిసరిగా సర్వే చేయాలని ప్రతిరోజు సర్వే జరగాలని సూచించారు. వెంకట్రావుపెట గ్రామ పంచాయతీలో పలు వాడలను శానిటేషన్ లో భాగంగా సందర్శించడం జరిగింది. రోడ్డు పైన ఎక్కడ కూడా ప్లాస్టిక్ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని తగు అదేశాలు జారి చేశారు. ఇట్టి పర్యటనలో గౌరవ ఎం.పి.డి.ఓ. సరోజ ఏ.స్.ఓ. అరుణ,ఐ.సి.డి.యస్.సూపర్ వైసర్ దీపవాహిని, పంచాయతీ కార్యదర్శి వంశి కృష్ణ,ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్,సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడల్లో విద్యార్థినిలు ముందుండాలి

- కట్టు,బొట్టు, యాస, భాష, సంస్కృతి ఉండాలని
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

ఆందోల్ , సంగారెడ్డి జిల్లా ,నవంబర్14(వుదయం ప్రతినిధి): ఆందోల్ లోని ప్రభుత్వ గురుకుల పాఠశాల, బాలికలు జూనియర్ కాలేజీలో జరిగిన పదవ జోనల్ లెవల్ ఆటలు మరియు క్రీడలు మీట్ బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి గురువారం ముఖ్యఅతిథిగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ పాల్గొన్నారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థిణులకు మంత్రి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విద్యార్థినిలతో కలిసి కబడ్డి ఆడి వారిని మంత్రి ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ... నేటి పిల్లలు, విద్యార్థులే దేశ భవిష్యత్ నిర్మాతలు. అందరికీ బాలల దినోత్సవం డే శుభాకాంక్షలు. అబ్బాయి కంటే , అమ్మాయి తక్కువ కాదని ఆయన అన్నారు. అమ్మాయిలు అధైర్యం, అభద్రతకు గురికాకూడదు. నమ్మకంగా అన్నిరంగాల్లో ముందుకెళ్లాలి. స్వేచ్ఛ అనేది మన జన్మ హక్కు.. కావున ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా, స్వతంత్రంగా జీవించాలి. ఆటలు, క్రీడల్లో పాల్గొన్న విద్యార్థిణులందరికీ నా అభినందనలు. గెలుపొందిన విద్యార్థిణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆటల్లోనైనా, జీవితంలోనైనా గెలుపోటములు సహజం. స్పోర్టివ్‌గా తీసుకుని ముందుకెళ్లాలి. మరోసారి ఆడి గెలిచేందుకు శక్తిని కూడదీసుకుని సాధన చేయాలి. ఇప్పుడు చదువుల్లో పడి క్రీడలను నిర్లక్ష్యం చేస్తున్నారు. కానీ, విద్యతో పాటు సంస్కృతి, క్రీడలు కూడా చాలా ముఖ్యం అన్నారు. ప్రతి విద్యార్థినిలు తమకు నచ్చిన ఆటలు ఆడాలి. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులు మానసిక గా, మెంటల్‌గా స్ట్రాంగ్‌గా ఉంటారు. పోటీతత్వాన్ని అలవర్చుకుంటారు. ఒత్తిడిని తట్టుకునే శక్తిని, నాణ్యతతో కూడిన నాయకత్వ లక్షణం సంపాదించుకుంటారు. ఇవన్నీ ఇప్పటి జీవన విధానంలో చాలా అవసరం. జీవితంలో ఎదగటానికి ఎంతగానో ఉపయోగపడుతాయి.





అమ్మాయిలు చదువుల్లో, ఆటల్లో రాణించడంతో పాటు సామాజిక, సాంస్కృతిక, రాజకీయ, ఆర్థిక, సమకాలిన అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అకాడమిక్ బుక్స్‌తో పాటు, చరిత్రకు సంబంధించిన పుస్తకాలు కూడా చదవాలి. మీ స్కూల్‌లో లైబ్రరీ ఏర్పాటు చేస్తాం. అన్ని బుక్స్ అందజేస్తాం. మీకు కావాల్సిన ప్రతి సౌకర్యాన్ని కల్పిస్తాం. ప్రతిరోజు విద్యార్థిని లైబ్రరీకి వెళ్లాలి. మీకు నచ్చిన పుస్తకం చదవాలి. తల్లిని, తండ్రిని, గురువులను జీవితాంతం మరవకూడదని మన సంస్కృతి చెబుతోంది. మీరంతా దాన్ని పాటించాలి. మీ పాఠశాలను, కాలేజీని మీరు ఓన్ చేసుకోవాలి. ఈ సమాజంలో మీరు కూడా భాగమేనని గుర్తుంచుకోవాలి. మీరు ఎదిగిన తర్వాత సమాజానికి తమ వంతు సాయం చేయాలని మంత్రి విద్యార్థులకు ప్రసంగంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జోగిపేట ఆర్డీవో పాండు, మున్సిపల్ కమిషనర్ తిరుపతి,మార్క్ఫెడ్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మక్త జగన్మోహన్ రెడ్డి, జోగిపేట మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్ కుమార్,కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, హరికృష్ణ గౌడ్, రంగ సురేష్, చందర్ నాయక్, పైతర గారి దుర్గేష్, పార్టీ మండల అధ్యక్షులు బండారు శివరాజు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాకూరి వెంకటేశం, పట్లోళ్ల ప్రవీణ్ కుమార్, రాములు, కార్యకర్తలు, ఆయా గురుకులాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ కంఠం సర్టిఫికెట్లు మంజూరు చేయాలి...

## : బిజెపి నాయకులు



కుత్బుల్లాపూర్, నవంబర్ 14,(వుదయం ప్రతినిధి ),గండిమైసమ్మ దుండిగల్ మండల%శీ% దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో బౌరంపేట్, మల్లంపేట్, దుండిగల్, గాగిల్లాపూర్, బహదూర్ పల్లి, డి పోచంపల్లి, శంబిపూర్, నాగులూరు గ్రామాల గ్రామ ఖంఠంలోని ప్రజలు తాతలనాటి నుండి నివాసం ఉంటున్నరాని మారిన పరిస్థితులు బట్టి ప్రస్తుతం ఇంటి నిర్మాణం చేసుకోవాలన్నా, లోన్ తీసుకోవాలన్నా, అమ్మకాలు కొనుగోలు చేయాలన్న, తల్లిదండ్రులను కోల్పోయిన వారు వారసుల పేరు మార్చుకోవాలన్న విషయంలో గ్రామకంఠం సర్టిఫికెట్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామాలలో రెవెన్యూ మేళా ఏర్పాటు చేసి ఇల్లు, ఇంటి స్థలం సర్వే చేసి వెంటనే గ్రామ కంఠం సర్టిఫికెట్లు మంజూరు చేయగలని ఎమ్మార్వో కు బిజెపి నాయకులు వినతి పత్రము అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గ్రామ పంచాయతి, ప్రస్తుతం మున్సిపాలిటీ త్వరలో జిహెచ్ఎంసి లో విలీనం ఐతే ప్రజలు ఇంకా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని, ప్రజల సమస్యను దృష్టిలో పెట్టుకొని వెంటనే చర్యలు తీసుకోవాలని కుత్బుల్లాపూర్ దుండిగల్ మున్సిపాలిటీ బిజెపి పార్టీ తరఫున కోరుతున్నామని తెలిపారు.

ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు జిల్లా ఇన్చార్జ్, అధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, జిల్లా కోశాధికారి పీసరి కృష్ణారెడ్డి, దుండిగల్ మున్సిపల్ అధ్యక్షులు ఏ మల్లేష్ యాదవ్, బౌరంపేట్ బిజెపి నాయకులు ఆర్ నరసింహ చారి, డి ప్రభాకర్ రెడ్డి, డి సీతారాం రెడ్డి, మల్లంపేట్ బీజేపీ నాయకులు ఎంబరి ఆంజనేయులు, బీజేపీ నాయకులు ఆకుల విజయ్, భాను గౌడ్, యశ్వంత్ పటేల్, తండా గాగిల్లాపూర్ బీజేపీ నాయకులు రోజా, వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ (వుదయం ప్రతినిధి)డోర్నకల్ పట్టణంలో బ్రిలియంట్ హై స్కూల్ కరస్పాండెంట్ వకంతుల అప్పారావు ఆధ్వర్యంలో, ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు నిర్వహించారు.. చిల్డ్రన్స్ డే సందర్భంగా నాలుగు రోజుల పాటు స్కూల్ విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు... చివరి రోజున స్కూల్ విద్యార్థుల తల్లితండ్రుల సైతం ఆటలు పోటీలో పెట్టి ఉత్తైజం పరిచారు... అనంతరం స్కూల్ ఆవరణంలో భారతదేశంలో ఉన్న వివిధ రాష్ట్రాల సంస్కృతి సంప్రదాయలు వారు ధరించే దుస్తులను వేషధారణ విద్యార్థులు వేసి అలరించారు..ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ వకంతుల అప్పారావు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో పోటీ భావాన్ని పెంపొందించిందికు చిల్డ్రన్స్ డే సందర్భంగా నాలుగు రోజులపాటు క్రీడలు నిర్వహించామన్నారు... క్రీడల్లో విద్యార్థులు క్రీడాస్పూర్తిని అలవరచుకొని ప్రతి ఓటమి నుంచి పాఠాలు నేర్చుకొని తదుపరి పోటీలో గెలుపు సాధించేందుకు ప్రయత్నించాలని అన్నారు ..విద్యార్థి దశ ఎన్నటికీ మర్చిపోలేనిదని స్కూల్ లైఫ్ లో జరిగిన విషయాలు తీపి జ్ఞాపకాలని చెప్పారు.. ఇంకా భారతదేశంలో ఉన్న సంస్కృతి





సంప్రదాయాలు అక్కడి ప్రజలు ధరిస్తున్న దుస్తులు విద్యార్థులకు తెలియజేయాలని విద్యార్థులకు వివిధ వేషధారణలో చూపెట్టామని పేర్కొన్నారు... ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం అఫ్సర్ బేగం, టీచర్లు శీను ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ అఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ నిర్ధారణ పరీక్షలు.




కరీంనగర్ టౌన్ నవంబర్ 14 (వుదయం)ప్రపంచ మధుమేహ నివారణ దినోత్సవం పురస్కరించుకొని లయన్స్ క్లబ్ అఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో శాతవాహన యూనివర్సిటీ చౌరస్తాలో ఉచిత మధుమేహం నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా18,19 డివిజన్ కార్పొరేటర్లు సుధగోని మాధవి కృష్ణగౌడ్ మరియు ఏదుల్ల రాజశేఖర్ పాల్గొన్నారు వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వారు అందిస్తున్న సేవలు చాలా అభినందనీయం, అవసరం ఉన్నవారికి అందడం ఎంతో ముదావహం. మధుమేహం ఉన్నవారు మిత ఆహారం వ్యాయామం యోగ మెడిటేషన్ చేయాలని రోజు ఉదయం నడక ప్రారంభించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మానువాడ శంకర్, ఫాస్ట్ ప్రెసిడెంట్ అజయ్ కుమార్, ఫస్ట్ వైజ్ ప్రెసిడెంట్ పాశం నరసింహారెడ్డి, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ చెల్పూరి రాములు, డైరెక్టర్ బిరుదుల ప్రవీణ్, అడ్వకేట్ మురళి, క్లబ్ సభ్యులు, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం వల్ల చాలా మందికి ఉపయోగపడుతుందని వాకర్స్ అభిప్రాయం తెలియజేసిననారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన డి ఆర్ డి ఎ పి డి



రాయపర్తి నవంబర్ 14 (వుదయం ప్రతినిధి ) : మండలం కేంద్రంతో పాటు రాగన్న గూడెం ఐకెపి కొనుగోలు కేంద్రాలను వరంగల్ డి ఆర్ డి ఎ పిడి కౌశల్య దేవి సందర్శించి రైతులకు సెంటర్ ఇన్చార్జిలకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ప్రతి రైతు దాన్యమును తప్పకుండా ప్యాడి క్లీనర్ ద్వారా క్లీన్ చేయాలని దానికి రైతులందరూ సహకరించగలరని , సెంటర్ కమిటీ మెంబర్స్ కూడా మాచర్ వచ్చిన ధాన్యమును ఎమ్మటే కాంటాలు వేసి మిల్లుకు పంపించాలని సూచించారు. ఈ సందర్శనలో డీపీఎం భవాని సీసీలు యాదగిరి ,దేవేంద్ర ,వివోఏలు యాకయ్య మయూరి హసీనా నవల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్





## నవంబర్ 15న బ్యాంకులు స్టాక్ మార్కెట్‌లు పని చేయవు

గురునానక్ జయంతి సందర్భంగా ఈ వారం పనిదినాల్లో దేశంలోని అనేక బ్యాంకులకు సెలవులు ఉండబోతున్నాయి. విశేషమేమిటంటే.. ఈ రోజు కూడా స్టాక్ మార్కెట్‌కు సెలవు. నవంబర్ 15 శుక్రవారం నాడు స్టాక్ మార్కెట్, బ్యాంకులకు ఈ వారం సెలవులు ఉండబోతున్నాయి. కార్తీక పూర్ణిమ, గంగా దసరా (గంగాస్నన్) కూడా నవంబర్ 15న ఉన్నాయి. అయితే గురునానక్ జయంతి కారణంగా సెలవు ప్రకటించారు. ఏ నగరాలు, రాష్ట్రాల్లో బ్యాంకులు మూతపడతాయంటే నవంబర్ 15న మహారాష్ట్ర, మిజోరం, మధ్యప్రదేశ్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, చండీగఢ్, నాగాలాండ్, ఉత్తరాఖండ్, అరుణాచల్ ప్రదేశ్, హైదరాబాద్, జమ్మూ, తెలంగాణ, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, న్యూఢిల్లీ, ఛత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్, శ్రీనగర్ బ్యాంకులు సెలవులు ఉండబోతున్నాయి. ఈ నగరాలు, రాష్ట్రాల పౌరులు బ్యాంకులు లేదా బ్యాంకు శాఖలలో పని ఉంటే తర్వాత రోజు అంటే నవంబర్ 16వ తేదీ శనివారం చేసుకోవచ్చు. ఆ రోజు బ్యాంకులు పని చేస్తాయి. ఈ శుక్రవారం అంటే నవంబర్ 15న స్టాక్ మార్కెట్‌కు సెలవు ఉంటుంది. బీఎస్ఈ, ఎన్ఎస్ఈ ఎక్స్ఛేంజీలలో ట్రేడింగ్ ఉండదు. ఇది కాకుండా, కమోడిటీ మార్కెట్, కరెన్సీ మార్పిడికి సంబంధించిన పనులు కూడా మూసివేయబడతాయి. దీని తరువాత, స్టాక్ మార్కెట్‌లో వరుసగా శని, ఆదివారం అంటే 16-17 నవంబర్‌లో వారాంతపు సెలవులు ఉంటాయి. మొత్తంగా చూస్తే 15,16,17 వరుసగా స్టాక్ మార్కెట్ మూడు రోజులు మూసివేయబడుతుంది. బ్యాంకులకు సెలవుల జాబితాలో నవంబర్ 15వ తేదీని రిజర్వ్ బ్యాంక్ ఇప్పటికే సెలవు దినంగా ప్రకటించింది. సిక్కుల మొదటి గురువు కార్తీక మాసంలోని శుక్ల పక్ష పౌర్ణమి రోజున జన్మించారు. ఈ రోజును గురునానక్ దేవ్ జయంతిగా జరుపుకుంటారు. బుధవారం, 20 నవంబర్ 2024న మహారాష్ట్రలోని బ్యాంకులకు సెలవు ఉంటుంది. స్టాక్ మార్కెట్‌లో కూడా సెలవు ఉంటుంది. ఈ రోజున మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. ప్రజలు తమ ఓటు వేయడానికి పూర్తి సమయం పొందేందుకు, రాష్ట్రంలో సెలవు ప్రకటించారు.

## మస్క్ వేలకోట్ల వ్యాపార రహస్యం ఇదే..

ఎవరికి వారుగా ఉంటే విజయం సాధించే అవకాశం ఉండదు. ఐకమత్యంగా ఉంటే గెలుపులను సొంతం చేసుకోవచ్చు. వెనుకటి కాలంలో ఓ రాజు మంచానపడ్డాడు. రాజ్యం ఎవరికి ఇవ్వాలనే సందిగ్ధం ఆయనను వెంటాడుతూనే ఉంది. అయితే తన కుమారులకు ఒక పరీక్ష పెట్టాలనుకున్నాడు. అడవికి వెళ్లి పది కర్రలు తీసుకురమ్మని చెప్పాడు. అందులో ఐదు కర్రలు ఒక్కొక్కరికి ఒక్కోటి ఇచ్చాడు. వాటిని విరగొట్టమని చెప్పాడు. ఆ కుమారులు కూడా అలానే చేశారు. ఈసారి ఐదు కర్రలను ఒక కట్టగా కట్టి వారికి ఇచ్చాడు. విరగొట్టమని చెప్పాడు.. అది సాధ్యం కాలేదు..” నేను ఇప్పుడు మంచం లో పడ్డాను. ఎంతకాలం బతుకుతానో తెలియదు. మీరు నాకు ఐదుగురు కుమారులు. మీరు అందరూ నాకు సమానమే. మీరు ఐకమత్యంగా ఉంటే ఎవరు మిమ్మల్ని ఏమీ చేయలేరు. మీరు ఎవరికి వారుగా ఉంటే మాత్రం కష్టం. అది మీకు, రాజ్యానికి కూడా” అని ఆ రాజు ఉద్బోధించారు. ఆ తర్వాత ఆ ఐదుగురు ఐకమత్యంగా ఉండడం మొదలుపెట్టారు. రాజ్యాన్ని మరింతగా విస్తరించారు. పురాణ కాలంలో అంటే అలా జరిగింది.. నేటి కమర్షియల్ రోజుల్లో అది సాధ్యం కాదు. అలా ఉండడం వీలుకాదు. అయితే కొందరు వ్యాపారులు మాత్రం సంయుక్త సిద్ధాంతాన్ని పాటిస్తున్నారు. స్థూలంగా చెప్పాలంటే దానిని ప్రిన్సిపు ల్ ఆఫ్ కంబైండింగ్ అంటారు. దీని ప్రకారం ఎలాంటి విపత్తునైన ఎదుర్కోవచ్చు. వ్యాపారాన్ని విస్తరించవచ్చు. ఈ



సిద్ధాంతాన్ని ప్రస్తుతం ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ అమల్లో పెట్టాడు విజయం సాధించాడు. ఇటీవల అమెరికా ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్ విజయం సాధించారు. ఆయన విజయంలో టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కీలకపాత్ర పోషించారు. ట్రంప్ ఎన్నికల ప్రచారం కోసం 130 మిలియన్ డాలర్ల సహాయం అందించారు. ఇప్పుడు ట్రంప్ ప్రభుత్వంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. వాస్తవానికి టెస్లా అధినేత మస్క్ ప్రపంచ కుబేరుడు కావడానికి ముందు.. ఒక మామూలు ఎలక్ట్రానిక్ కార్ల తయారీదారు. ఆయన దగ్గర టెక్నాలజీ మాత్రమే ఉంది. కార్లను తయారుచేసే పెద్ద పెద్ద ప్లాంట్లు లేవు. అమెరికాలో పేరుపొందిన కార్ల తయారీ సంస్థ ఫోర్డ్ కంపెనీని మస్క్ గతంలో సంప్రదించారు. అప్పట్లో ఆ కంపెనీ నష్టాల్లో ఉంది.

## స్టాక్ మార్కెట్లో విధ్వంసం..

వరుసగా రెండు రోజులుగా స్టాక్ మార్కెట్‌లో క్షీణత కారణంగా ఇన్వెస్టర్లు దాదాపు రూ.12 లక్షల కోట్ల మేర నష్టపోయారు. మరోవైపు, నవంబర్ నెల మొత్తం గురించి మాట్లాడుకుంటే.. ఇన్వెస్టర్ల సంపద రూ.14 లక్షల కోట్లకు పైగా తగ్గింది. సెన్సెక్స్ , నిఫ్టీ రెండూ దాదాపు రెండు వారాల్లో రెండు శాతానికి పైగా పడిపోయాయి. నిఫ్టీలో భారీ క్షీణత కనిపించింది. గత రెండు రోజులుగా స్టాక్ మార్కెట్‌లో దాదాపు



రెండు శాతం క్షీణించింది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రూపాయి రికార్డు స్థాయిలో పతనం, విదేశీ పెట్టుబడిదారుల ఉపసంహరణ, ద్రవ్యోల్బణం పెరుగుదల వార్తల తర్వాత స్టాక్ మార్కెట్‌లో పెద్ద క్షీణత కనిపించింది. స్టాక్ మార్కెట్ రాబోయే రోజుల్లో క్షీణతను చూడవచ్చని నిపుణులు చెబుతున్నారు. డాలర్ ఇండెక్స్ పెరగడం, స్టాక్ మార్కెట్ నుండి ఎఫ్ఐఐల ఉపసంహరణ రూపాయి పతనానికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు. మార్కెట్ మరోసారి రూ.75 వేల స్థాయికి రావచ్చు. స్టాక్ మార్కెట్‌లో ఎలాంటి క్షీణత కనిపించిందో ఈ కథనంలో తెలుసుకుందాం. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రధాన సూచీ సెన్సెక్స్ 1.25 శాతం లేదా 984.23 పాయింట్ల క్షీణతతో 77,690.95 పాయింట్ల వద్ద ముగిసింది. ట్రేడింగ్ సెషన్‌లో సెన్సెక్స్‌లో సుమారు 1100 పాయింట్ల పతనమైంది. సెన్సెక్స్ 77,533.30 పాయింట్ల కంటే దిగువ స్థాయికి వచ్చింది. మంగళ, బుధవారాలు కలిపి పతనాన్ని పరిశీలిస్తే.. సెన్సెక్స్ 1832 పాయింట్ల పతనాన్ని చవిచూసింది. మొత్తం నవంబర్ నెలలో, సెన్సెక్స్ 1,724.92 పాయింట్లు పడిపోయింది. అంటే నవంబర్ నెలలో సెన్సెక్స్ 2.17 శాతం పడిపోయింది. మరోవైపు, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రధాన సూచీ నిఫ్టీ 1.36 శాతం లేదా 324.40 పాయింట్ల క్షీణతతో 23,559.05 పాయింట్ల వద్ద ముగిసింది

## పెరగనున్న కూరగాయల ధరలు



దేశంలో ఈసారి వచ్చిన పెళ్లిళ్ల సీజన్‌లో కూరగాయల ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో పెళ్లిళ్లు చేసుకునే వారు వంటల కోసం ఎక్కువ ఖర్చు చేయాల్సి వస్తుందని అంటున్నారు. ఇప్పటికే కిరాణా సామాగ్రి, ఆయిల్ ధరలు కూడా చాలా పెరిగాయి. ఎందుకంటే ఇటీవల వచ్చిన నివేదికలో రిటైల్ ద్రవ్యోల్బణం భారీగా పెరిగింది. భారతదేశ రిటైల్ ద్రవ్యోల్బణం ఆగస్టులో 5.49 శాతం నుంచి అక్టోబర్‌లో 14 నెలల గరిష్ట స్థాయి 6.21 శాతానికి పెరిగింది. పెరుగుతున్న కూరగాయల ధరల నేపథ్యంలో ఆహార ద్రవ్యోల్బణం గత నెలలో 9.2 శాతం నుంచి 10.87 శాతానికి చేరుకుంది. అయితే దీనికి ప్రధాన కారణం కూరగాయల ధరలు 42.18 శాతం పెరగడమేనని నిపుణులు అంటున్నారు. పచ్చికూరగాయల ధరలు గతం కంటే స్వల్పంగా తగ్గాయి. కానీ వెల్లుల్లి, బంగాళదుంప వంటి తదితర ధరలు మాత్రం నిలకడగా ఉన్నాయి. ఇవి మరికొన్ని రోజుల్లో మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి. ఇదే సమయంలో డ్రైఫ్రూట్స్ ధరలు కూడా పెరగడం విశేషం. ఇక బంగారం ధరల విషయానికి వస్తే పెళ్లిళ్ల సీజన్ ఉన్న నేపథ్యంలో అనేక మంది ముందే బుక్ చేసుకున్నారు. ఈ క్రమంలో వీటి ధరలు గతంలో కంటే తగ్గే ఛాన్స్ ఉందని చెబుతున్నారు. దీపావళి నాటికి కిలో వెండి ధర రూ. 99 వేలకు చేరుకోగా, 10 గ్రాముల బంగారం ధర రూ. 82-83 వేలకు చేరుకుంది. ప్రస్తుతం వెండి ధర కిలో రూ. 90-91 వేలకు తగ్గగా, బంగారం ధర కూడా 10 గ్రాములు రూ.78 వేల స్థాయికి చేరుకుంది. అందువల్ల తగ్గిన రేట్ల ప్రయోజనం ముందుగా కొనుగోలు చేసిన వారికి లభించలేదని చెప్పవచ్చు. అయితే మరికొన్ని రోజుల్లో బంగారం ధరలు మాత్రం పెరిగే అవకాశం లేదని పలువురు చెబుతుండగా, మరికొంత మంది మాత్రం పెరుగుతాయని అంటున్నారు.

## ఐసీఐసీఐ క్రెడిట్ కార్డు యూజర్లకు అలెర్ట్..

**ఆ కీలక చార్జీల సవరణ**

ఐసీఐసీఐ బ్యాంకు నవంబర్ 15, 2024 నుంచి వర్తించే క్రెడిట్ కార్డ్ హోల్డర్‌లకు బ్యాంక్ తన కొత్త ఛార్జీలను ప్రకటించింది. ఆలస్య చెల్లింపులు, ఇంధన చెల్లింపులు, యుటిలిటీ చెల్లింపులతో సహా ఛార్జీలను బ్యాంక్ సవరించింది. కొత్త మార్గదర్శకాలలో, ఇంధన లావాదేవీల మొత్తం రూ. 50,000 దాటితే లావాదేవీలో 1 శాతాన్ని బ్యాంకు వసూలు చేస్తుంది. అలాగే క్రెడిట్ కార్డ్‌ని ఉపయోగించి నేరుగా పాఠశాల, కళాశాల లేదా ఏదైనా అంతర్జాతీయ చెల్లింపు చేసినట్లయితే బ్యాంక్ ఛార్జీ విధించదు. కానీ ఏదైనా అనధికారిక లేదా థర్డ్-పార్టీ గేట్‌వే ద్వారా చెల్లింపు జరిగితే బ్యాంక్ ఛార్జ్ విధిస్తుంది. రూ. 50,000 కంటే ఎక్కువ యుటిలిటీ చెల్లింపు లావాదేవీల కోసం లావాదేవీ మొత్తంలో 1 శాతం రుసుము వసూలు చేస్తారు.



బ్యాంకు శాఖలలో నగదు చెల్లింపుపై రుసుములు, ఇంధన సర్‌చార్జిలు, అద్దె-చెల్లింపు ఎంపికలు వంటి అనేక లావాదేవీల కోసం ఎటువంటి మార్పులు చేయలేదు. అలాగే మీరు ఐసీఐసీఐ బ్యాంక్ బ్రాంచ్‌లలో ఒకదానిలో క్రెడిట్ కార్డు బిల్లును నగదు రూపంలో చెల్లింపు చేసినప్పుడు బ్యాంక్ రూ. 100 వసూలు చేస్తుంది. అలాగే ఇందన లావాదేవీలు చేసినప్పుడు మీరు లావాదేవీ విలువలో 1 శాతం లేదా రూ. 10, ఏది ఎక్కువైతే అది సర్‌ఛార్జ్‌గా చెల్లించాల్సి ఉంటుంది. అయితే, మీరు ఇంధన లావాదేవీల కోసం మీ అమెజాన్ పే కార్డ్‌ని ఉపయోగిస్తే ఈ సర్‌ఛార్జ్ పూర్తిగా మినహాయిపన్నిస్తారు. అలాగే ఆఫ్-యూస్ టెర్మినల్‌లో ఇంధనాన్ని కొనుగోలు చేస్తే, సర్‌ఛార్జ్ రివర్సల్‌లో వస్తువులు, సేవల పన్ను ఉండదని గమనించాలని బ్యాంకింగ్ రంగ నిపుణులు చెబుతున్నారు.

## జియో కస్టమర్స్‌కు బంపర్ ఆఫర్..

దేశంలోని ప్రముఖ టెలికాం కంపెనీ రిలయన్స్ జియో తన వినియోగదారుల కోసం అనేక ప్లాన్‌లను అందిస్తోంది. కంపెనీ పోర్ట్‌ఫోలియో కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా విభిన్న ప్రయోజనాలతో కూడిన ప్లాన్‌లను కలిగి ఉంది.ఇప్పుడు వినియోగదారుల సౌలభ్యం కోసం కంపెనీ కొత్త డేటా ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. ఈ ప్లాన్‌లో పరిమిత సమయం వరకు హై స్పీడ్ ఇంటర్నెట్ డేటా వినియోగదారులకు అందించబడుతుంది. జియో తాజా ప్లాన్ గురించి తెలుసుకుందాము. జియో ఈ ప్రీపెయిడ్ ప్లాన్ రూ.11. ఇది అధికారిక వెబ్‌సైట్‌లో జాబితా చేయబడింది. ఈ ప్లాన్‌లో, వినియోగదారులకు 1 గంట పాటు హై స్పీడ్ ఇంటర్నెట్ అపరిమిత డేటా అందించబడుతుంది. తక్కువ సమయంలో




ఎక్కువ డేటా అవసరమయ్యే కస్టమర్లకు ఈ ప్లాన్ ఉత్తమమైనది. ఈ ప్లాన్‌లో, వినియోగదారులు అధిక వేగంతో 10 G B డేటాను పొందుతారు. 10 G B డేటా అయిపోయిన తర్వాత వేగం తగ్గుతుంది. జియో కొత్త డేటా ప్లాన్ రూ.11 ధరతో ప్రారంభించబడింది. ఈ ప్లాన్‌లో కస్టమర్‌లు 1 గంట వాలిడిటీని పొందుతారు. ఈ ప్లాన్ కోసం జియో వినియోగదారుల బేస్ ప్లాన్ ఇప్పటికే యాక్టివ్‌గా ఉండటం అవసరం. ఈ ప్లాన్‌లో, వినియోగదారులు 10 G B డేటాను పొందుతారు. అయితే, వినియోగదారులు ఈ డేటాను కేవలం ఒక గంటలో ఉపయోగించాల్సి ఉంటుంది. ఈ ప్లాన్ కొన్ని భారీ ఫైల్‌లు లేదా గేమ్‌లను డౌన్‌లోడ్ చేసేటప్పుడు వినియోగదారులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. జియో రీఛార్జ్ పోర్ట్‌ఫోలియోలో మరిన్ని డేటా ప్లాన్‌లు ఉన్నాయి. జియోతో పాటు ఎయిర్టెల్, ఇతర టెలికాం కంపెనీలు కూడా వినియోగదారులకు డేటా ప్లాన్‌లను అందిస్తున్నాయి.

p6

క్రిప్టో కరెన్సీ మార్కెట్‌కు సరికొత్త ఊపు..

అగ్ర రాజ్యం అమెరికాకు డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైన తర్వాత క్రిప్టో కరెన్సీ మార్కెట్‌కు మంచిరోజులు వచ్చాయి. నవంబర్ 5 అధ్యక్ష ఎన్నికల ఫలితాల తర్వాత బుధవారం ప్రముఖ క్రిప్టో కరెన్సీ బిట్ కాయిన్ విలువ 90,000 డాలర్లకు చేరుకుంది.సరికొత్త ఆల్‌టైం రికార్డు గరిష్ఠాన్ని నమోదు చేసింది. భవిష్యత్‌లో బిట్ కాయిన్ సరికొత్త గరిష్ఠాలను తాకనుందని క్రిప్టో మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి. అమెరికాను క్రిప్టో రాజధానిగా మారుస్తానని ట్రంప్ హామీ ఇచ్చారు. అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరిగిన రోజు నుంచి ఇప్పటివరకు బిట్‌కాయిన్ విలువ 25 శాతానికి పైగా పుంజుకుంది. మరో క్రిప్టో కరెన్సీ ఈథర్ ఏకంగా 30 శాతం ఎగబాకింది. అమెరికాను క్రిప్టోల రాజధానిగా తీర్చిదిద్దుతానని, బిట్‌కాయిన్‌ల వ్యూహాత్మక నిల్వలను ఏర్పాటు చేస్తానని ఎన్నికల ప్రచారంలో ట్రంప్ ప్రకటించారు. అంతేకాదు ఎన్నికల ప్రచార కార్యక్రమాలకు అవసరమైన విరాళాలను క్రిప్టోల్లోనూ స్వీకరించారు. ట్రంప్ సానుకూల వైఖరితో ఈ వర్చువల్ కరెన్సీల విలువ మున్ముందు మరింత పెరగవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

# జాతీయం - అంతర్జాతీయం

## రాజ్యాంగ రక్షణకు ఓటు వేయండి



న్యూఢిల్లీ : నేడు జారండ్ తొలివిడత అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ దశలో 43 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో హక్కులను కాపాడుకోవడానికి, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి ఓట్లు వేయాలని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అలాగే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా కూడా ఎన్నికల్లో ఇండియా బ్లాక్ పార్టీలకు ఓటువేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. 'జారండ్ సోదర, సోదరీమణులారా ఈరోజు రాష్ట్రంలో అసెంబ్లీ తొలివిడత ఎన్నికలు జరుగుతున్నాయి. మీ హక్కులను కాపాడుకునేందుకు, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు ఓటు వేయాలని నేను ఓటర్లందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు ఇండియా బ్లాక్‌కు ఓటువేయండి. ఎన్నికలకు ముందు ఇండియా బ్లాక్ ప్రకటించిన ఏడు హామీలు మీ జీవితంలో శ్రేయస్సును తెస్తాయి. జల్ - జంగిల్ - జమీన్ (నీరు, అడవి, భూమి)ను ఇండియా బ్లాక్ రక్షిస్తుంది. సామాజిక న్యాయాన్ని బలోపేతం చేస్తుంది' అని రాహుల్‌గాంధీ ఎక్స్‌లో పోస్టు చేశారు. 'గిరిజనుల గౌరవం కోసం.. జార?ండ్ ఆత్మగౌరవం కోసం మీరు ఓటు వేయండి. ఈ ప్రజాస్వామ్య పండుగలో పాల్గొని ఓటు వేసి ఇండియా బ్లాక్‌ని గెలిపించండి' అని కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

## గాజాపై బైడెన్‌తో ఎక్కువసేపు చర్చించా



ఇజ్రాయెల్-గాజా యుద్ధంపై తాను, అధ్యక్షుడు జోబైడెన్‌తో చర్చించినట్లు అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. అధికార బదలాయింపులో భాగంగా వీరిద్దరూ బుధవారం శ్వేతసౌధంలో భేటీ అయ్యారు. ఈ భేటీపై తొలుత అమెరికా ఎన్ఎస్ఏ జాక్ సులివాన్ మాట్లాడుతూ బందీల విడుదల ఒప్పదం కుదిరేందుకు కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉండాలని ట్రాన్సిషన్ టీమ్‌కు సంకేతాలు పంపినట్లు వెల్లడించారు. తమ కార్యవర్గం చివరి రోజు వరకు హమాస్ నుంచి బందీలను విడుదల చేసేందుకు పనిచేస్తుందని పేర్కొన్నారు. మరోవైపు భేటీ అనంతరం ట్రంప్ విలేకరులతో మాట్లాడుతూ.. బైడెన్ ఎక్కువసేపు మధ్యప్రాశ్చ్యం గురించే చర్చించారని పేర్కొన్నారు. ''నేను ఆయన అభిప్రాయాలు తెలుసుకోవాలనుకొన్నాను. ప్రస్తుతం పరిస్థితి ఎక్కడ ఉంది.. ఆయన ఏమనుకుంటున్నారో చెప్పాలని కోరాను. ఆయన సానుకూలంగా స్పందించారు. కానీ, ఈ భేటీకి సబంధించిన ప్రకటనను మాత్రం శ్వేతసౌధం విడుదల చేయకపోవడం గమనార్హం. జులైలో జరిగిన రిపబ్లికన్ నేషనల్ కన్వెంన్షన్‌లో ట్రంప్ మాట్లాడుతూ 'గాజాలో బంధించిన అమెరికన్లను విడుదల చేకపోతే.. తగిన మూల్యం చెల్లించక తప్పదు' అని హెచ్చరించిన విషయం తెలిసిందే. మరోవైపు ట్రంప్-బైడెన్ భేటీ నేపథ్యంలో గాజాలో బందీలుగా ఉన్న అమెరికన్ల కుటుంబసభ్యులు ఎన్ఎస్ఏ జాక్‌సులివాన్‌తో భేటీ అయ్యారు. ట్రంప్ శ్వేతసౌధంలోకి అడుగుపెట్టేవరకు వేచి చూడకుండా.. ఇరు కార్యవర్గాలు కలిసి డీల్‌పై పనిచేయాలని ఓ బందీ తండ్రి జోనాథన్ కోరారు. జనవరి 20 వరకు గాజాలో బందీలు బతికుండే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రస్తుతం గాజాలో 101 మంది బందీలుగా ఉన్నట్లు అంచనా. వీరిలో కొందరు అమెరికన్లు ఉన్నారు.

## ఈ ప్రశ్నలకు సమాధానాలివ్వండి



న్యూఢిల్లీ : బీహార్ పర్యటన సందర్భంగా ప్రధాని మోడీకి కాంగ్రెస్ ప్రతినిధి జైరాం రమేష్ పలు ప్రశ్నలు సంధించారు. దర్భంగాలో ఎయిమ్స్ ఎందుకు ఆలస్యమైందని ప్రశ్నించారు. ఈ ఆలస్యంపై నాన్ బయోలాజికల్ పిఎం సమాధానమిస్తారా, మైథిలీ భాషను బిజెపి ఎందుకు నిర్లక్ష్యం చేసిందని, ముజఫర్‌పూర్, పూర్నియా, లేదా భగల్‌పూర్‌లకు హామీ ఇచ్చిన విమానాశ్రయం ఎక్కడ ఉందని ప్రశ్నించారు. బుధవారం ప్రధాని మోడీ బీహార్‌లోని దర్భాంగాలో పర్యటించడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నారు. ఈ సందర్భంగా పై ప్రశ్నలకు సమాధానమివ్వాలని ఎక్స్‌లో పేర్కొన్నారు. 2015-16 కేంద్ర బడ్జెట్‌లో అప్పటి ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ దర్భాంగాలో ఎయిమ్స్‌ను ప్రకటించారు. అప్పటి నుండి స్థానికులు ఆస్పత్రి కోసం ఎదురుచూస్తున్నారు. కానీ పని ప్రారంభం కావడానికి తొమ్మిదేళ్లు పట్టిందని జైరాం రమేష్ ఎక్స్‌లో పేర్కొన్నారు. తమ గొప్ప కోసం కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తే, బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ పన్నాగాలతో ఆలస్యమైందని ఎద్దేవా చేశారు. మైథిలీ అనేది షెడ్యూల్ చేయబడిన భాష. ఇది రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్‌లో చేర్చబడింది. 1968లో అధికారిక భాషా తీర్మానానికి కట్టుబడి ఉంది. పదేళ్ల పాటు కేంద్రంలో, 13 ఏళ్ల పాటు బీహార్‌లో అధికారంలో ఉన్న బిజెపి ఈ తీర్మానాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. 2015లో ప్రధాని మోడీ ముజఫర్‌పూర్, పూర్నియా లేదా భగల్‌పూర్‌లలో విమానాశ్రయం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఆరేళ్లు, మూడు సార్లు నితీష్‌కుమార్ యూటర్న్‌ల తర్వాత కూడా ఆయన ప్రభుత్వం హామీని నెరవేర్చలేదని అన్నారు. భారతీయ జుమ్లా పార్టీ హయాంలో బీహార్ ప్రజలకు లభించినవన్నీ ఉత్తుత్తి వాగ్దానాలేనని ఎద్దేవా చేశారు. 2021లో చేపట్టాల్సిన జనగణనను ఇప్పటికైనా ముందుకు తీసుకువెళ్తారా అని ప్రశ్నించారు. 2021కే దశాబ్ద కాలం గడిచిందని, అయినా ఇప్పటికీ కులగణన చేపట్టలేదని, ఒకవేళ కులగణనను ప్రధాని విభజనగా భావిస్తున్నారా అని ప్రశ్నించారు. ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిరిజర్వేషన్లపై ఏక్షపక్షమైన 50 శాతం పరిమితిని తొలగించడానికి నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటారా అని నిలదీశారు.

## త్వరలో భారతీయ భాషల్లో వైద్య విద్య: ప్రధాని మోడీ



పాట్నా : త్వరలోనే హిందీ సహా పలు భారతీయ భాషల్లో వైద్య విద్య అందుబాటులోకి వస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా లక్ష మెడికల్ సీట్లను జోడించామని..రాబోయే ఐదేళ్లలో మరో 75 వేల మెడికల్ సీట్లు అందుబాటులోకి తీసుకొస్తామని వైద్య విద్యార్థులకు ప్రధాని హామీ ఇచ్చారు. దేశంలో 1.5 లక్షలకు పైగా ఉన్న 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు' బడుగు బలహీనవర్గాలకు మెరుగైన సేవలందిస్తున్నాయని తెలిపారు. దేశంలో దాదాపు నాలుగు కోట్ల మంది ప్రజలు దీని ద్వారా ప్రయోజనం పొందుతున్నారన్నారు. బీహార్‌లోని దర్భంగాలో నిర్వహించిన సభలో ప్రధాని ప్రసంగించారు. అలాగే, దర్భంగాలో ఎయిమ్స్‌కు ప్రధాని శంకుస్థాపన చేసి, రూ.12,100 కోట్ల విలువైన ప్రాజెక్టులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్‌ని ప్రధాని కొనియాడారు. ఆటవిక రాజ్యంగా ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారన్నారు. కాగా, ఈ సభలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. నీతీష్‌కుమార్ ప్రధాని పాదాలకు నమస్కరించేందుకు ప్రయత్నించారు. అయితే నితీష్‌ను మోడీ నిలువరించారు. కాగా, మోడీ పాదాలకు నీతీశ్ నమస్కరించేందుకు ప్రయత్నించడం ఈ ఏడాదిలో ఇది మూడోసారి కావడం గమనార్హం. జూన్‌లో పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ప్రధానిని కలిసిన సందర్భంలోనూ, అంతకుముందు లోక్‌సభ ఎన్నికల సమయంలోనూ నవాదాలో నిర్వహించిన ఓ సభలో ప్రధాని పాదాలను తాకడానికి నితీష్ ప్రయత్నించారు.





## సంపన్న దేశాల వాటా పెరగాలి

బాకూ : పేద, వర్ధమాన దేశాలకు సంపన్న దేశాల నుండి సమానమైన ఆర్థిక తోడ్పాటు అందాలని వర్ధమాన దేశాలు పిలుపిచ్చాయి. ఇక్కడ జరుగుతున్న వాతావరణ మార్పులపై చర్చల్లో భాగంగా భావసారూప్య వర్ధమాన దేశాల గ్రూపు నుండి భారత్ ఈ మేరకు విజ్ఞప్తి చేసింది. అభివృద్ధి చెందిన దేశాలు పేద, వర్ధమాన దేశాలకు అందించే ఈ సాయంలో దాదాపు 69శాతం రుణాల రూపంలోనే వస్తోందని, దీనివల్ల సాయం అందడం బదులు అసలే ఇబ్బందుల్లో వున్న దేశాలపై అదనపు భారం పడుతోందని ఆందోళనలు వ్యక్తమయ్యాయి. లైక్ మైండెడ్ డెవలపింగ్ కంట్రీస్ (ఎల్ఎండిసి), జి 77 ప్లస్ చైనా, బేసిక్ (బ్రెజిల్, దక్షిణాఫ్రికా, ఇండియా, చైనా) వంటి కీలకమైన గ్రూపుల్లో భారత్ ఇతర వర్ధమాన దేశాలతో కలిసి వాతావరణ నిధి, సమానత్వం, సాంకేతికత బదిలీ వంటి అంశాలపై తన వాదనలు వినిపిస్తూ, వాటిని ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తోంది. నూతన క్లైమేట్ ఫైనాన్స్ లక్ష్యంపై చర్చలు జరిపేందుకు రూపొందించిన ముసాయిదాను జి 77 ప్లస్ చైనా గ్రూపు తిరస్కరించింది. ఐక్యరాజ్య సమితి వాతావరణ చర్చల్లో దాదాపు 130 దేశాలకు ఈ గ్రూపు ప్రాతినిధ్యం వహిస్తోంది. ఈ ఏడాది వాతావరణ సదస్సులో న్యూ కలెక్టివ్ క్వాంటిఫైడ్ గోల్ (ఎన్‌సిక్యుజి) కీలకమైన అంశంగా వుంది. అంతర్జాతీయంగా వెలువడే కాలుష్య ఉద్గారాలను నియంత్రణలోనే వుండేలా చూసేందుకు సమిష్టిగా చర్చించి, కృషి చేయాలన్నది ఉద్దేశ్యంగా వుంది. వాతావరణ మార్పుల విషయంలో సమర్ధవంతమైన కార్యాచరణకు అడ్డు పడుతున్న ఆర్థిక అంతరాలను పరిష్కరించాలని ఎల్ఎండిసి గట్టిగా డిమాండ్ చేస్తోంది.

## ఇక నుండి ఎక్స్‌లో పోస్టు చేయం

ప్రముఖ సోషల్ మీడియా వేదిక ఎక్స్ నుండి వైదొలగుతున్నట్లు బ్రిటిష్ వార్తా ప్రచురణకర్త గార్డియన్ బుధవారం తెలిపింది. జాత్యహంకారం, కుట్ర సిద్ధాంతాలతో సహా "అంతరాయం కలిగించే కంటెంట్"ను ఎక్స్ లో అనుమతి ఇస్తునందుకు ఇకపై ఎక్స్ లో పోస్ట్ చేయమని గార్డియన్ పేర్కొంది. ఎక్స్ లో 10.7 మిలియన్ల మంది ఫాలోయర్స్ ఉన్న లెఫ్ట్-లీనింగ్ గార్డియన్.. 2022లో ఎలోన్ మస్క్ కొనుగోలు చేసిన ప్లాట్‌ఫారమ్ నుండి వైదొలిగిన మొదటి పెద్ద యుకే మీడియా కంపెనీగా అవతరించింది. అబద్ధాలు, ద్వేషపూరిత ప్రసంగాలను వ్యాప్తి చేయడానికి అనుమతిస్తున్న మస్క్ విధానాలపై గతంలో విమర్శకులు మండిపడ్డారు. "ఎక్స్‌లో ఉండటం వల్ల కలిగే ప్రయోజనాలు ఇప్పుడు ప్రతికూలతల కంటే ఎక్కువగా ఉన్నాయని మేము భావిస్తున్నాము. ఇతర చోట్ల మా జర్నలిజాన్ని ప్రోత్సహించడానికి వనరులను బాగా ఉపయోగించవచ్చని మేము భావిస్తున్నాము" అని గార్డియన్ తన వెబ్‌సైట్‌లో ప్రచురించిన సంపాదకీయంలో పేర్కొంది. మరోవైపు మాజీ సిఎన్ఎన్ యాంకర్ డాన్ లెమన్ కూడా మస్క్ యాజమాన్యంలోని సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ను విడిచిపెడుతున్నట్లు ఆయన బుధవారం ఎక్స్ లో ఒక పోస్ట్ ద్వారా ప్రకటించారు. ఒకప్పుడు ఇది నిజాయితీతో కూడిన చర్చ, పారదర్శకత మరియు వాక్ స్వాతంత్ర్యం కోసం ఒక వేదిక అని నమ్మానని, కానీ ఇప్పుడు అది ఆ ప్రయోజనాన్ని అందించదని తాను భావిస్తున్నానట్లు లెమన్ పేర్కొన్నారు.

## బీరుట్ సమీపంలో నివాస భవంతిపై దాడి



గాజా : పాలస్తీనా శరణార్థులు తలదాచుకుంటున్న శిబిరాలపై ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో 14 మంది చనిపోయారు.పలువురు గాయపడ్డారు. ఇజ్రాయిల్ దాడికి ప్రతిగా తాము ఇజ్రాయిలీ ఆర్మీ కేంద్ర కార్యాలయంపై ఆత్మాహుతి డ్రోన్లతో దాడి చేసినట్లు హిజ్బుల్లాలు ప్రకటించారు. గత ఐదు వారాలుగా ఉత్తర గాజా దిగ్బంధనం కొనసాగుతున్న నేపథ్యంలో నవంబరు నెల్లో ఇప్పటివరకు ఒకే ఒక్కసారి మానవతా సాయం అందించే బృందం పర్యటించిందని ఐక్యరాజ్య సమితి పేర్కొంది. అది కూడా నిర్వాసితులు తల దాచుకున్న శరణార్థి శిబిరాలపై దాడులు జరిగిన వెంటనే ఆహార సరఫరాల పంపిణీ జరిగిందని, అవి ఏ మేరకు అందాయో కూడా చెప్పలేమని పేర్కొంది. గాజాలో పరిస్థితులు అత్యంత అధ్వానంగా మారాయని సహాయక బృందాలు పేర్కొంటున్నాయి. మరోవైపు లెబనాన్ రాజధాని బీరుట్‌కు దక్షిణంగా దావెత్‌లో నివాస భవంతిపై బుధవారం తెల్లవారు జామున జరిగిన దాడిలో ఆరుగురు మరణించారు. మరో 15మంది గాయపడ్డారు. ఇదిలావుండగా, ఇజ్రాయిల్ తన లక్ష్యాలను నెరవేర్చుకుందని, ఇక గాజాలో దాడులను ఆపేందుకు సమయం ఆసన్నమైందని అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ అన్నారు. నెల రోజుల గడువులోగా గాజాకు సాయం పెంపొందించకపోతే మిలటరీ సాయంలో కోత విధిస్తామని హెచ్చరించిన అమెరికా, ఇజ్రాయిల్‌కు మద్దతు కొనసాగుతుందని తాజాగా ప్రకటించింది. ఇజ్రాయిల్‌లోని గలీలీ ప్రాంతంపై హిజ్బుల్లా 20వరకు రాకెట్‌లను ప్రయోగించిందని ఆర్మీ ప్రకటించింది. వాటిలో చాలావరకు అడ్డుకున్నామని, మరికొన్ని నష్టాన్ని కలిగించాయని తెలిపింది. హిజ్బుల్లాపై ఎలాంటి కార్యాచరణ చేపట్టనందుకు చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఇజ్రాయిల్ రాజకీయ నేతలు లెబనాన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. లెబనాన్ గడ్డ పై నుండి హిజ్బుల్లా జరుపుతున్న దాడులను తక్షణమే నిలిపివేయాలని మితవాద ఇజ్రాయిల్ బెయితెను పార్టీ అధ్యక్షుడు అవిగ్డార్ లిబర్‌మన్ డిమాండ్ చేశారు. లెబనాన్ ఆర్మీ చర్యలు తీసుకోని పక్షంలో ఆ దేశంలో మౌలిక వసతులను ధ్వంసం చేస్తామని హెచ్చరించారు.



## రాజస్థాన్ ఎన్నికల్లో హింసాకాండ

రాజస్థాన్: రాజస్థాన్‌లో ఎన్నికల సందర్భంగా హింసాకాండ చోటుచేసుకుంది. హింసాకాండలో అగంతకులు బైక్‌లు, కార్లకు నిప్పు పెట్టారు. రాళ్లదాడిలో అనేక ద్విచక్ర వాహనాలు, నాలుగు చక్రాల వాహనాలు ధ్వంసం అయ్యాయి.పోలీసులు 100 రౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపారు. 60 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాలలోకి వెళ్తే... రాజస్థాన్ లోని ఏడు అసెంబ్లీ స్థానాలకు బుధవారం పోలింగ్ జరిగింది. దేవల్ ఉనియారా సీటు కూడా వీటిలో ఒకటి. ఎన్నికల బరిలో నిలిచిన నరేష్ మీనా కూడా స్వతంత్ర అభ్యర్థి సంరవత గ్రామంలో ఓటింగ్ సందర్భంగా ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని ఆరోపించారు. ఈవీఎంలో తన ఎన్నికల గుర్తు అస్పష్టంగా ఉందని ఆరోపించారు. అక్కడితే ఆగకుండా పోలింగ్ బూత్ వద్ద ఏసీడీఎం అమిత్ చౌదరిని నరేష్ మీనా చెప్పుతో కొట్టారు.దీంతో పోలీసులు నరేష్ మీనాను అదుపులోకి తీసుకున్నారు. ఇదిలా ఉండగా నరేష్ మీనా మద్దతుదారులు రాత్రి వేళలో రచ్చ సృష్టించారు. మద్దతుదారులకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. నరేష్ మీనా మద్దతుదారులు పోలీసులపై రాళ్లు రువ్వారని, అగ్నిప్రమాదం జరిగిందని ఆరోపించారు.దీంతో స్పందించిన పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. నరేష్ మీనాపై నాగర్‌కోట్ పోలీస్ స్టేషన్‌లో ఇప్పటి వరకు 4 కేసులు నమోదయ్యాయి. ఈ హింసాత్మక ఘటనలో పలువురు గ్రామస్తులు కూడా గాయపడ్డారు. నవంబర్ 23న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.

## ట్రంప్ టీమ్‌లో మస్క్, వివేక్ రామస్వామి!



వాషింగ్టన్ : అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డీఓజీఈ) అధిపతిగా భారత సంతతికి చెందిన వివేక్ రామస్వామిని నియమిస్తున్నట్టు అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. టెస్లా, స్పేస్ ఎక్స్ సంస్థల అధినేత ఎలాన్ మస్క్‌తో కలిసి వివేక్ రామస్వామి ఈ బాధ్యతలు నిర్వర్తించనున్నారు. ప్రభుత్వంలో బ్యూరోక్రసీ అడ్డంకులను తొలగించడానికి, మితిమీరిన నియంత్రణలను రద్దు చేయడానికి, వృథా వ్యయాల్లో కోత విధించడానికి, మొత్తంగా ఫెడరల్ సంస్థల పునర్నిర్మాణానికి అవసరమైన సూచనలు, సలహాలు తన ప్రభుత్వానికి మస్క్, రామస్వామి అందిస్తారని ట్రంప్ ఒక ప్రకటనలో తెలిపారు. తన ప్రభుత్వం మరింత సమర్ధవంతంగా పనిచేయడానికి వీరు మార్గం సుగమం చేస్తారని తెలిపారు. 2026 జులై 4తో వారి కార్యకలాపాలు ముగుస్తాయని చెప్పారు. చిన్నదైన, మరింత సమర్ధవంతమైన ప్రభుత్వం దేశానికి ఒక బహుమతి అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రైవేటు రంగానికి చెందిన ట్రంప్ మద్దతుదారులకు ఈ నియామకాలు ఒక రివార్డ్‌లాంటివి. ఎలక్ట్రిక్ కార్ల కంపెనీ టెస్లా, రాకెట్ కంపెనీ స్పేస్ ఎక్స్, సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లను మస్క్ నిర్వహిస్తుండగా వివేక్ రామస్వామి ఫార్మాస్యూటికల్ కంపెనీ వ్యవస్థాపకుడు, ఈ అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌పై పోటీకి దిగి, తర్వాత పోటీ నుంచి విరమించుకున్నారు. ట్రంప్ ఎన్నికల ప్రచారానికి మస్క్ లక్షలాది డాలర్లు విరాళంగా ఇచ్చారు.

## కొరడా ఝుళిపించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: ప్రైవేట్ ఆస్తులు, నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి నివాసాల అక్రమ కూల్చివేతలపై సుప్రీంకోర్టు బుధవారం తీవ్రంగా మండిపడింది. కార్యనిర్వహణాధికారిని న్యాయమూర్తిగా తాము పరిగణించలేమని పేర్కొంది.ప్రజలకు రక్షణ కల్పించాల్సిన కార్యనిర్వహణాధికారి, నిర్వాహకులు నిందితుడిని దోషిగా నిర్ధారించి, అతని నివాసాన్ని, ఆస్థులను ఏకపక్షంగా కూల్చివేయడం, అక్రమం, వివక్షతతో కూడిన చర్యఅని జస్టిస్ బి.ఆర్.గవాయి, జస్టిస్ కె.వి.విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. న్యాయస్థానంలో విచారణకు ముందు ఓ వ్యక్తిని దోషిగా నిర్ధారించడానికి రాష్ట్రప్రభుత్వం న్యాయవ్యవస్థ నిబంధనలను అక్రమంగా తీసుకోలేదని పేర్కొంది. ఇంటి నిర్మాణం అనేది సాధారణ పౌరుడికి ఎన్నో ఏళ్ల కల. అక్రమంగా వారి నివాసాలను ప్రైవేట్ గృహాలను బుల్డోజర్‌తో కూల్చివేయడం అనేది నియంతృత్వ చర్య, ఏకపక్ష నిర్ణయానికి నిదర్శనం అని పేర్కొంది. నివాసితులు నివసించడానికి మరో స్థలాన్ని ఎంచుకునేందుకు 15 రోజులు ముందు నోటీసు ఇవ్వాలని సూచించింది. అలాగే అనధికార నిర్మాణాల కూల్చివేతలకు ముందు తగిన ప్రక్రియను అనుసరించడానికి కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది. పిల్లలు, మహిళలు, సీనియర్ సిటిజన్లు నిరాశ్రయలుగా ఉండకూడదని జస్టిస్ బి.ఆర్.గవాయి పేర్కొన్నారు. కూల్చివేతలను తప్పనిసరిగా చిత్రీకరించాలని, చట్టబద్ధతను సవాలు చేసే సమయంలో సాక్ష్యంగా కోర్టుకు సమర్పించాలని అన్నారు.

## మానవ అక్రమ రవాణా కేసులో ఈడీ సోదాలు

న్యూఢిల్లీ: మానవ అక్రమ రవాణా కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పశ్చిమ బెంగాల్, జారండ్‌లోని 17 ప్రదేశాలలో సోదాల నిర్వహించి, ఇద్దరు బంగ్లాదేశ్ చెందిన వారితో సహా నలుగురిని అరెస్టు చేసింది. బంగ్లాదేశ్‌కు చెందిన వారిని రోనీ మోండల్, సమీర్ చౌదరిగా గుర్తించారు. మిగిలిన ఇద్దరు నిందితులు పింటు హాల్దార్, పింకీ బసు ముఖర్జీ. వీరిని కోల్‌కతాలో అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచేందుకు జార?ండ్‌లోని రాంచీకి తరలిస్తున్నారు. నకిలీ ఆధార్ కార్డులు, నకిలీ పాస్‌పోర్ట్‌లు, అక్రమ ఆయుధాలు, స్థిరాస్తి పత్రాలు, నగదు, ఆభరణాలు, ప్రింటింగ్ పేపర్లు, ప్రింటింగ్ మెషీన్లు, ఆధార్‌ను ఫోర్జరీ చేయడానికి ఉపయోగించిన ఖాళీ ప్రొఫార్మాలను స్వాధీనం చేసుకున్నట్లు ఏజెన్సీ తెలిపింది.

# చక్కని ఆరోగ్యం



## బిస్కెట్లను ఎక్కువగా తింటున్నారా?

బిస్కెట్లను పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా అందరూ ఇష్టపడి తింటుంటారు. ఇటీవల కాలంలో చాలా మంది బిస్కెట్లను అధికంగా తింటున్నారు. ఇందులో రకరకాల బిస్కెట్లను స్నాక్ ఐటమ్‌గా ఎక్కువగా తింటుంటారు. అయితే, వీటిని ఎక్కువగా తినడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయి. ఎందుకంటే ఇందులో చక్కెర, ట్రాన్స్ ఫ్యాట్, ప్రాసెస్డ్ పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఆరోగ్యపరమైన సమస్యలక కారణం అవుతాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి రుచితోపాటు కొంత కడుపు నిండడానికి ఉపయోగపడినప్పటికీ.. కొన్ని సందర్భాల్లో దీర్ఘకాలిక సమస్యలకు కారణం అవుతాయి. కొన్ని రకాల బిస్కెట్లలో అధిక కొవ్వు ఉంటుంది. అంతేకాకుండా ఇందులో ఉండే చక్కెర, రక్తంలోని చక్కెర స్థాయిని పెంచుతుంది. కొన్ని రకాల బిస్కెట్లలో కొవ్వు అధికంగా ఉంటుంది. ఇది ఒక రకమైన ట్రాన్స్ ఫ్యాటీ యాసిడ్. ఇటువంటి వాటిని ఎక్కువగా తినడం వల్ల శరీరంలోని కొలెస్ట్రాల్ కంటెంట్ పెరుగుతుంది. ఇది గుండె సంబంధ వ్యాధులకు కారణం కావచ్చు.

మరికొన్ని రకాల బిస్కెట్లలో పిండి, పంచదారతో పాటు ఇతర పదార్థాలు ఉంటాయి. వీటిని ఎక్కువగా తింటే చర్మంపై చిరాకు, అలర్జీ వంటివి వచ్చే అవకాశం ఉంది. వీటిలో పోషకాలు ఉన్నప్పటికీ వాటిని రెగ్యులర్‌గా తింటే, శరీరానికి అవసరమైన ఇతర పోషకాల కొరత ఏర్పడి, పోషకాహారంలో అసమతుల్యత ఏర్పడుతుంది.

# హార్లిక్స్ పొడి ఇంట్లోనే ఇలా తయారు చేసేయండి..



పాలు మన ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తాయి. ముఖ్యంగా పిల్లల ఎదుగుదలకు పాలు చాలా అవసరం. అయితే పాలు చూడగానే పిల్లలు తాగేందుకు ఇష్టపడరు. పిల్లలకు నచ్చేలా ఏదైనా తీపిగా ఉండే పౌడర్‌ను అందులో కలిపితేనే తాగుతారు. మార్కెట్లో ఎన్నో రకాల ఎనర్జీ పౌడర్లు ఉన్నాయి. అందులో ఒకటి హార్లిక్స్. ఇది ఎక్కువ మంది పిల్లలకు నచ్చుతుంది. దీన్ని ఇంట్లోనే చాలా సులువుగా చేసేయచ్చు. ఈ హార్లిక్స్ పొడి పాల రుచిని పెంచడమే కాకుండా అదనపు ప్రయోజనాలను అందిస్తాయి. అయితే బయట అమ్మే ఉత్పత్తుల కన్నా ఇంట్లోనే దీన్ని తయారు చేస్తే అన్ని రకాలుగా పిల్లలకు ఆరోగ్యమే. ఇందులో మనము ఆర్టిఫిషియల్ స్వీట్ నెర్ వాడకుండా తయారు చేయవచ్చు. మీరు ఇంట్లో పిల్లల కోసం రుచికరమైన ప్రోటీన్ పౌడర్ తయారు చేయడం మంచిది. దీన్ని తయారుచేయడం చాలా సులభం.ఇంట్లో ఆరోగ్యకరమైన మరియు రుచికరమైన ప్రోటీన్ అధికంగా ఉండే పౌడర్ తయారు చేయడానికి కొన్ని ఉత్పత్తులు అవసరం. ఒక కప్పు గోధుమలు, యాభై గ్రాముల బాదం, యాభై గ్రాముల వేరుశెనగ పలుకులు, యాభై గ్రాముల పాల పొడి, ఒక టీస్పూన్ యాలకుల పొడి, ఒక టీస్పూన్ కోకో పౌడర్ తీసుకోవాలి. హార్లిక్స్ పొడిని ఇంట్లోనే తయారు చేయడం చాలా ముఖ్యం. ఇది రుచిగా ఉండడమే కాదు, ఆరోగ్యాన్ని అందిస్తుంది. ముందుగా గోధుమలను శుభ్రంగా కడిగి ఒకటి రెండు రాత్రులు నానబెట్టాలి. గోధుమలు మెత్తగా అయ్యే వరకు నానబెట్టాలి. గోధుమల రెండు రోజుల పాటూ నానబెడితే నీటిని మధ్యమధ్యలో మారుస్తూ ఉండండి.ఆ తర్వాత గోధుమలు మెత్తగా అయ్యాక వాటిని మొలకెత్తించాలి. దీని కోసం గోధుమలను సన్నని వస్త్రంలో కట్టి ఉంచాలి. గోధుమలు ఒకటిన్నర రోజుల్లో మొలకెత్తడం ప్రారంభిస్తాయి. మొలకలు వచ్చాక, వాటిని బాగా ఆరనివ్వండి. మీరు వాటిని ఎండలో లేదా ఫ్యాన్ కింద ఆరబెట్టవచ్చు. గోధుమలలో తేమ లేకుండా చూసుకోవాలి. గోధుమలు బాగా ఎండిన తర్వాత స్టవ్ మీద కళాయి పెట్టి తక్కువ మంట మీద కాసేపు వేయించాలి. మంచి సువాసన వచ్చే వరకు వేయించాలి. ఇప్పుడు ఈ వేయించిన గోధుమలను మిక్సీలో వేసి మెత్తగా పొడి చేసుకోవాలి. దీన్ని వీలైనంత మెత్తగా గ్రైండ్ చేస్తే పాలలో బాగా కరుగుతుంది. ఈ పొడిని బాగా జల్లించాలి. ఇప్పుడు స్టవ్ మీద కళాయి పెట్టి వేరుశెనగ పలుకులు, బాదం పప్పులను చిన్న మంట మీద వేయించాలి. వేరుశెనగలు వేయించిన తర్వాత పైన పొట్టును తీసేయాలి. ఇప్పుడు వాటిని బాగా గ్రైండ్ చేయాలి. ఇప్పుడు మిక్సీలో బాదం, పంచదార వేసి మెత్తగా పొడి చేసుకోవాలి. దాన్ని కూడా చల్లించి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఒకగిన్నెలో గోధుమపిండి, వేరుశెనగ పొడి, పాలపొడి మిశ్రమం వేసి కలుపుకోవాలి. దాన్ని ఒక కంటైనర్లో వేసి భద్రపరుచుకోవాలి. అంటే ఇంట్లో హెల్తీ హార్లిక్స్ పొడి తయారైపోయింది. ఇప్పుడు పాలల్లో ఈ పొడిని వేసి బాగా కలుపుకోవాలి. రుచి కోసం యాలకుల పొడిని కూడా వేసుకుని కలుపుకుంటే టేస్టీగా ఉంటుంది. పిల్లలకు చాక్లెట్ ఫ్లేవర్ ఎక్కువగా నచ్చితే కోకో పౌడర్‌ను ఇందులో కలపవచ్చు. దీని వల్ల హోమ్ మేడ్ హార్లిక్స్ పొడి రుచి పెరుగుతుంది.

## పెరుగును ఈ ఆహారాలతో తింటున్నారా!



పెరుగు అంటే చాలా మందికి ఇష్టం. భోజనం చేసేటప్పుడు చివర్లో పెరుగు లేకుండా పూర్తి చేయలేరు కొందరు. వేసవికాలంలో అయితే.. మరీ ఎక్కువగా పెరుగును తింటుంటారు. పెరుగు అనేక విధాలుగా ఆరోగ్యానికి మేలు చేసే ఒక రుచికరమైన పోషకమైన ఆహారం. పెరుగు తినడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే.. ప్రోబయోటిక్ పెరుగు తినడం వల్ల పేగు ఆరోగ్యంగా ఉంటుంది. పెరుగు పేగుల్లో మంచి బ్యాక్టీరియాను పెంచి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా.. మలబద్ధకం నయమవుతుంది. పెరుగు తింటే ఎముకల సాంద్రత పెరిగి ఎముకలు దృఢంగా తయారవుతాయి. పెరుగులో లాక్టిక్ యాసిడ్ అనేది ఉంటుంది.. ఇది చర్మాన్ని హైడ్రేట్ చేసి.. ఆరోగ్యంగా చేస్తుంది. అంతేకాకుండా.. ముఖంపై ఉన్న మొటిమలు, ముడతలను తొలగించడంలో పెరుగు చాలా ప్రభావవంతంగా ఉంటుంది. పెరుగు తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది.. శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. అంతేకాకుండా.. బరువు అదుపులో ఉంటుంది. పెరుగులో తక్కువ కేలరీలు ఉంటాయి, ఇది చాలా సమయం పాటు కడుపు నిండుగా ఉంచుతుంది. పెరుగు తినడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో అద్భుత ప్రభావాన్ని కలిగి ఉంటుంది. పెరుగులో పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు ఉంటాయి. ఇవి బీపీని సాధారణీకరిస్తాయి. పెరుగును రోజూ తినడం వల్ల అమృతం వంటి ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. అయితే.. కొన్నిసార్లు తినేటప్పుడు పెరుగుతో పాటు ఇతర ఆహారాలను కలిపి తింటారు. అది ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. పెరుగును కొన్ని ఆహార పదార్థాలతో కలిపి తింటే ప్రమాదంగా మారే అవకాశం ఉంది.. ఇంతకీ ఆ ఆహార పదార్థాలేమిటో తెలుసుకుందాం.చాలా తరచుగా ప్రజలు పెరుగు రైతాను తయారు చేస్తారు. అందులో ఉల్లిపాయలు, టమోటాలు కూడా వేస్తారు. కానీ ఉల్లిపాయను పెరుగుతో అస్సలు తినకూడదు. ఉల్లిపాయను పెరుగుతో కలిపి తింటే జీర్ణక్రియ దెబ్బతింటుంది. పెరుగు-ఉల్లిపాయల కలయిక అసిడిటీ, వాంతులు, ఎగ్జిమా, సోరియాసిస్ వంటి సమస్యలను కలిగిస్తుంది. పెరుగులో రుచి కోసం ఇతర ఆహారాలను తినాలనుకుంటే.. చక్కెర, బెల్లం, తేనె, ఎండుమిర్చి, గరం మసాలా కలపి తినవచ్చు. పెరుగును మజ్జిగ చేసి తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది.

## బెండకాయను వీరు తినకూడదు..!



బెండకాయ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఇందులో ఉండే పోషకాలు బరువు తగ్గడంలో సహాయపడతాయి. అంతేకాకుండా జీవక్రియను మెరుగుపరుస్తుంది. డయాబెటీస్ ఉన్న వారు ఎటువంటి భయం లేకుండా దీనిని తినవచ్చు. ఎందుకంటే ఇది రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించడంలో బాగా పనిచేస్తుంది. ఇందులో ఎక్కువగా ఫైబర్ కంటెంట్ ఉంటుంది. ఇవి మాత్రమే కాదు బెండకాయను తినడం వల్ల మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అయితే, ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికీ బెండకాయ కొందరి ఆరోగ్యానికి మంచిది కాదు. వారు పొరపాటున కూడా దీనిని తినకూడదు. ఇందులో లెక్టిన్ అనే ప్రొటీన్ ఉంటుంది. ఇది కొంతమందికి అలెర్జీని కలిగిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. జీర్ణ సమస్యలు: జీర్ణ సమస్యలు ఉన్న వారు ఈ బెండకాయను తినకపోవడమే మంచిది. మలబద్ధకం, చిరాకు, కడుపు ఉబ్బరంగా ఉన్నప్పుడు దీనిని తినకూడదు. ఒకవేళ తిన్నట్లైతే ఈ సమస్యలు మరింత ఎక్కువ అవుతాయి. అలెర్జీ: అలెర్జీ ఉన్నవారు బెండకాయను తస్సలు తినకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఒకవేళ దీనిని తిన్నట్లైతే దురద, బొబ్బలు, దద్దుర్లు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, కడుపు నొప్పి వంటి సమస్యలు వస్తాయి. డయాబెటీస్: డయాబెటీస్ ఉన్న వారికి బెండకాయ మంచి ప్రయోజనాలను కలిగిన్తుంది. ఎందుకంటే ఇది రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. కానీ, డయాబెటీస్‌ను కంట్రోల్ చేయడానికి మందులు వాడుతున్న వారు మాత్రం దీనిని అస్సలు తినకూడదు. ఒకవేళ తినాలని అనుకుంటే వైద్యుడిని సంప్రదించండి. కిడ్నీ సమస్య: బెండకాయను కొంతమంది పచ్చిగా తినడానికి ఇష్టపడుతుంటారు. కానీ, కిడ్నీ సమస్యలు, జలుబు ఉన్నవారు బెండకాయ తినకపోవడమే మంచిది. ఎందుకంటే ఇందులో కాల్షియం ఆక్సలేట్ ఎక్కువగా ఉంటుంది. ఇది మూత్రపిండాల్లో రాళ్ల సమస్యలను పెంచుతుంది. బెండకాయలో విటమిన్-ఎ, విటమిన్-సి, ఫోలెట్, విటమిన్-కె, మెగ్నీషియం, విటమిన్-బి6 లు పుష్కలంగా ఉంటాయి. ఇది కంటిచూపును మెరుగుపరుస్తుంది. బెండకాయలో ఉండే ఫైబర్ కంటెంట్ కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. అంతేకాకుండా బరువు తగ్గడంలోనూ ఇది సహాయపడుతుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, కణాలను దెబ్బతీసే ఫ్రీరాడికల్స్ నుంచి కాపాడుతాయి.

## చలికాలంలో రోజూ క్యారెట్ జ్యూస్ తాగితే?



క్యారెట్‌లో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. దీన్ని జ్యూస్ చేసి తాగడం వల్ల బాడీలో ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. దీనివల్ల సగం అనారోగ్య సమస్యలు దరిచేరవు. అనేక ఇన్ఫెక్షన్లు రాకుండా విటమిన్ సి కాపాడుతుంది. ముఖ్యంగా ఉదయం సమయంలో రోజూ ఒక గ్లాసు క్యారెట్ జ్యూస్ తాగడం వల్ల అలసట లేకుండా యాక్టివ్‌గా ఉంటారు.శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్, వ్యర్థాలను తొలగించడంలో కూడా క్యారెజ్ జ్యూస్ బాగా ఉపయోగపడుతుంది. క్యారెట్‌లోని ఫైబర్ జీర్ణ సమస్యలను కూడా తగ్గిస్తుంది. ఇందులో బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగుపరుస్తుంది. అలాగే ఎలాంటి కంటి సమస్యలు రాకుండా కూడా చేస్తుంది. క్యారెట్‌లో బీటా - కెరోటిన్ పుష్కలంగా ఉంటుంది. వీటిని మన మానవ శరీరం విటమిన్- ఎ కిందకు మార్చుకుంటుంది. ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది. క్యారెట్‌లో ఉండే విటమిన్ సి ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది. ఇన్ఫెక్షన్ల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. శీతాకాలంలో ఎక్కువగా వేధించే.. జలుబు, దగ్గు, ఫ్లూ వంటి సమస్యల నుంచి రక్షిస్తుంది. ఈ సీజన్‌లో రోజూ క్యారెట్ జ్యూస్ తాగితే.. ఆరోగ్యంగా ఉంటారు.క్యారెట్‌లో ఉండే పోషకాలు చర్మ సౌందర్యాన్ని పెంచడంలో బాగా ఉపయోగపడతాయి. రోజూ ఈ జ్యూస్ తాగడం వల్ల చర్మం కాంతివంతంగా మెరుస్తుంది. క్యారెట్‌లోని విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు కొల్లాజెన్‌ను ఉత్పత్తి చేస్తాయి. ఇవి చర్మం నేచురల్‌గా కాంతివంతంగా ఉండేలా చేస్తాయి.

## మట్టికుండ వర్సెస్ గీజర్..!

### ఎలాంటి వేడినీరు శరీరానికి మేలు చేస్తుందంటే..



చలికాలం మొదలైంది.. వేడి నీటి వినియోగం కూడా పెరిగింది. గతంలో దాదాపు అందరూ కట్టెలు, బొగ్గుల పొయ్యి మీద వేడిచేసిన నీటిని స్నానాలు ఇతర పనులకు ఉపయోగించేవారు.కానీ ఇప్పుడు గ్యాస్, గీజర్ అందుబాటులోకి రావడంతో పొయ్యి వినియోగం మూలనడింది. అయితే స్టవ్‌పై వేడిచేసిన నీరు శరీరానికి మంచిదా..? లేదా గ్యాస్‌పై వేడి చేసిన నీరు మంచిదా అనే సందేహం మీకు ఎప్పుడైనా వచ్చిందా..? అందుకే ఇప్పుడు మనం స్టవ్ హీటెడ్ వాటర్, గ్యాస్ గీజర్ హీటెడ్ వాటర్ మధ్య తేడాను తెలుసుకుందాం..ఇది మన ఆరోగ్యం, చర్మంపై కూడా ఎలాంటి ప్రభావం చూపుతుంది.? రెంటికి తేడా ఏంటంటే.. మట్టి పొయ్యిపై నీటిని ఒక ఏకరీతి ఉష్ణోగ్రతను నిర్వహించడానికి నెమ్మదిగా వేడి చేస్తారు. ఈ ప్రక్రియలో నీటి ఉష్ణోగ్రత పెద్దగా పెరగదు. దీని కారణంగా ఇది చర్మాని, ఆరోగ్యానికి మంచిదని భావిస్తారు. గ్యాస్ లేదా గీజర్‌లోని నీరు వేగంగా వేడెక్కుతుంది. దీని ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుంది.

నియంత్రించడం కష్టం. దీనివల్ల చర్మం సడెన్ వేడి నీళ్ల ప్రభావాన్ని భరించాల్సి ఉంటుంది. మట్టి పొయ్యిపై నీటిని వేడి చేయడం వల్ల మట్టి ఖనిజాలు వంటి సహజ మూలకాలు నీటిలో కనిపిస్తాయి. ఈ ఖనిజాలు నీటికి ప్రత్యేక లక్షణాలను అందిస్తాయి.. ఇది చర్మానికి ప్రయోజనకరంగా పనిచేస్తుంది. కానీ గ్యాస్, గీజర్లలో వేడిచేసిన నీటిలో సహజ మూలకాలు కనిపించవు. కాబట్టి దానిపై వేడిచేసిన వేడి నీరు ఎలాంటి మేలు చేయదు. శక్తి వనరులు, పర్యావరణంపై కూడా ప్రభావం ఉంటుంది. సాంప్రదాయ పద్ధతిలో కలప లేదా పేడను కాల్చడం ద్వారా నీటిని వేడి చేస్తారు. ఇది వాతావరణంలో పొగను ఎక్కువగా విడుదల ఏస్తుంది. ఇది పూర్తిగా సహజమైన ప్రక్రియ, సంప్రదాయ ఇంధన వనరులను ఉపయోగిస్తుంది. అదే గ్యాస్ గీజర్‌లో నీటిని వేడి చేయటం కోసం వాయువును ఉపయోగిస్తుంది. ఇది తక్కువ సమయంలో నీటిని వేడి చేస్తుంది. కానీ ఇది శక్తి వనరులను వినియోగిస్తుంది. పర్యావరణంపై ప్రభావం చూపుతుంది.మట్టి పొయ్యిలో వేడిచేసిన నీటిలో స్నానం చేయడం వల్ల శరీర అలసట తగ్గుతుంది. ఇది చర్మంలో తేమను నిలుపుతుందని కూడా నమ్ముతారు.

## ఈ సమస్యలు ఉన్నవారు

### పైనాపిల్ తింటే అంతే సంగతులు..!

పైనాపిల్ పండు తీసుకోవడం చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతూ ఉంటారు. అయితే పైనాపిల్ తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నప్పటికీ, కొందరికి పైనాపిల్ ఆనారోగ్య సమస్యలు కూడా తెచ్చి పెడుతుంది. పైనాపిల్ పండులో ఎన్నో పోషకాలు దాగి ఉన్నాయి. చాలా మంది ఈ పండులో ఉన్న తీపి మరియు పుల్లని రుచిని ఇష్టపడతారు. అలాగే, ఇది విటమిన్ సి ఖనిజాల యొక్క అద్భుతమైన మూలంగా పరిగణిస్తారు. పైనాపిల్‌లోని బ్రోమెలైన్ ఎంజైమ్ జీర్ణక్రియకు సహాయపడుతుంది.పైనాపిల్ పండులో విటమిన్ బి6, ఫోలేట్, మాంగనీస్, కాపర్, డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉన్నాయని, ఈ పండును తీసుకోవడం చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతూ ఉంటారు. అయితే.. పైనాపిల్ తీసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నప్పటికీ, కొంత మంది మాత్రం దానికి దూరంగా ఉండటానికే ఇష్టపడుతున్నారు.పైనాపిల్‌లో సహజ చక్కెరలు మరియు కేలరీలు అధికంగా ఉంటాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులు దీనిని తీసుకుంటే, రక్తంలో చక్కెర స్థాయి పెరుగుతుంది. ఆరోగ్యం అకస్మాత్తుగా క్షీణిస్తుంది.

పైనాపిల్ తీసుకోవడం వల్ల కడుపులో అల్సర్ లేదా ఎసిడిటీ సమస్యలు ఉన్నవారికి సమస్యలు వస్తాయి. పైనాపిల్ తీసుకోవడం ద్వారా వారి సమస్యలు తీవ్రమవుతాయి. ముఖ్యంగా రాత్రి పూట పైనాపిల్ తినడం మంచిది కాదు. రోజుకు విటమిన్ సి గరిష్ట పరిమితి 200 మి.గ్రా. కిడ్నీ సమస్యలు ఉన్నవారికి విటమిన్ సి ఎక్కువగా తీసుకోవడం హానికరం. కాబట్టి కిడ్నీలు పాడవకుండా కాపాడుకోవాలంటే మితంగా తీసుకోవడం మంచిది.

# సినిమా

## విజయ్ దళపతి 69లో కన్నడ స్టార్ హీరో




కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ కాంపౌండ్ నుంచి రాబోతున్న సినిమా దళపతి 69 హెచ్ వినోథ్ డైరెక్ట్ చేస్తున్నాడు. పూజా హెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. ప్రేమలు ఫేం మమితా బైజు కీలక పాత్రలో నటిస్తోంది. ఈ చిత్రంలో ప్రకాశ్ రాజ్, ప్రియమణి, నరేన్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, బాబీడియోల్ కీ రోల్స్ పోషిస్తున్నారు.

తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది. కన్నడ స్టార్ హీరో శివరాజ్‌కుమార్ ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇంతకీ శివన్న ఈ చిత్రంలో ఎలాంటి రోల్‌లో కనిపించబోతున్నాడన్నది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. దీనిపై అధికారిక ప్రకటన రావడమే ఆలస్యమైనప్పటికీ.. ఈ వార్తను మాత్రం ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు మూవీ లవర్స్.

కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. ఈ మూవీ 2025 దీపావళి కానుకగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. విజయ్ పొలిటికల్ ఎంట్రీ నేపథ్యంలో దళపతి 69 చివరి సినిమా కానుండటంతో..ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

దళపతి 69 ఓవర్సీస్ థ్రియాట్రికల్ రైట్స్ రూ.78 కోట్లు పలికాయన్న వార్త ఒకటి ఇప్పటికే అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. ఈ ధర ది గోట్, లియో చిత్రాల కంటే ఎక్కువ కావడం విశేషం.

## సందీప్ రెడ్డి వంగా స్పిరిట్ సెట్స్‌పైకి వెళ్లేది అప్పుడే..




గ్లోబల్ స్టార్ ప్రభాస్ యానిమల్ ఫేం సందీప్ రెడ్డి వంగా తో సినిమా చేయబోతున్నాడని తెలిసిందే. సందీప్ రెడ్డి వంగా కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ స్పిరిట్ కాగా సినిమా ఎప్పుడు మొదలవుతుందంటూ తెగ చర్చించుకుంటున్న అభిమానులకు క్లారిటీ ఇచ్చేశాడు టీ సిరీస్ ఎండీ భూషణ్‌కుమార్. ఈ విషయంపై భూషణ్‌కుమార్ ఓ ఇంటర్వ్యూలో క్లారిటీ ఇస్తూ.. స్పిరిట్ సినిమా పూజా కార్యక్రమం డిసెంబర్‌లో ఉండబోతుంది. సందీప్ రెడ్డి వంగా ప్రస్తుతం స్క్రిప్ట్ రైటింగ్‌తోపాటు మ్యూజిక్ డైరెక్టర్‌తో కలిసి పాటలు సిద్దం చేసే పనిలో ఉన్నాడు. స్పిరిట్ పూర్తిగా కాప్ డ్రామా నేపథ్యంలో ఉండబోతుంది. రెగ్యులర్ షూటింగ్ 2025 జనవరి నుంచి షురూ కానుంది. త్వరలోనే దీని గురించి ప్రకటిస్తాం. అంతేకాదు కేవలం 6 నెలల గ్యాప్‌లోనే స్పిరిట్ షూట్ పూర్తి చేస్తాం. 2026 ప్రథమార్థంలో విడుదల చేస్తామని క్లారిటీ ఇచ్చాడు. భూషణ్ కుమార్ కామెంట్స్ ప్రభాస్ అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాయి. స్పిరిట్‌లో పాపులర్ సౌత్ కొరియన్ యాక్టర్ మడాంగ్‌సియోక్ విలన్‌గా కనిపించబోతుండగా.. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ పాన్ ఆసియన్ మూవీని భారతీయ భాషలతోపాటు చైనీస్, కొరియన్ భాషలో విడుదల చేసేలా ప్లాన్ రెడీ చేసిందట సందీప్ రెడ్డి వంగా టీం. ఇక ప్రభాస్ కెరీర్‌లో తొలిసారి స్పిరిట్ సినిమా కోసం ఖాకీ డ్రెస్ వేసుకుంటుండటంతో ఎక్జయిటింగ్‌కు లోనవుతున్నారు అభిమానులు. ఈ మూవీని సందీప్‌రెడ్డి వంగాతో కలిసి టి సిరీస్ అధినేత భూషణ్‌కుమార్ స్పిరిట్ నిర్మిస్తున్నారు.



## మహేశ్ బాబు ఎస్‌ఎస్‌ఎంబీ 29 బడ్జెట్‌పై క్లారిటీ వచ్చేసింది

తమ్మారెడ్డి భరద్వాజ కామెంట్స్ వైరల్ ఎస్ఎస్ రాజమౌళి కాంపౌండ్ నుంచి సినిమా వస్తుందంటే గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి వసూళ్లు రాబడుతుందనే టాక్ మాత్రమే మొదట వినిపిస్తుంది. బాహుబలి ఫ్రాంఛైజీ, ఆర్‌ఆర్‌ఆర్ తర్వాత అంతకు మించిన ట్రెండ్ క్రియేట్ చేసేందుకు రెడీ అవుతోంది ఎస్‌ఎస్‌ఎంబీ 29 మహేశ్ బాబు లీడ్ రోల్‌లో రాబోతున్న ఈ చిత్రం రెండు పార్టులుగా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. వచ్చే ఏడాది ప్రారంభంలో సెట్స్‌పైకి వెళ్లనున్న ఈ గ్లోబల్ అడ్వెంచరస్‌కు సంబంధించిన ఆసక్తికర వార్త సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఇంతకీ అదేంటనుకుంటు న్నారా..? అదేనండి బడ్జెట్. ఎస్ఎస్ ఎంబీ 29 రూ.1000 కోట్లకుపైగా బడ్జెట్‌తో తెరకెక్కనుంది. ఈ విషయాన్ని ప్రముఖ దర్శకనిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ ఓ చిట్‌చాట్‌లో స్పష్టం చేశారు. అంతేకాదు భారీ స్థాయిలో ఉండబోతున్న ఈ చిత్రంలో హాలీవుడ్ యాక్టర్లు, సాంకేతిక నిపుణులు భాగం కాబోతున్నారని చెప్పారు. తమ్మారెడ్డి కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతుండమే కాదు.. సినిమాపై అంచనాలు మరింత పెంచేస్తున్నాయి.మహేశ్‌బాబు ఈ సినిమా కోసం ఇప్పటికే మేకోవర్ మార్చుకుని.. లాంగ్ హెయిర్, గడ్డం, పోనీ టెయిల్ లుక్‌లో కనిపిస్తూ సందడి చేస్తున్నాడని తెలిసిందే. యాక్షన్ డ్రామా నేపథ్యంలో ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ మూవీని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీని 2027 మొదటి త్రైమాసికంలో ప్రపంచవ్యా ప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నట్టు తెలుస్తోంది.

## ప్రభాస్ 'బాహుబలి'ని 'పుష్ప 2' బీట్ చేయనుందా?


ప్రస్తుతం పాన్ ఇండియా ప్రేక్షకులతో పాటు వరల్డ్ వైడ్ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం పుష్ప 2. 2021లో వచ్చిన బ్లాక్ బస్టర్ మూవీ పుష్ప సినిమాకు సీక్వెల్‌గా వస్తుంది ఈ చిత్రం. అల్లు అర్జున్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తుంది. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా విడుదలకు ఇంకా నెల రోజులు కూడా లేదు అన్న విషయం తెలిసిందే. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా పోస్ట్ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటుంది. మరోవైపు ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా టీం కూడా ఫుల్ బిజీగా గడుపుతుంది. ఇప్పటికే ఇండియా వైడ్ భారీ ఈవెంట్‌లను ప్లాన్ చేసిన చిత్రబృందం బిహార్ రాజధాని పాట్నాలో పుష్ప 2 ట్రైలర్‌ను నవంబర్ 17న లాంఛ్ చేయనుంది. ఇదిలావుంటే.. ఈ సినిమా సృష్టించే రికార్డులపై ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చలు జరుగుతున్నాయి. కొందరు ఏమో ఈ సినిమా అమీర్ ఖాన్ నటించిన దంగల్ రికార్డును బద్దలు గొడుతుందని కామెంట్లు చేస్తుండగా.. మరికొందరు ఈ మూవీ ప్రభాస్ ఆల్‌టైం రికార్డు ఉన్న బాహుబలి 2 సినిమా కలెక్షన్లను బద్దలు కొడుతుందని కామెంట్లు పెడుతున్నారు. ఒకవేళ ఇదే జరిగితే అల్లు అర్జున్ పుష్ప2 సినిమాతో సరికొత్త రికార్డును సృష్టించనున్నాడు. ఎందుకంటే ఇప్పటివరకు అత్యధిక కలెక్షన్లు సాధించిన ఇండియన్ సినిమాలు చూసుకుంటే మొదటి స్థానంలో అమీర్ ఖాన్ నటించిన దంగల్ (రూ.2100 కోట్లు) ఉండగా.. రెండో స్థానంలో బాహుబలి 2(రూ.1800 కోట్లు) ఉంది. వీటి తర్వాత ఆర్‌ఆర్‌ఆర్(రూ.1300 కోట్లు), కేజీఎఫ్(రూ.1200 కోట్లు) చిత్రాలు ఉన్నాయి. పుష్ప పార్ట్ 1 చిత్రం ఇండియా వైడ్‌గా రూ.400 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ చిత్రంకు వచ్చిన పాపులారిటీ వలన ఇప్పుడు కలెక్షన్స్ పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.






## హాలీ డేన వస్తున్న కూలీ.. రజినీకాంత్ ఫ్యాన్స్ రెడీనా?

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ ఇటీవలే వెట్టై యాన్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. కాగా తలైవా టైటిల్ రోల్‌లో నటిస్తోన్న తాజా చిత్రం కూలీ కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే లాంచ్ చేసిన కూలీ టైటిల్ టీజర్‌లో బంగారంతో డిజైన్ చేసిన ఆయుధాలు, వాచ్ చైన్లతో సూపర్ స్టార్ చేస్తున్న స్టైలిష్ యాక్షన్ పార్ట్ సినిమాపై అంచనాలు పెంచేస్తూ.. సూపర్ బజ్ క్రియేట్ చేస్తోంది. కోలీవుడ్ నుంచి రాబోతున్న మోస్ట్ ఎవెయిటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ కూలీకి సంబంధించి చాలా రోజుల తర్వాత విడుదల తేదీ వార్త ఒకటి తెరపైకి వచ్చింది. ఈ చిత్రాన్ని హాలీడేన విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే కూలీ చిత్రాన్ని మే 1న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఇదే నిజమైతే వేసవిలో తలైవా అభిమానులకు థియేటర్లలో పండుగే అని చెప్పొచ్చు. గోల్డ్ అక్రమ రవాణా నేపథ్యంలో సాగే కూలీలో పాపులర్ యాక్టర్ సత్యరాజ్, మహేంద్రన్, అక్కినేని నాగార్జున, మంజుమ్మెల్ బాయ్స్ ఫేం సౌబిన్ షాహిర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రంలో రజినీకాంత్ స్మగ్లర్‌గా కనిపించబోతున్న ట్టు సమాచారం. ఈ మూవీని సన్ పిక్చర్స్ బ్యానర్ పై కళానిధి మారన్ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



# బుల్డోజర్ చర్యకు అధికారులదే బాధ్యత



**ఢిల్లీ:** బుల్డోజర్ యాక్షన్ పేరుతో వ్యక్తుల ఇళ్లు, ఆస్తుల కూల్చివేతపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అధికారులు జడ్జిల్లా మారి నిందితుల ఆస్తులను కూల్చే నిర్ణయం తీసుకోవడం సరికాదంటూ సుప్రీం వ్యాఖ్యానించింది. కేవలం ఓ కేసులో నిందితులు, దోషులుగా ఉన్నంతమాత్రాన వ్యక్తుల ఆస్తులను ధ్వంసం చేయడం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని ధర్మాసనం పేర్కొంది. ఆస్తుల కూల్చివేతపై మార్గదర్శకాలను రూపొందించాలని కోరుతూ సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై బుధవారం జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. ఈ మేరకు కీలక మార్గదర్శకాలను వెలువరించింది.

**సొంతింటి కలను కాలరాయకండి..**

ప్రతి కుటుంబం సొంతింటిని కలిగి ఉండాలని ఎన్నో కలలు కంటుంది. నేరానికి శిక్ష కింద వారి ఆస్తులను లాక్కుని ధ్వంసం చేసే హక్కు అధికారులకు ఉంటుందా అనేది ఇక్కడ ముఖ్యమైన ప్రశ్న. చట్టబద్ధమైన పాలన ప్రజాస్వామ్య ప్రభుత్వానికి పునాది. నిందితల నేరం రుజువు కాక ముందే వారిని శిక్షించే విధానాన్ని న్యాయవ్యవస్థ హర్షించదు అని జస్టిస్ గవాయ్ తీర్పు సందర్భంగా పేర్కొన్నారు.

**వారిని కోర్టు విడిచిపెట్టదు..**

ప్రజల ఆస్తులను ఏ కారణం చేత గానీ ధ్వంసం చేయరాదు. రాష్ట్రాల ఏకపక్ష చర్యల నుంచి వ్యక్తులకు రక్షణ కల్పించే విధంగా రాజ్యాంగం వారికి కొన్ని హక్కులను ఇచ్చింది. ఆస్తులను తీసి వేసేముందు వ్యక్తులకు సమాచారం ఇవ్వాల్సిన చట్ట నియమం ఒకటి ఉంది అని కోర్టు స్పష్టం చేసింది. రాష్ట్రాలుకానీ దాని ఎగ్జిక్యూటివ్ వ్యవస్థలు కానీ మితిమీరిన చర్యలు తీసుకోవడానికి వీల్లేదు. నిరంకుశత్వంతో నిందితులు, దోషుల హక్కులను రాష్ట్రాలు ఉల్లంఘించరాదు. ఏ అధికారి అయినా ఇటువంటి అధికార దుర్వినియోగానికి పాల్పడితే వారికి జరిమానా విధించాల్సి ఉంటుంది. హక్కుల విషయంలో దుర్మార్గంగా ప్రవర్తించిన వారిని న్యాయస్థానం విడిచిపెట్టదు అని కోర్టు తెలిపింది. కేవలం ఆరోపణల ఆధారంగా వ్యక్తులను దోషులుగా ప్రకటించలేం. వారు ఆస్తులకు నష్టం కలిగిస్తే అది న్యాయవ్యవస్థను ధిక్కరించడం కిందకే వస్తుంది. అధికారులు జడ్జులగా మారి నిందితుల ఆస్తులను కూల్చివేసే నిర్ణయాన్ని తీసుకోకూడదు అని కోర్డు రాష్ట్రాలకు మొట్టికాయలు వేసింది. ప్రతి వ్యక్తికి ఇంటి ద్వారా ఆశ్రయం పొందే హక్కు ఉంది. దానిని తొలగిస్తే ఆర్టికల్ 19 ప్రకారం ప్రాథమిక హక్కును ఉల్లంఘించిన నేరం కిందకు వస్తుంది అని కోర్టు చెప్పింది. తీర్పు సందర్భంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ రాత్రిపూట మహిళలను, పిల్లలను వీధుల్లో నిలబడేలా చేయడం ఆమోదించదగినది కాదన్నారు. ముందస్తు షోకాజ్ నోటీసు లేకుండా, నోటీసులు అందజేసిన నాటి నుంచి 15 రోజుల్లోపు కూల్చివేతలు చేపట్టే అధికారం ఎవరికీ లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. కూల్చివేత ప్రక్రియలను వీడియో తీయాలని కోర్టు ఆదేశించింది. ప్రభుత్వ భూమిలో అనధికారికంగా నిర్మాణాలు జరిగినా లేదా న్యాయస్థానం ద్వారా కూల్చివేతకు ఆదేశించినా తమ ఆదేశాలు వారికి వర్తించవని కోర్టు స్పష్టం చేసింది. రాజ్యాంగం, క్రిమినల్ చట్టాల ప్రకారం నిందితులు, దోషులకు కూడా కొన్ని హక్కులు ఉంటాయని వాటిని రక్షించాల్సిన అవసరం ఉందని తెలిపింది.

**ఆర్టికల్ 142 ప్రకారం సుప్రీం కోర్టు కీలక మార్గదర్శకాలు..**

కూల్చివేత ఉత్తర్వులు ఆమోదించబడిన తర్వాత కూడా అవసరమైతే వాటిని సవాలు చేయడానికి బాధిత పక్షానికి సమయం ఇవ్వాలి. రాత్రిపూట ఇళ్లు ఖాళీ చేయించి మహిళలు, పిలలను రోడ్లపై నిలబెట్టడం సరైన చర్యకాదని సుప్రీం పేర్కొంది. షోకాజ్ నోటీసు లేకుండా కూల్చివేత చేయకూడదు. దానికి మున్సిపల్ చట్టాలలో ఇచ్చిన సమయం ప్రకారం లేదా నోటీసు తేదీ నుంచి 15 రోజులలోపు ఏది ఆలస్యం అయితే దానికి సమాధానం ఇవ్వాలి.

మునుపటి తేదీ నుంచి ఎలాంటి ఆరోపణలు వచ్చినా కూల్చివేతలను నిలిపివేయాలని కలెక్టర్ ద్వారా షోకాజ్ నోటీసు పంపబడుతుంది. నేటి నుంచి నెల రోజుల్లోగా నిర్మాణాల కూల్చివేతలకు నోడల్ అధికారిని డీఎం నియమించనున్నారు.

నోటీసు ఉల్లంఘన రకం, వ్యక్తిగత విచారణ తేదీ, విచారణ రావాల్సిన వారి వివరాలు అందులో తెలియజేస్తారు. నిర్దిష్ట డిజిటల్ పోర్టల్లో దానిని అందుబాటులో ఉంచుతాం.

అథారిటీ వ్యక్తిగా విచారణను నిర్వహిస్తుంది. అన్ని నిమిషాలు రికార్డ్ చేయబడుతుంది. ఆ తర్వాత తుది ఉత్తర్వు జారీ చేయబడుతుంది. ఇది చట్టవిరుద్ధమైన నిర్మాణం చర్చించదగినదేనా అని సమాధానం ఇవ్వాలి. కూల్చవేత ఉద్దేశ్యం ఏమిటో చెప్పాలి. కూల్చివేతలను వీడియో తీసి నివేదికను డిజిటల్ పోర్టల్ లో ఉంచాలి.

కూల్చివేత నిబంధనలను ఉల్లంఘించిన అధికారులు బాధితుల ఆస్తులపై బాధ్యత వహించాల్సి ఉంటుంది. నష్టపరిహారం చెల్లించడంతో పాటు వారి వ్యక్తిగత ఖర్చులకు కూడా బాధ్యత అధికారులదే అవుతుంది.

నోటీసు బ్యాక్-డేటింగ్ ఆరోపణలను నిరోధించడానికి యజమాని/ఆక్రమణదారుకు షోకాజ్ నోటీసు అందిన వెంటనే, కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయానికి సమాచారం పంపబడుతుంది. స్వయంచాలక రసీదు వారి కార్యాలయం ద్వారా ఉండాలి.

ప్రతి మునిసిపల్ స్థానిక అధికారం ఈరోజు నుండి 3 నెలలలోపు నిర్దేశించబడిన డిజిటల్ పోర్టల్‌ను కేటాయించాలి, అందులో సేవకు సంబంధించిన వివరాలు, నోటీసును అతికించడం, ప్రత్యుత్తరం ఆమోదించబడిన ఆర్డర్ అందుబాటులో ఉండాలి.

## అలాచేస్తే... ఇంటింటికి రూ.75,000




**రాంచీ:** సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకునే ప్రతి ఇంటికి కేంద్రం రూ.75,000 నుంచి రూ.80,000 ఇస్తుందని ప్రధాన నరేంద్ర మోదీ అన్నారు. సోలార్ ప్యానెల్స్ నుంచి ఉత్పత్తయ్యే విద్యుత్‌కు ఎలక్ట్రిసిటీ బిల్లు ఉండదని చెప్పారు. ఇంటి అవసరాలకు మించి ఉత్పత్తయ్యే విద్యుత్‌ను ప్రభుత్వం కొనుగోలుచేస్తుందని జారా?ండ్‌లో బుధవారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో మోదీ తెలిపారు.

**పాలకులు మీకేమిచ్చారు?**

కాంగ్రెస్, ఆర్జేడీ, జేఎంఎం చాలాకాలంగా ఈ ప్రాంతాన్ని పాలిస్తున్నాయని, అయినప్పటికీ సంథాల్ పరగణకు వారు ఇచ్చినది కేవలం వలసలు, పేదరికం, నిరుద్యోగమేనని ప్రధాని విమర్శించారు. ముఖ్యమంత్రి స్వయంగా ఈ ప్రాంతం నుంచే ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని, కానీ ప్రజలు మాత్రం పనుల కోసం వేరే రాష్ట్రాలకు వెళ్లిపోయారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లకు సంబంధించి అత్యంత ప్రమాదకరమైన ఉద్దేశాలతో ఉందని ఆయన విమర్శించారు. ఆయా వర్గాల హక్కులను బలహీనపరచేందుకు, చరమగీతం పాడేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ఐక్యంగా నిలవాలని కోరారు. ఒకటిగా ఉంటేనే మీరంతా సురక్షితంగా ఉంటారని, దీనిపై అప్రమత్తం చేసేందుకే తాను ఇక్కడకు వచ్చానని చెప్పారు. జారా?ండ్ అసెంబ్లీ ఎన్నికల తొలివిడత పోలింగ్ బుధవారంనాడు జరిగింది. 43 నియోజకవర్గాల్లో పోలింగ్ జరుగగా, రెండవ విడతగా 38 నియోజకవర్గాల్లో నవంబర్ 23న పోలింగ్ జరుగుతుంది. దీంతో పోలింగ్ ముగుస్తుంది. నవంబర్ 23న ఎన్నికల ఫలితాలు వెలువడతాయి.

## మీ కాళ్లపై మీరు నిలబడండి..



మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్సీపీ అజిత్ పవార్ వర్గానికి సుప్రీంకోర్టు కీలక సూచనలు చేసింది. శరద్ పవార్ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన సర్వోన్నత న్యాయస్థానం అజిత్ పవార్ వర్గాన్ని ఉద్దేశించి.. మీ కాళ్లపై మీరు నిలబడడం నేర్చుకోండని చెప్పింది. ఎన్నికల్లో శరద్ పవార్ ఫొటోను ఉపయోగించొద్దని చెప్పింది. ఎందుకంటే రెండు పార్టీల మధ్య సైద్ధాంతిక విభేదాలున్నాయని చెప్పింది. శరద్ పవార్, అజిత్ పవార్ ఇద్దరూ కోర్టుకు వచ్చే బదులు ఎన్నికలపై దృష్టి సారించాలని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం పేర్కొంది. శరద్ పవార్ ఫొటోలు, పాత, కొత్త వీడియో క్లిప్‌లను ఎన్నికల్లో ఉపయోగించవద్దని తన కార్యకర్తలకు చెప్పాలని అజిత్ పవార్ తరఫు న్యాయవాది బల్బీర్ సింగ్‌కు సుప్రీంకోర్టు చెప్పింది.

ఈ కేసు విచారణ సందర్భంగా అజిత్ పవార్, శరద్ పవార్ మధ్య వ్యత్యాసాన్ని అర్థం చేసుకున్న ప్రజలు తెలివైన వారని బెంచ్ పేర్కొంది. కానీ, ఈ ఏఐ యుగంలో వారు సైతం మోసపోవచ్చని చెప్పింది. ఈ కేసు విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఈ విషయమై శరద్ పవార్ వర్గం తరఫున పిటిషన్ దాఖలైంది. ఇందులో సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ మాట్లాడుతూ అజిత్ పవార్ వర్గానికి చెందిన ఎమ్మెల్సీ ఒకరు శరద్ పవార్ మద్దతు తెలిపే వీడియో క్లిప్‌ను వైరల్ చేశారన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 20న జరగనున్నాయి. 288 నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు నవంబర్ 23న జరుగనున్నది. కాంగ్రెస్, శివసేన, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీతో కూడిన ప్రతిపక్ష ఎంవీఏ కూటమి.. ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన, బీజేపీ, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సీపీతో కూడిన మహాయుతి కూటమిని సవాల్ చేస్తూ రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకోవాలని ప్రయత్నిస్తోంది.

## విజయసాయిరెడ్డికి ఎందుకంత ప్రేమ



**విశాఖపట్టణం :** టీడీపీ నేతలపై ఆ వైసీపీ నేతకు ఉన్నట్లుండి ఒక్కసారిగా ప్రేమ, ఆప్యాయత, అనురాగాలు చిగురించాయి. ఏకంగా ఆ నేతలకు సంఘీభావంగా ట్వీట్ కూడా చేశారు ఆ వైసీపీ నేత. వారికి అన్యాయం జరుగుతోంది.. నేను ఒప్పుకోననే రీతిలో ఆ నేత ట్వీట్ చేసిన తీరుకు సొంత పార్టీ నేతలే షాకయ్యారట. ఇంతకు ఆ నేత ఎవరో తెలుసా.. సాక్షాత్తు వైసీపీ నేత విజయసాయిరెడ్డి.మాజీ సీఎం జగన్ సొంత జిల్లా కడప. ఈ జిల్లాలో ఎన్నికల వేళ ప్రజలు ఇచ్చిన తీర్పు వైసీపీకి షాక్ అని చెప్పవచ్చు. ఉమ్మడి జిల్లా పరిధిలో కేవలం 3 ఎమ్మెల్యే సీట్లు మాత్రమే వైసీపీకి దక్కాయి. మిగిలిన సీట్లన్నీ టీడీపీ కూటమి సొంతమయ్యాయి. జిల్లా కేంద్రమైన కడప నియోజకవర్గం కూడా టీడీపీ వశమైంది. 2019 ఎన్నికలలో వైసీపీ క్లీన్ స్వీప్ చేయగా, 2024 ఎన్నికలకు మాత్రం టీడీపీ కూటమి హవా సాగింది. అయితే ఎంతైనా మాజీ సీఎం జగన్ స్వంత జిల్లా కావడంతో, ఈ ఫలితాలు కొంచెం వైసీపీకి మింగుడు పడని పరిస్థితి. ఊహించని ఫలితాలతో టీడీపీ ఈ జిల్లాలో కూడా జోష్ పెంచిందని చెప్పవచ్చు.తరుణంలో తాజాగా వైసీపీ నేత, ఎంపీ విజయసాయిరెడ్డి ఏకంగా కడప టీడీపీ నేతలకు మద్దతుగా ఓ ట్వీట్ చేశారు. ఆ ట్వీట్ ద్వారా తాను టీడీపీ నేతలకు మద్దతుగా ఉన్నట్లు చెప్పకనే చెప్పారు విజయసాయిరెడ్డి.ఇంతకు ఆ ట్వీట్ లో ఏముందంటే.. మాజీ సీఎం జగన్ స్వంత జిల్లా కడప జిల్లా టీడీపీ నేతలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఇటీవల ప్రకటించిన తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీలో కూడా చోటు దక్కలేదని, అలాగే నామినేటెడ్ పదవుల్లో సరిపడా పదవులు లేకపోవడంతో కడప నుండి టీడీపీ, స్వంత నేతలను కూడా పక్కన పెడుతోందని విమర్శించారు. అంతేకాదు రెండు సంవత్సరాలలోగా తప్పనిసరిగా కడప టీడీపీ నేతలందరూ వైసీపీలో చేరడం ఖాయమంటూ జోస్యం చెప్పారు.ఈ ట్వీట్ ను చూస్తే కడప టీడీపీ నేతలను రెచ్చగొట్టే ధోరణిలో వైసీపీ ప్రయత్నిస్తుందని టీడీపీ నేతలు అంటున్నారు. ఎవరికి ఎప్పుడు ప్రాధాన్యత ఇవ్వాలన్నది తమ పార్టీ అధినేత అభిప్రాయమని, ఇటువంటి వాటిని తాము లెక్క చేసేది లేదంటున్నారు టీడీపీ నేతలు. ఏదిఏమైనా టీడీపీ నేతలపై విజయసాయి రెడ్డి ఆప్యాయత అనురాగాలు చూస్తుంటే, వైసీపీ చూపు కడప వైపే ఉందన్న అభిప్రాయం కూడా వ్యక్తం చేస్తున్నారు రాజకీయ విశ్లేషకులు.

# వైసీపీ ఎమ్మెల్యేల యూ టర్న్... అసెంబ్లీకి వెళ్దామంటూ సూచనలు



**విజయవాడ :** అసెంబ్లీకి వెళ్లేదే లేదని పార్టీ ఎమ్మెల్యేలను కూడా ఓ మాట అడగకుండా సొంతంగా నిర్ణయం తీసుకోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారుతోంది. వచ్చింది 11 సీట్లే అవడంతో టెక్నికల్ గా ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కదు. మరి 40 శాతం ఓట్ షేర్ దక్కించుకున్న పార్టీ ప్రజల పక్షాన సభలో ఎలా నిలబడాలో తెలియదా అన్న ప్రశ్నలు వస్తున్నాయి. సభలో ఏదో జరుగుతుందని లేనిపోని డౌట్లు పెట్టుకుని వెళ్లకుండా ఉండడం ఏంటని అంటున్నారు. చంద్రబాబుకు 23 మంది సభ్యులు ఉన్నారు. ఐదుగురిని లాగేస్తే 17-18 మంది అవుతారు. అప్పుడు ఆయనకు ప్రతిపక్ష నేత హోదా కూడా ఉండదు లాగేద్దాం అని కొందరన్నారని, అలా చేసి ఉంటే ఆయనకు ప్రతిపక్ష నేత హోదా కూడా ఉండేది కాదు. అక్కడ కూర్చుని ఉండేవారు కాదంటూ మాట్లాడారు. అంటే ప్రతిపక్ష హోదా దక్కాలంటే ఏ పార్టీకైనా 10 శాతం సీట్లు ఉండాలన్నది అందరికి తెలిసిన లెక్కే కదా. మరి ఇప్పుడు 11 సీట్లతో ప్రధాన ప్రతిపక్ష హోదా అడగడమే అసలైన వింతవాదన.ఇప్పుడు అసలు టాపిక్ ఏంటంటే.. అసెంబ్లీకి వెళ్లేది లేదని జగన్ అంటున్నారు. దూరంగా ఉంటున్నారు కూడా. కారణం.. అందరు ఎమ్మెల్యేల మాదిరే తనకు కూడా 2 నిమిషాలే మైక్ ఇస్తారని, కావాలనే తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వలేదని చెబుతున్నారు. మాజీ సీఎం అసలు అసెంబ్లీకి వెళ్లను అనడానికి ఇదే మెయిన్ రీజనా.. మరేదైనా ఉందా అన్న విషయం చుట్టూ చర్చ జరుగుతోంది. అయితే తెరవెనుక లెక్కలు చాలానే ఉన్నాయంటున్నారు. ఏపీ అసెంబ్లీలో సీట్లు గెలిచినవి నాలుగే పార్టీలు. అందులో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేశాయి. అవి అధికార పక్షం. మరి సభలో ప్రజా సమస్యలపై మాట్లాడాల్సింది వైఎస్సార్ సీపీ మాత్రమే. కానీ తాము అక్కడ మాట్లాడం.. సభ బయటే మాట్లాడుతాం అంటోంది వైసీపీ. నిజానికి అసెంబ్లీకి వెళ్లకూడదు అన్న నిర్ణయం తీసుకోవడంపై వైసీపీలో అంతర్గతంగా రకరకాల చర్చలు జరుగుతున్నాయి.ఏ పార్టీ అయినా ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలి. నేను అక్కడికి రాను.. ఇక్కడికి రాను.. అనడం ప్రజాస్వామ్యానికే పెద్ద ముప్పు అన్న వాదన కూడా పెరుగుతోంది. రైట్.. వైసీపీ అధినేత జగన్ సభకు వెళ్లకూడదని బలమైన నిర్ణయం తీసుకున్నారు. బాగానే ఉంది.. మరి మిగితా 10 మంది ఎమ్మెల్యేల అభిప్రాయం అసలు తీసుకున్నారా లేదంటే ఏకపక్షంగా తన నిర్ణయాన్ని అందరిపై రుద్దారా అన్న చర్చ పార్టీలో అంతర్గతంగా నడుస్తోంది. కొత్త ప్రభుత్వం వచ్చి ఆర్నెళ్లు కూడా కాలేదు. ఇప్పటి నుంచే సభకు వెళ్లకుండా ఉండడం అంటే రాజకీయంగా పార్టీకి పెద్ద దెబ్బే పడుతుందన్నది టాక్. ప్రజాస్వామ్యబద్ధంగా ఎమ్మెల్యేగా ఎన్నికై? ప్రజాసమస్యలు ప్రస్తావించాల్సిన అసెంబ్లీకి హాజరుకాకపోతే ప్రజలు మనల్ని క్షమించరేమో అని అటు ఓడిపోయిన ఎమ్మెల్యేలు, గెలిచిన వైసీపీ ఎమ్మెల్యేలు తెగ బాధపడిపోతున్నారట.ప్రజలు ఓట్లేసి గెలిపిస్తే అదే ప్రజల తరఫున ప్రభుత్వాన్ని అసెంబ్లీలో నిలదీయాల్సింది పోయి ఇలా ప్రతిపక్ష హోదా ఇవ్వలేదనే కారణాలతో అసెంబ్లీకి వెళ్లకపోవడం ఏంటని మదనపడిపోతున్నారట. ఇలా చేస్తే వచ్చే ఎన్నికల్లో ప్రజల దగ్గరకు ఏ ముఖం పెట్టుకుని వెళ్తాం అన్నది కూడా లోలోన ఇబ్బందిపెడుతున్న మ్యాటర్. గతంలో 151మంది ఎమ్మెల్యేల బలం వైసీపీకి ఉన్నపుడు కేవలం 23సీట్లు మాత్రమే గెలిచిన చంద్రబాబు అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారని అలాంటప్పుడు మనం మాత్రం ఎందుకు హాజరుకాకూడదన్న పాయింట్ చుట్టూ వైసీపీలో సీరియస్ గా చర్చ సాగుతోందంటున్నారు. అసెంబ్లీ సమావేశాలకు వెళ్లాలా.. వద్దా అన్న విషయంపై తమ అభిప్రాయం తీసుకోకుండా.. జగన్ ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం చుట్టూ కూడా ఇంటర్నల్ గా డిస్కషన్ నడుస్తోందంటున్నారు.సభకు ఎందుకు వెళ్లొద్దో.. అధినేతను నేరుగా పట్టుకుని అడగలేరు. అదే సమయంలో తమ నియోజకవర్గాల్లో ప్రజలకు సరైన జవాబు చెప్పలేరు. ఎందుకంటే ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని, మైక్ 2 నిమిషాల్లోనే కట్ చేస్తారని చెప్పడం ఏమాత్రం ప్రజలు నమ్మే విషయాలుగా కనిపించడం లేదు. అసలు సభకు వస్తే కదా.. మైక్ ఎన్ని నిమిషాల్లో కట్ చేస్తారో తెలిసేది అన్న పాయింట్ కూడా వినిపిస్తున్నారు. ఓవరాల్ గా ఏ లెక్కన చూసినా? అసెంబ్లీకి హాజరుకాకపోవడం అనేది.. పార్టీకి పెద్ద దెబ్బ అని దిగులుపడుతున్న పరిస్థితి. పైకి మాత్రం జగన్ నిర్ణయాన్ని సమర్థిస్తున్నట్టు మాట్లాడుతున్నప్పటికీ.. అంతర్గతంగా మాత్రం నేతలంతా ఇదే అంశాన్ని చర్చించుకుంటున్నారట.గతంలో టీడీపీలో గెలిచిన 23మందిలో నలుగురు ఎమ్మెల్యేలు వైసీపీలో చేరిన తర్వాత మిగిలిన ఎమ్మెల్యేలను అసెంబ్లీ స్పీకర్ సభ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత చంద్రబాబు ఒక్కరే.. అసెంబ్లీలో సింగిల్ గా ఉండి వైసీపీని ప్రశ్నించారని గుర్తుకు తెస్తున్నారు. ఆ నాడు వైసీపీకి చెందిన 151మంది ఎమ్మెల్యేలు ఒక పక్క.. చంద్రబాబునాయుడు మాత్రమే మరోపక్క నిలబడి వాయిస్ వినిపిస్తే? ఇప్పుడు 11 సీట్లతో ఉన్న వైసీపీ అసలు సభకే వెళ్లొద్దనుకోవడం కచ్చితంగా చారిత్రక తప్పు అవుతుందన్న వాయిస్ వినిపించుకుంటున్నారంటున్నారు. నిజానికి చంద్రబాబు సతీమణి గురించి సభలో తప్పుగా మాట్లాడడంతో ఆయన.. మళ్లీ సీఎం అయ్యాకే సభకు వస్తానని చెప్పారు.అయితే ఆ తర్వాత టీడీపీ ఎమ్మెల్యేలు సభకు వచ్చారు. ఆ కాంటెక్స్ వేరు. అంతెందుకు మాజీ సీఎం జగన్ విషయమే చూద్దాం. 2014-2019 మధ్య 23 మంది వైసీపీ ఎమ్మెల్యేలను టీడీపీలో చేర్చుకోవడం, అందులో ఐదుగురిని మంత్రివర్గంలోకి తీసుకోవడంతో 2017 అక్టోబర్ 25న నిర్వహించిన వైఎస్సార్‌సీపీ శాసన సభాపక్ష సమావేశంలో జగన్.. ఇక తాను అసెంబ్లీకి వెళ్లనని, ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటానని ప్రకటించారు. అప్పటి నుంచి అసెంబ్లీకి వెళ్లని జగన్ 2019 ఎన్నికల్లో 151 ఎమ్మెల్యే సీట్లతో సీఎం అయిన తర్వాతే శాసన సభలో అడుగుపెట్టారు. ఇలా నిర్ణయం తీసుకోవడం మరో లెక్క. కానీ ఇప్పుడు సీన్ చూస్తే ఎవరూ ఏమీ అనలేదు. ఎవరూ ఎవర్ని చేర్చుకోలేదు. అయినా సరే సంబంధం లేని టాపిక్ లు తెరపైకి తెచ్చి సభ నుంచి తప్పుకోవాలని చూస్తున్నారన్న పాయింట్ ను కూటమి పార్టీలు వినిపిస్తున్నాయి.ఇక అసెంబ్లీకి వెళ్లకుండా.. మీడియా ముందే ప్రభుత్వాన్ని నిలదీస్తానంటూ జగన్ చెప్పిన మాటని కూడా తప్పుబడుతున్నారట ఆ పార్టీ నేతలు. ఒకవేళ మీడియా ముందు మాత్రమే నిలదీస్తానన్న జగన్.. అన్ని మీడియా సంస్థల్ని ఆ ప్రెస్ మీట్లకు పిలవకుండా కేవలం తనకు అనుకూలంగా ఉండే వారిని మాత్రమే పిలిచి మాట్లాడితే అది కూడా మైనస్ అవుతుందంటున్నారు. ప్రెస్ మీట్లో చెప్పదలుచుకున్న విషయం చెప్పడం కాదు.. ప్రశ్నలు అడిగితే చెప్పే పరిస్థితి కూడా ఉండాలన్న వాయిస్ ను అటు సొంత పార్టీ నేతలు, ఇటు ప్రత్యర్థి పార్టీ నేతలు వినిపిస్తున్నారు. సో ఏ లెక్కన చూసుకున్నా? సభకు వెళ్లొద్దని మాజీ సీఎం జగన్ తీసుకున్న నిర్ణయం అసలే కరెక్ట్ కాదన్న వాదనైతే వినిపిస్తోంది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.